



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com






సంపుటి : 19 | సంచిక : 284 వెల : 4 గురువారం 02 అక్టోబర్ 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12





**పాఠకులకు, శ్రేయోభిలాషులకు, తెలుగు రాష్ట్రాల ప్రజలకు దసరా శుభాకాంక్షలు**

నేడు దసరా పర్వదినం సందర్భంగా పత్రికా కార్యాలయానికి సెలవు. కావున రేపు (శుక్రవారం 3-10-2025) సంచిక వెలువడదు. పునర్దర్శనం శనివారం..

పడకంటి వెంకటేశ్వర్లు - చీఫ్ ఎడిటర్

## జూబ్లీహిల్స్ ఎన్నికపై

# సిఎం రేవంత్ కసరత్తు

### - సిఎంతో మంత్రులు, పిసిసి చీఫ్ భేటీ
### - గెలుపు గుర్రాల అవకాశాలతో జాబితాకు సిఎం ఆదేశం






**హైదరాబాద్,అక్టోబర్1:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించిన కసరత్తును కాంగ్రెస్ పార్టీ ప్రారంభించింది. స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌తో పాటు జూబ్లీహిల్స్ ఎన్నిక షెడ్యూల్ కూడా వస్తుంది కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థి ఎంపికపై ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే ఈరోజు ఉదయం సీఎం రేవంత్ రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ భేటీ అయ్యారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థులతో పాటు జూబ్లీహిల్స్ అభ్యర్థిపై చర్చ జరిగింది. ఈ నెల 6న ఏఐసీసీలో స్క్రీనింగ్ కమిటీ సమావేశం జరగనుంది. ఈ నేపథ్యంలో స్క్రీనింగ్ కమిటీ సమావేశంకు ముందే అభ్యర్థుల ఎంపికను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి ఎంపికపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. దీనిపై నివేదిక ఇవ్వాలని ముగ్గురు మంత్రులకు ఆయన సూచించారు. తాజా రాజకీయ పరిస్థితులను వివరిస్తూ.. నివేదికలో అభ్యర్థుల పేర్లు, వివరాలు ఉండాలని పేర్కొన్నారు. గెలుపు గుర్రాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిలబెట్టాలన్న కోణంలోనే నివేదిక ఉండాలని సీఎం పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికశాతం స్థానాలను కైవసం చేసుకోవాలని స్పష్టం చేశారు. ఈ అంశంలో ఇన్‌ఛార్జ్ మంత్రులతోపాటు ఎంపీల భాగస్వామ్యంతో వెళ్లాలని సూచించారు. మిగతా2లో...

## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

**57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం**
**ఎపిలో నాలుగు,తెలంగాణకు నాలుగు మంజూరు**




2లో

## ఆర్‌ఎస్‌ఎస్ ఒక సంస్థ కాదు..

# ఒక నిర్మాణాత్మక శక్తి

- నేషన్ ఫస్ట్ ఆర్‌ఎస్‌ఎస్ నినాదం
- దేశ సేవలో ఎప్పుడూ ముందే...
- శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ, అక్టోబర్ 01:** భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశానికి చొరబాటుదారుల నుంచి ముప్పు పొంచి ఉందని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. వీరి వల్ల అంతర్గత భద్రతతోపాటు మత సామరస్యం ఆపదలో పడే అవకాశం ఉందన్నారు. బుధవారం న్యూఢిల్లీలో బీఆర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మిగతా2లో...



## కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

**3 శాతం డిఎ పెంపునకు కేబినేట్ ఆమోదం**

**న్యూఢిల్లీ, అక్టోబర్ 01:** ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని 3 శాతం పెంచేందుకు కేంద్ర క్యాబినెట్ మిగతా2లో...

## బంగాళాఖాతంలో

# అల్పపీడనం

### ఉభయ తెలుగు రాష్ట్రాలకు వర్షసూచన



**విశాఖపట్టణం, అక్టోబర్ 01:** ఏపీ, తెలంగాణ రాష్ట్రాలను వరుణుడు ఏమాత్రం వదిలిపెట్టడం లేదు. మొన్నటి వాయుగుండం ప్రభావం పూర్తిగా తగ్గక ముందే.. మరో అల్పపీడనం కదలికలు ప్రారంభించింది. ఇది వాయుగుండంగా మారే అవకాశముందని, వచ్చే నాలుగు రోజులపాటు రెండు రాష్టాల్లోన్రూ వర్షాలు తప్పవని వాతావరణశాఖ హెచ్చరిం చింది. గత కొన్ని నెలలుగా ఏపీ, తెలంగాణలో వర్షాలే ప్రధాన సమస్యగా మారాయి. కాలం మారినా వానలు మాత్రం ఆగడంలేదు. కొన్నిచోట్ల కుండపోతగా కురుస్తూ జనజీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఇటీవల బంగాళాఖాతంలోని వాయుగుండం కారణంగా రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిశాయి. ఇప్పుడు మళ్లీ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. విపత్తుల నిర్వహణ సంస్థ సమాచారం ప్రకారం, మిగతా2లో...

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

- 2028లో అధికారంలోకి వస్తాం
- బిసి రిజర్వేషన్లపై చిత్తశుద్ధిలేని కాంగ్రెస్
- మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్



**కరీంనగర్,అక్టోబర్1:** కా ంగ్రెస్, భారత రాష్ట్ర సమితి పార్టీలకు ఓట్లు అడిగే అర్హత లేదని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడంతోపాటు 2028 లో తెలంగాణలో అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన చెప్పారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల మిగతా2లో...



### కేసీఆర్ రైతుబంధు పాలన

# స్వర్ణయుగం

### - ఎక్స్ వేదికగా కెటిఆర్ వెల్లడి

**హైదరాబాద్,అక్టోబర్1:** తెలంగాణలో 2014 నుంచి పదేళ్ల కాలంలో రైతుల బలవన్మరణాలు తగ్గాయన్న జాతీయ నేర గణాంక విభాగం నివేదికపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్ ద్వారా స్పందన మిగతా2లో...

## బిసి హక్కుల కోసం

# బిఆర్ఎస్ ఉద్యమించాలి

### - వచ్చేయేడు లక్షమందితో బతుకమ్మ నిర్వహిస్తా
### - స్థానిక ఎన్నికలపై గందరగోళం తొగించాలి: కవిత



**హైదరాబాద్,అక్టోబర్1:** బతుకమ్మ వేడుకల సందర్భంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. చింతమడక నుంచి లండన్ వరకు బతుకమ్మను తీసుకెళ్లిన అనుభవం ఉందని గుర్తుచేసిన ఆమె, ప్రస్తుతం తెలంగాణలో సోయి లేని ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. బతుకమ్మ నిమజ్జనంలో సీఎం పాల్గొనడం ఆహ్వానించదగ్గ విషయమేనని పేర్కొన్న కవిత, అయితే గిన్నిస్ రికార్డ్ కోసం బతుకమ్మను వాడుకోవడం ఎందుకని ప్రశ్నించారు. కేవలం పది వేల మంది మహిళలతో బతుకమ్మ నిర్వహించి అవమాన పరిచారని ఆరోపించారు. వచ్చే సంవత్సరం లక్ష మంది మహిళలతో బతుకమ్మ జరిపి గిన్నిస్ రికార్డులో స్థానం సంపాదిస్తామని కవిత ప్రకటించారు. బీసీ కులగణన చేపట్టినప్పుడు తప్పు అన్నారు, కానీ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ల జీవో ఇచ్చిన వెంటనే కేసులు వేశారని కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సన్నిహితులే ఈ కేసులు వేశారని ఆమె ఆరోపించారు.

మిగతా2లో...

న్యూస్-9
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు తీపివార్త

(మొదటి పేజీ తరువాయి)

ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ (ఆం)ను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. పెరుగుతున్న నిత్యావసర ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ కరవు భత్యాన్ని అందజేస్తారు. 3శాతం పెంపు నిర్ణయంతో 55 శాతంగా ఉన్న డీఏ 58 శాతానికి చేరనుంది. 49 లక్షలమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 69 లక్షల మంది పింఛనుదారులు లబ్ధి పొందనున్నారు.ఇదిలాఉంటే.. దసరా, దీపావళి సందర్భంగా రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించేందుకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. 78 రోజుల వేతనాన్ని 'ఉత్పాదకతతో ముడిపడిన బోనస్' (ఖఒః) రూపంలో చెల్లించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో మొత్తం 10.91 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ డీఏ పెంపుతో పాటు క్యాబినెట్ మరికొన్ని నిర్ణయాలు తీసుకుంది. రూ.5,863 కోట్లతో 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. అలాగే రూ.11,440 కోట్లతో పప్పుధాన్యాల స్వయం సమృద్ధికి ఆమోదం ఇచ్చింది.

# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 01:** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా.. దేశవ్యాప్తంగా 57 నూతన కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో తెలంగాణకు నాలుగు, ఆంధ్రప్రదేశ్‌కు నాలుగు కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేసింది. వీటి నిర్మాణానికి కేంద్రం రూ.5,863 కోట్లు కేటాయించినట్లు సమాచారం. ఆంధప్రదేశ్‌లో.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని మంగ సముద్రం, .కుప్పం మండలంలోని బైరుగానిపల్లె, .శ్రీకాకుళం జిల్లాలోని పలాస, .రాజధాని అమరావతిలోని శాఖమూరు ప్రాంతాల్లో ఈ కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. తెలంగాణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం, ములుగు జిల్లా కేంద్రం(గిరిజన ప్రాంతం), .జగిత్యాల జిల్లా - రూరల్ మండలం చెల్గల్, వనపర్తి జిల్లా - నాగవరం శివార్ ప్రాంతాల్లో విద్యాలయాలను కేంద్రం ఏర్పాటు చేయను ంది. మొదటిసారిగా అన్ని 57 కేంద్రీయ విద్యాలయాలను జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా మూడు సంవత్సరాల ప్రాథమిక ప్రీ-ప్రైమరీ తరగతులైన బాలవాటికలను కలిగి ఉంటాయి.

## జూబ్లీహిల్స్ ఎన్నికపై సిఎం రేవంత్ కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కూడా సమావేశమై ఈ అంశంపై చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్, తుమ్మల జిల్లా ఇన్‌ఛార్జిలుగా ఉన్నారు. టికెట్ ఆశిస్తున్న అభ్యర్థుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా ఇన్‌ఛార్జిలకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అలానే గెలుపు కోసం అనుసరించే ప్రణాళికలను కూడా సిద్ధం చేయాలని సూచించారు. ఇక్కడ బీసీ అభ్యర్థిని రంగంలోకి దించుతారా? లేదా ఓసీకి అవకాశం ఇస్తారా? అన్నది ఇంకా క్లారిటీ లేదు. బీసీ కోటాలో అంజాన్ కుమార్ యాదవ్, నవీన్ యాదవ్, బొంతు రామ్మోహన్ రేసులో ఉన్నారు. రెడ్డి కోటలో సీఎస్ రెడ్డి, రంజిత్ రెడ్డిలు ఉన్నారు.

## కేసీఆర్ రైతుబంధు పాలన స్వర్ణయుగం

(మొదటి పేజీ తరువాయి)

తెలియజేశారు. కేసీఆర్ రైతుబంధు పాలన రైతులకు స్వర్ణయుగమనే విషయం మరోమారు రుజువైందని ఆయన పేర్కొన్నారు. అప్పటి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు, ప్రాజెక్టులవల్ల 2014 నుంచి 2023 మధ్య తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గాయని కేంద్ర ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని తెలిపారు. 2014లో తెలంగాణలో రైతులు, కౌలుదారులు, రైతు కూలీల ఆత్మహత్యల సంఖ్య 1,347గా ఉన్నదని, అదే 2023లో ఆ ఆత్మహత్యల సంఖ్య 56కు తగ్గిందని కేటీఆర్ చెప్పారు. అంటే 96 శాతం తగ్గుదల నమోదైందని అన్నారు. దేశంలోని రైతుల ఆత్మహ త్యల్లో తెలంగాణ వాటా 2014లో 10.9 శాతం ఉంటే.. 2023 నాటికి అది 0.51 శాతం తగ్గింద ని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పరిస్థితి తారుమారైందని విమర్శించారు. రెండే ళ్లలోనే 700 మందికిపైగా అన్నదాతల ఆత్మహత్యలు నమోదయ్యాయని ఆందోళన వ్యక్తంచేశారు.

## బిసి హక్కుల కోసం బిఆర్ఎస్ ఉద్యమించాలి

(మొదటి పేజీ తరువాయి)

బీసీ హక్కుల కోసం బీఆర్ఎస్ ఉద్యమం చేస్తే మంచిదని సూచించారు.బీజేపీ నేత ఈటెల రాజేందర్‌పై కూడా కవిత ఘాటు కామెంట్స్ చేశారు. ఎవరూ పోటీ చేయొద్దంటూ బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారు. ఈటెల వ్యాఖ్యలు వ్యక్తిగతవేనా? లేక బీజేపీ పార్టీ స్టాండ్‌నా? అని ప్రశ్నించారు. మహారాష్ట్రలా ఎన్నికలు రద్దవుతాయని ఈటెల చెప్పడం కోర్టులను ప్రభావితం చేసే ప్రయత్నమేనని ఆమె విమర్శించారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పాస్ చేసినప్పటికీ, వర్గీకరణ వారీగా రిజర్వేషన్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని కవిత వ్యాఖ్యానించారు. ఈ నెల 8న కోర్టు తీర్పు వచ్చిన తర్వాత మా కార్యాచరణను ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగు తాయో లేదో ఇంకా క్లారిటీ లేదని, పోటీపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ పనులను ప్రభుత్వం చేపట్టడం స్వాగతించదగ్గదని పేర్కొన్నారు.

# మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి (73) కన్నుమూత

**/హైదరాబాద్,అక్టోబర్1:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కొద్దిసే పటి క్రితం ఏఐజీ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధప డుతున్నారు. ఎల్లుండి సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో దామోదర్ రెడ్డి అంత్యక్రియలు జరుగుతాయి.ఐదు సార్లు ఎమ్మెల్యేగా, ఒక సారి మంత్రిగా పనిచేసిన పనిచేసారు. తుంగతుర్తి, సూర్యాపేట నియోజక వర్గాల నుంచి ప్రాతినిధ్యం వహించారు.

## మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి మాతృ వియోగం

**/హైదరాబాద్,అక్టోబర్1:** బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాతృమూర్తి చర్లకోల లక్ష్మమ్మ మరణించడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ విషాద సందర్భంలో లక్ష్మారెడ్డికి, వారి కుటుంబ సభ్యులందరికీ కేటీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఆర్ఎస్ఎస్ ఒక సంస్థ కాదు..
# ఒక నిర్మాణాత్మక శక్తి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా రూ.100 నాణెంతోపాటు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఆర్ఎస్ఎస్ సేవలను ఈ సందర్భంగా ప్రశంసించారు. ఆర్ఎస్ఎస్ అనేది ఒక సంస్థ కాదని.. వ్యక్తిత్వ వికాసం ద్వారా దేశ నిర్మాణం కోసం పాటు పడే శక్తి అని అభివర్ణించారు. నేను అనే అహాన్ని వీడి.. మనం అనే సామూహిక భావన వైపు నడిపించే ప్రయాణమే ఆర్ఎస్ఎస్ అని వివరించారు. ఆర్ఎస్ఎస్‌కు అనేక అనుబంధ సంస్థలు ఉన్నా.. వాటి అంతిమ లక్ష్యం ఒక్కటేనని.. జాతీయతే అగ్రస్థానమని స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ అనుబంధ సంస్థల మధ్య వైరుధ్యాలు ఉండవని పేర్కొన్నారు. సంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ హెడ్గేవార్ దేశ నిర్మాణంతోపాటు స్వాతంత్ర్య పోరాటం కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా మోదీ గుర్తు చేశారు. ఇక స్వాతంత్ర్యం అనంతరం ఆర్ఎస్ఎస్‌పై అనేక దాడులు జరిగాయని.. వాటన్నింటినీ తట్టుకుని నిలబడిందని ప్రధాని మోదీ తెలిపారు. శతాబ్ది ఉత్సవాలు జరుపుకొంటున్న ఆర్ఎస్ఎస్‌కు శుభాకాంక్షలు తెలిపారు. పేదల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఆర్ఎస్ఎస్ కృషి చేస్తోందన్నారు. అసత్యంపై సత్యం, అన్యాయంపై న్యాయం, అధర్మంపై ధర్మం గెలుస్తుందన్నారు. 'నది తన ప్రవాహంతో అనేక భూముల్లో పచ్చదనం పెంచుతుంది. నదీ ప్రవాహంలా ఆర్ఎస్ఎస్ కూడా ప్రజలకు సేవ చేస్తోంది. విద్య, వైద్యం, రైతులకు అనేకవిధాలుగా సంఘ్ సేవలు అందిస్తోంది. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తోంది. ఆర్ఎస్ఎస్ చేసే ప్రతి పనిలో నేషన్ ఫస్ట్ అనేది కన్పిస్తోంది. గతంలో సంస్థ స్ఫూర్తిని అణచివేసేందుకు తప్పుడు కేసులు బనాయించడం, నిషేధించడం వంటి అనేక ప్రయత్నాలు జరిగాయి. అయినా ఆర్ఎస్ఎస్ అన్నింటినీ తట్టుకొని నిలబడింది' అని మోదీ పేర్కొన్నారు. అనేక సవాళ్లు ఎదుర్కొన్నప్పటికీ ఈ సంస్థ నేటికీ బలంగా నిలబడిందన్నారు. అవిశ్రాంతంగా దేశానికి, సమాజానికి సేవ చేస్తోందన్నారు. వారి ప్రయత్నాలు దేశంపై ఉన్న భక్తి, త్యాగం, నిబద్ధతకు నిదర్శనమన్నారు. తాజాగా విడుదల చేసిన రూ.100 నాణెంపై ఓవైపు జాతీయచిహ్నం.. మరోవైపు భారతమాత చిత్రం ఉంటుందన్నారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలో మన కరెన్సీపై భరతమాత ఉండటం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. మరోవైపు ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భందా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారతీయులను చొరబాటుదారుల నుంచి రక్షించేందుకే డెమొగ్రఫిక్ మిషన్ చేపట్టనున్నట్లు ఆయన ప్రకటించిన సంగతి తెలిసిందే.అదీకాక వచ్చే ఏడాది బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో వరుసగా మరోసారి పాలనా పగ్గాలు చేపట్టాలని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడుగులు వేస్తున్నారు. ఆ క్రమంలో ముస్లింలు అధికంగా ఉన్న బంగ్లాదేశ్ నుంచి ఓట్ల కోసం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ చీఫ్ మమతా బెనర్జీ చోరబాటుదారులను ప్రోత్సహిస్తున్నారని ప్రధాని మోదీ గతంలో విమర్శించిన విషయం విదితమే.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

(మొదటి పేజీ తరువాయి)

పశ్చిమమధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఈ అల్పపీడనం వాయువ్య దిశగా కదిలి గురువారానికి వాయుగుండంగా బలపడనుంది. శుక్రవారం ఉదయానికి ఇది దక్షిణ ఒడిశా ? ఉత్తరాంధ్ర తీరాలను తాకే అవకాశం ఉంది. దీని ప్రభావంతో ఆంధప్రదేశ్‌లో వారం రోజులపాటు వర్షాలు కురుస్తాయని అంచనా. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, అల్లూరి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, నెల్లూరు, తిరుపతి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఏలూరు, కృష్ణా జిల్లాల్లోనూ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రాగల 12 గంటల్లో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. అనంతరం తీవ్ర వాయుగుండంగా మారి .. ఎల్లుండి ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశా మధ్య తీరం దాటే అవకాశముందని పేర్కొంది. దీని ప్రభావంతో ఇవాళ విజయనగరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, యానాం, కోనసీమ, ఉభయగోదావరి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని అధికారులు వెల్లడించారు. ఇవాళ ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, అల్లూరి, మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందన్నారు. మత్స్యకారులు నాలుగు రోజుల పాటు వేటకు వెళ్లవద్దని సూచించారు. తీర ప్రాంతాల్లోని అన్నిపోర్టులకు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. మరోవైపు తెలంగాణలోనూ మూడు నుంచి నాలుగు రోజుల వరకు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, గురువారం, శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని చోట్ల ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలో ఆయన మాట్లాడారు. హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కేంద్రం రూ.40 వేల కోట్ల విలువైన ఎరువులను రాయితీపై ఇస్తుందని, ఎరువుల కొరతను అడ్డుకోలేని కాంగ్రెస్ ప్రభుత్వం.. కేంద్రంపై నెట్టడం సరికాదన్నారు. బీసీ రిజర్వేషన్లకు తాము కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. అయితే కాంగ్రెస్ చిత్తశుద్ధితో పనిచేయడం లేదన్నారు. తెలంగాణ రాష్టంలో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో.. రాష్టంలోని ప్రధాన పార్టీలన్నీ ఎన్నికలకు రంగం సిద్ధం చేశాయి. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. తమ పార్టీ బలహీనంగా లేదని,



బలంగా ఉందని.. రానున్న స్థానిక ఎన్నికల్లో నెం.1గా నిలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. రామచందర్ రావు స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై అధికార పార్టీపై విమర్శలు చేశారు. ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశ్యం జీవోలో లేనందున 42 శాతం రిజర్వేషన్లకు తాము మద్దతు ఇస్తున్నామని ఆయన తెలిపారు.ఈ విషయంలో ప్రభుత్వం ముందు నుండి నాటకాలు ఆడుతోందని ఆయన అన్నారు. అలాగే గవర్నర్, బీజేపీ అడ్డుకుంటున్నాయని ఆరోపించిందని, అయితే ఇప్పుడు జీవోను ఎలా జారీ చేశారని ఆయన ప్రశ్నించారు. ఈ జీవోను గతంలోనే ఇచ్చి ఉంటే సమస్య ఇంతవరకు వచ్చేది కాదని రామచందర్ రావు అభిప్రాయపడ్డారు. తమ పార్టీ ఎన్నికలకు పూర్తిగా సిద్ధంగా ఉందని రామచందర్ రావు ప్రకటించారు. స్థానిక ఎన్నికలపై కోర్టులకు వెళ్లిన వారికే ఆ విషయం తెలుసునని, తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి బలం బాగా పెరిగిందని, గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం కూడా పెరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈసారి స్థానిక ఎన్నికల్లో తాము అత్యధిక స్థానాలు గెలుచుకుని నంబర్ వన్ పార్టీగా నిలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# సమర్థంగా స్థానిక ఎన్నికల నిర్వహణ


**● నూతన డిజిపిగా బాధ్యతలు చేపట్టిన శివధర్ రెడ్డి**



**/హైదరాబాద్,అక్టోబర్1:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నూతన డిజిపిగా బాధ్తయలు స్వీకరించిన శివధర్ రెడ్డి తెలిపారు. మాకు బలమైన జట్టు ఉంది. క్షేత్రస్థాయిలో సాంకేతికతను వినియోగించు కుంటాం అన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరగా భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతామని నూతన డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. నూతన డీజీపీగా ఆయన లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వేద మంత్రాలతో డీజీపీ కార్యాలయంలోకి ఆయన్ను పండితులు ఆహ్వానించారు. తెలంగాణ 6వ డీజీపీగా 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియా సమావేశంలో పాల్గొన్నారు. తెలంగాణ డీజీపీగా అవకాశం కల్పించిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. పోరాట మార్గం వీడేందుకు సిద్ధమని ఇటీవల నక్సల్స్ నేత లేఖ రాశారు. జనజీవన స్రవంతిలో కలిసిపోవాలని వారిని కోరుతున్నాం. మావోయిస్టుల సిద్దాంతాలు ఆచరణలో విఫలమయ్యాయని భావిస్తున్నాం. లొంగిపోయిన వారికి అన్ని రకాలుగా అండగా ఉంటాం. రాష్ట్రంలో పోలీసుస్టేషన్ల సంఖ్య కంటే పోలీసుల్లో నైపుణ్యాలను పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. పోలీసు శాఖ ప్రత్యేక విభాగాల్లోని ఖాళీలను నిపుణులతో భర్తీ చేస్తాం అని డీజీపీ తెలిపారు. తెలంగాణలో శాంతి భద్రతలు కాపాడం మా మొదటి కర్తవ్యం. తెలంగాణ అభివృధికి, పెట్టుబడులు రాకకు లా అండ్ ఆర్డర్ ఎంతగానో దోహదపడుతుంది. మా ముందు ఉన్న లక్ష్యం స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించడం. మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలవడండి. మావోయిస్టులపై నమోదు అయిన కేసులు విషయంలో సానుకూలంగా వ్యవహరిస్తా. మావోయిస్టుపై వేధింపులు ఉండవు. ప్రభుత్వం ముందు మీరు ఆత్మసమర్పణ చేసుకోండి,

# డిసెంబర్‌లో పుతిన్ భారత్ పర్యటన

**● కేంద్రప్రభుత్వ వర్గాల వెల్లడి**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 01:**

రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ డిసెంబర్‌లో భారత్‌లో పర్యటించనున్నారు. ప్రతి ఏటా జరిగే శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనేందుకు డిసెంబర్ 5-6 తేదీల్లో భారత్‌కు రానున్నారు. సుంకాలతో అమెరికా విరుచుకుపడుతున్న వేళ.. భారత్-రష్యా సంబంధాలు మరింత బలోపేతమవుతున్న క్రమంలో తాజా పర్యటన మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. భారత్‌లో పుతిన్ పర్యటన ఉంటుందని జాతీయ భద్రతా సలహా దారు అజిత్ డోభాల్ ఈ ఆగస్టులో మాస్కో పర్యటన సందర్భంగా ప్రకటించారు. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ కూడా పర్యటన ఉంటుందని గత వారం ధ్రువీకరించినప్పటికీ తేదీలు వెల్లడించలేదు. డిసెంబర్ 5, 6 తేదీల్లో పర్యటన ఉంటుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి.ప్రధాని మోదీ, పుతిన్‌లు గత ఏడాది రెండు సార్లు భేటీ అయ్యారు. జులైలో ఇరుదేశాల శిఖరాగ్ర సమావేశంలో భాగంగా ప్రధాని మోదీ రష్యాకు వెళ్లారు.

## విధుల్లో నిర్లక్ష్యం తగదు- డిప్యూటీ డి.ఎం.అండ్ హెచ్.ఓ





**బ్రహ్మంగారిమఠం:న్యూస్-9(కడప జిల్లా)అక్టోబర్ 1:** విధులు నిర్వహించేటప్పుడు నిర్లక్ష్యం తగదని డిప్యూటీ సీఎం అండ్ హెచ్ సిబ్బందినికి హెచ్చరించారు.మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వైద్యశాలల్లోని వైద్యాధికారులు సమ్మెలోకి వెళ్లడంతో రోగులు అవస్థలు పడకూడదనే ఉద్దేశంతో సమ్మెలోకి వెళ్లిన వారి స్థానాల్లో ప్రభుత్వం వైద్యాధికారులను తాత్కాలికంగా సర్దుబాటు చేయడం జరిగింది.ఇందులో భాగంగా బద్వేల్ డివిజన్ డిప్యూటీ డి.ఎం.అండ్.హెచ్.ఓ కూడా బ్రహ్మంగారిమఠంలోని ప్రాథమిక వైద్యశాలలో రోగులకు వైద్య సేవలు అందిస్తున్నారు.

## నిజాయితీగా కష్టపడి పని చేసే వారికి పార్టీలో పదవులు-ఎమ్మెల్యే పుట్టా




**బ్రహ్మంగారిమఠం: మైదుకూరు:న్యూస్-9 (కడప జిల్లా)అక్టోబర్ 1:** టీడీపీ పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ గా ప్రముఖ న్యాయవాది దాసరిబాబు నియమితులైన సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రొద్దుటూరు క్యాంప్ ఆఫీస్ నందు కలిసి శాలువా,గజమాలతో సత్కరించారు.సుమారు పది సంవత్సరాలు పార్టీ కోసం నిజాయితీగా పనిచేసినందునే నాకు ఎమ్మెల్యే ఈ పదవిని ఇవ్వడం జరిగిందని,అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని దాసరి బాబు తెలిపారు.ఎమ్మెల్యే నాపై నమ్మకం ఉంచి ఇచ్చిన పదవి కి తప్పకుండా న్యాయం చేస్తానని,ఆయనకు ఎన్నడూ చెడ్డ పేరు తీసుకురానని దాసరిబాబు తెలిపారు.మైదుకూరు నియోజకవర్గంలోని మరో కొంతమందికి రాష్ట్ర డైరెక్టర్లుగా పదవులు అలంకరించబోతున్నారని ఎమ్మెల్యే తెలిపారు.టిడిపి పార్టీ కోసం నిజాయితీగా పని చేయండి,పార్టీలో మరియు నా మనసులో ఎప్పటికీ ఉన్నత స్థానం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు యాపరాల లక్ష్మీనారాయణ,మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర,ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి డైరెక్టర్ యాపరాల చిన్న,సిండికేట్ బ్యాంక్ చైర్మన్ పాశం మారుతి,సోమిశెట్టి గిరి,బండి అమర్నాథ్,తుపాకుల రమణ,దాసరి చిన్నబాబు,మన్యం రమేష్,మాజీ సర్పంచ్ చీకిరి వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల కార్మికుల సమస్యల పైన సమ్మెకు సిద్ధం

**- ఏపీ విద్యుత్ స్ట్రగుల్ కమిటీ**




**కడప బ్యూరో (న్యూస్ -9) అక్టోబర్ 1:** కడప నగరంలోని విద్యుత్ భవన ఆవరణంలో స్ట్రగుల్ కమిటీ విస్తృత స్థాయి సమావేశం బుధవారం జరిగింది. విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులు కార్మికులు సమస్యలు పరిష్కరించాలని గత సంవత్సర కాలం నుండి అధికారులకు ప్రభుత్వానికి విన్నపాలు రాయి రాయబారాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది కానీ ప్రభుత్వంలో యంత్రాంగంలో ఎటువంటి చలనం లేదు కాబట్టి ఈనెల 15 నుండి విద్యుత్ సంస్థలో సమ్మెకు పోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని స్ట్రగులు కమిటీ నిర్ణయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ట్రగులు కమిటీ చైర్మన్ పి .సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.సుబ్బిరెడ్డి, సి ఐ టి యు జిల్లా అధ్యక్షులు కామనురు శ్రీనివాసులురెడ్డి, డిస్కం అధ్యక్షులు ఎన్. శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

# ఈతకోట శ్రీ కనకదుర్గమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్న

**- కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్**
**- ఆలయ మర్యాదలతో డిఎస్పీ మురళీ మోహన్ కి స్వాగతం పలికిన**
**- ఆలయ కమిటీ చైర్మన్ వెలుగట్ల రామకృష్ణ. కమిటీ సభ్యులు**



**రావులపాలెం.** అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్న డిఎస్పీ మురళీ మోహన్ మండలం పరిధిలోని ఈతకోట గ్రామంలో జాతీయ రహదారి చెంతనే కొత్త సెంటర్ నందు కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మవారిని బుధవారం నాడు కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్ దర్శించుకున్నారు దసరా పదోవ రోజున శ్రీ మహిషాసుర మర్ధిని దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి కుటుంబ సమేతంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు వీరికి ఆలయ కమిటీ చైర్మన్ వెలుగట్ల రామకృష్ణ.కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు ఆయన కుటుంబ సభ్యుల గోత్ర నామాలతో ఆలయ అర్చకులు ఖండవిల్లి నారాయణ చార్యులు (నాని) ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆశీర్వచనాలు అందజేశారు అనంతరం డిఎస్పీ మురళీ మోహన్ మాట్లాడుతూ అనుకున్న పనుల నెరవేర్చే దేవతగా ఈతకోట శ్రీ కనకదుర్గమ్మఅమ్మవారు ప్రసిద్ధి చెందారన్నారు అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని కుటుంబ సభ్యులతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నామన్నారు ఈ సందర్భంగా బీజేపీ కొత్తపేట అసెంబ్లీ కో కన్వీనర్ గంధ్రోతు వీరగోవిందరావు పలువురు గ్రామ పెద్దలు ఆయన్ని మర్యాద పూర్వకంగా కలిసి స్వాగతం పలికారు దర్శనానికి విచ్చేసిన ఆయన్ని స్వాగతం పలికిన వారిలో ఆలయ కమిటీ చైర్మన్ తో పాటుగా కమిటీ సభ్యులు ఈరి నాగరాజు. జనిపిరెడ్డి రామకృష్ణ (బుల్లికిట్టయ్య). గంధ్రోతు గౌతమ్.మానే అన్నవరం. మోటూరి సత్తిపండు.మట్టా సత్తిబాబు.ప్రజా సేవకుడు. వివి వినాయక్ సేవా యూత్ సర్కిల్ అధ్యక్షులు గంధ్రోతు దుర్గాసురేష్. ఉన్నారు

## మిర్యాలగూడ ఆర్డీవోగా వీరస్వామి సేవలు మరువలేనివి

**- రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమం ద్వారా అనేకమంది విద్యార్థులకు అవగాహన**
**- పదవీ విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమానికి వచ్చిల నాకు అభినందనలు తెలిపినందుకు కృతజ్ఞతలు**




**మిర్యాలగూడ 01 అక్టోబర్( న్యూస్ : 9 )**
నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ఆర్డీవో వీరస్వామి బాధ్యతలు నిర్వర్తించి సెప్టెంబర్ 30న,తన ఉద్యోగ విరమణ వీడ్కోలు అభినందన సన్మాన కార్యక్రమంను మిర్యాలగూడ పట్టణంలో మంగళవారం బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు తోటి విద్యార్థులు, చిన్ననాటి స్నేహితుల సహచర ఉద్యోగ సిబ్బంది.ఆయన చేసిన సేవలను గుర్తించి అభినందనలు తెలియచేస్తూ పూలమాలలు, శాలువాతో సన్మానించి సత్కారం చేయడం జరిగింది.అనంతరం ఆయనతో గడిపిన కొన్ని మధురానుభూతులు పంచుకోవడం జరిగింది. తన కష్టసుఖాలలో తన నిర్వహణలో సహకరించిన సతీమణికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ అనంతరం వీడ్కోలు అభినందన కార్యక్రమానికి వచ్చిన వారిని ఉద్దేశించి వీరస్వామి మాట్లాడుతూ తన చిన్ననాటి కష్టసుఖాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురవుతూ తనకు సహకరించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారిని ఎప్పటికీ మర్చిపోలేనని వారు నా హృదయంలో ఎప్పుడు పధిలంగా ఉంటారని తన ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న క్రమంలో నేను కూడా వారిని ప్రేరణ పొంది తనవంతుగా పలువురికి సహాయ సహకారాలు అందించినట్లు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ సిరిశాల శ్రీనివాస్, నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది.వీరితో పాటుగా తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుండి పలువురు ప్రముఖులు పాల్గొని సన్మానించి అభినందనలు తెలియజేయడం జరిగింది.

## ఆంధ్రకి చెందిన వైద్యుడు, ఇన్సూరెన్స్ ఏజెంట్ లను అరెస్టు చేసిన మిర్యాలగూడ పోలీసులు

**-అక్రమ గంజాయి కలిగి ఉన్న,సేవిస్తున్న ఇద్దరు అంతర్ రాష్ట్ర నిందితులను అరెస్ట్ చేసిన మిర్యాలగూడ 2వ, పట్టణ పోలీస్.**



**మిర్యాలగూడ 01 అక్టోబర్ ( న్యూస్ : 9 )**
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరులో గల అగ్రహారంకు చెందిన దివాకరుని శ్రీనివాస పవన్ కుమార్ మరియు కనకాదండి హరిదత్త భరద్వాజ్ లు గంజాయి మరియు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి,వివిధ ప్రదేశాలలో గంజాయిని విక్రయం చేసి కలిసి సేవించే వారిని ఆ విధంగానే దివాకరుని శ్రీనివాస పవన్ కుమార్ ఇతను ఉక్రెయిన్ దేశంలో ఎంబీబీఎస్ విద్యనభ్యసించే సమయంలో సిగరెట్లు,మద్యానికి, మత్తు మందులకు అలవాటు పడినాడని అదే క్రమంలో అతను ఇండియాకు వచ్చిన తర్వాత కూడా తను పనిచేసే వివిధ ప్రదేశాలలో గంజాయిని సేవించేవాడని తను కొంత కాలంగా తెలంగాణ రాష్ట్రంలో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో ఒక ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లో వైద్యుడుగా తన విధులను నిర్వర్తిస్తున్నాడని తెలియజేస్తూ ప్రస్తుతం అతను మిర్యాలగూడ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో నివాసం ఉంటూ ఆన్ కాల్ విసిటింగ్ వైద్యుడిగా విధులను నిర్వర్తిస్తున్నాడని.గత వారం క్రితం అతని సొంత ఊరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరుకి వెళ్ళి అక్కడ తిరుగుతున్న సమయంలో ఏలూరు పరిసర ప్రాంతాలలో ఒక గుర్తు తెలియని వ్యక్తి చిన్న చిన్న ప్యాకెట్లుగా గంజాయి అమ్ముతుండంతో అతని వద్ద నుండి సుమారుగా 250 గ్రాముల గంజాయిని 2000 ధర చెల్లించి కొనుగోలు చేశారని అందులో కొంత గంజాయిని సేవించగా మిగిలిన గంజాయిని అతనితో పాటుగా మిర్యాలగూడకు తీసుకొని వచ్చినాడని ఇతను మిర్యాలగూడ పరిసర ప్రాంతాలలో కూడా కొందరు వ్యక్తుల వద్ద నుండి గంజాయిని గతంలో కొనుగోలు చేసినాడని ఆ తర్వాత అతని స్నేహితుడు హరిదత్త భరద్వాజ్ కు ఫోన్ చేసి రమ్మనగా అతడు మిర్యాలగూడ పట్టణంకు రావడంతో ఇద్దరు కలిసి మిర్యాలగూడ పట్టణంలోని బైపాస్ పక్కన నిర్మానుష్య ప్రదేశానికి వెళ్ళి గంజాయి సేవించడానికి తన స్కూటి నెం.ఏపీ -39-ఈకే -3201 గల వాహనంపై మిర్యాలగూడ బైపాస్ కి వెళ్ళుటకు ఆర్టిసి బస్ స్టాండ్ మీదుగా వెళ్తున్న క్రమంలో మిర్యాలగూడ రెండో పట్టణ పోలీస్ సిబ్బంది ఆర్టిసి బస్టాండ్ ఎదురుగా రోడ్ పై వాహన తనిఖీలలో పట్టుబడి చేసి 110 గ్రాముల ఎండు గంజాయి,ఒక స్కూటి మరియు 2 సెల్ ఫోన్ లను స్వాధీన పర్చుకొని,వీరిపై కేసు నమోదు చేసి,వీరికి గంజాయి సరఫరా చేస్తున్న వారిపైన దర్యాప్తు జరుగుచున్నదని తెలియజేయడం జరిగింది.వీరు వద్ద నుండి 2 చరవానేలు,2000 రూపాయలు నగదు, ఒక ద్విచక్ర వాహనం సీజ్ చేయడం జరిగిందని పత్రికా ప్రతినిధుల సమావేశంలో నేర వివరాలను తెలియజేయడం జరిగింది.ఈ నేర పరిశోధన నల్లగొండ జిల్లా యస్.పి.శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు స్థానిక మిర్యాలగూడ డి.ఎస్.పి. కే.రాజశేఖర రాజు ఆధ్వర్యంలో ఈ కేసును చేదించిన మిర్యాలగూడ టూ టౌన్ సిఐ,జే.సోమనర్సయ్య, యస్.ఐ.బి.రాంబాబు, ఏఎస్ఐ.కే. చంద్రయ్య,కానిస్టేబుల్స్ యండి. అక్బర్ పాషా, యం.రామకృష్ణ,జి.లక్ష్మయ్య,యన్.రాజ శేఖర్,హెచ్.జి. అర్.రామ్ జీ లను మిర్యాలగూడ డి.ఎస్.పి అభినందించడం జరిగిందని తెలియజేయడం జరిగింది.గంజాయి సేవించినా,అమ్మినా రవాణా చేసినవారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.

## కుంభకోణాలకు కేంద్రమైన ఆర్సిఏం ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టుల నోటిఫికేషన్ రద్దు చేయాలి

**- ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్**



**కడప బ్యూరో (న్యూస్ -9) అక్టోబర్ 1:**
అడుగడుగునా కుంభకోణాలకు కేంద్రమైన ఆర్సిఏం ఎయిడెడ్ ఉపాధ్యాయ పోస్టుల నోటిఫికేషన్ ను రద్దు చేయాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆర్ ఎస్ ఎఫ్ కార్యాలయం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరంలో జరిగిన ఆర్సిఏం ఎయిడెడ్ ఉపాధ్యాయుల పోస్టుల నియామకంలలో ప్రభుత్వం, హై కోర్ట్ ఉత్తర్వుల ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ ఆర్సిఏం యాజమాన్యం విద్యాశాఖ అధికారులతో కుమ్మక్కు అయ్యి ఒక చోట భర్తి చేయాల్సిన పోస్టులను వేరు చోట్ల ఇష్టారాజ్యాంగా నియామకాలు చేపట్టారన్నారు. దీనికోసం ఒక్కొక్కరి వద్ద 35 లక్షలకు పైగా దోచుకున్నరన్నారు. దీంట్లో ఆర్సిఏం యాజమాన్యం లో జాన్ చోటురి, సంబంటూరి సురేష్, ప్రభుత్వ అధ్యాపకుడు బాలరాజు ప్రభుత్వ, హై కోర్ట్ ఉత్తర్వులను తుంగలోకి తోక్కి అమ్ముకున్నరన్నారు. అదేవిధంగా ఈ అమ్మకానికి సహకరించిన అప్పటి ఆర్జెడి రాఘవరెడ్డి కి 40 లక్షలు, డిఈ ఓ మీనాక్షి కి 30 లక్షలు, డీ ప్యూటీ డి ఈ ఓ రాజగోపాల్ రెడ్డి 25 లక్షలు రూపాయలు లంచంగా ఇచ్చారాని, దీనిపై ఇప్పటి డి ఈ ఓ షంసుద్దీన్ కి ఆధారాలతో ఫిర్యాదు చేశామని, కానీ విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. డి ఈ ఓ తక్షణమే నోటిఫికేషన్ రద్దు కోసం సిఫార్సు చేయాలనీ డిమాండ్ చేశారు. అదే విధంగా ఆర్సిఏం యాజమాన్యం పాఠశాల్లో అక్రమంగా నియమితులైన ఉపాధ్యాయుల జీతాలు ఆపాలని రాష్ట్ర ట్రేజరీ శాఖకు, నోటిఫికేషన్ రద్దు చేయాలనీ రాష్ట్ర విద్యాశాఖ కు ఫిర్యాదు చేయాడంతోపాటు విజయవాడలో ఆందోళనలకు సిద్ధం అవుతున్నట్లు తెలిపారు..

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిని దర్శించుకున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్,రితీష్ రెడ్డి





**బ్రహ్మంగారిమఠం:న్యూస్-9(కడప జిల్లా)అక్టోబర్ 1:** మండల కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో జరుగుతున్న శరన్నవరాత్రుల్లో భాగంగా బుధవారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్,బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితిష్ రెడ్డి అమ్మవారిని దర్శించు కున్నారు.వీరికి అమ్మవారిశాల అధ్యక్షుడు అయ్యపు వెంకటసురేష్ బాబు,కార్యదర్శి సుంకు సురేష్ బాబు,కోశాధికారి దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు,యువజన సంఘం అధ్యక్షులు యాదాళ వెంకట సుబ్బయ్య పూర్ణకుంభంతో మేళ తాళాలతో స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.ఈ సందర్భంగా వీరికి శాలువాలు,పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.అలాగే స్థానిక టిడిపి నాయకులు సుబ్బారెడ్డికి, శ్రీనివాసులురెడ్డికి, మైదుకూరు మార్కెట్ యాడ్ చైర్మన్ ఏపీ రవీంద్రాను సన్మానించారు. కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు పోలిరెడ్డి,సొసైటీ చైర్మన్ సాంబశివారెడ్డి,నరసింహగౌడ్,అమ్మవారి శాల యువజన సంఘం నాయకులు దుగ్గిశెట్టి గురవయ్య,మాకం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎద్దుల పందాలను ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్ట,రితేష్ రెడ్డి





**బ్రహ్మంగారిమఠం:న్యూస్-9(కడప జిల్లా)అక్టోబర్ 1:** మండల పరిధిలోని పి.కొత్తపల్లి గ్రామంలో శ్రీ దుర్గమ్మ అమ్మవారి దసరా మహోత్సవాలకు బుధవారం మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ మరియు బద్వేల్ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీరు దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే అక్కడ ఏర్పాటుచేసిన ఎద్దుల పందాల కార్యక్రమాన్ని ఇరువురు ఉత్సాహంగా పాల్గొని ప్రారంభించారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంప్ అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం






**కడప బ్యూరో (న్యూస్ -9) అక్టోబర్ 1:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారం కడప జిల్లా చైర్మన్ కం ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ డాక్టర్ సి యామిని వారి సూచనల మేరకు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ వారు అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్ ట్రాంజెండర్ అండ్ సీనియర్ సిటిజన్ వారి సహకారంతో కడప కోర్టు ప్రాంగణంలో గల న్యాయ సేవా సదన్ నందు "న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంప్" మరియు అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం (వయోవృద్ధులు)" ను బుధవారం నిర్వహించారు. జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ (లీగల్ సర్వీసెస్ టు సీనియర్ సిటిజన్స్) పథకం 2016 ఈ స్కీం యొక్క ముఖ్య ఉద్దేశం న్యాయ సలహాలు మరియు సహాయం, అసమానతలను తగ్గించడం, సీనియర్ సిటిజన్ల యొక్క వివిధ సమస్యలను పరిష్కరించడం, సీనియర్ సిటిజల్లులకు ఉచిత న్యాయ సహాయం సలహాలు, వృద్ధులకు సంబంధించిన చట్టాలపై అవగాహన, ప్రభుత్వ పథకాల ద్వారా వారికి లబ్ధి చేకూరేలా చేయడం, వివాదాలను లోక్ అదాలత్ లు లేదా మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించడంలో సహాయపడడం ముఖ్య లక్ష్యాలు లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం 1987, సెక్షన్ 7, 19, 125 నుండి 128, ఆర్టికల్ 21, 41, రాజ్యాంగ హామీలు, ప్రభుత్వ పథకాలు, ఉచిత న్యాయ సహాయము, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూఢిల్లీ వారు అందరికీ అందుబాటులో న్యాయానికై కృషి చేస్తుంది. ఉచిత న్యాయ సహాయానికై సంప్రదించండిఉచిత సహాయక ఫోన్ నంబర్ 15100, సీనియర్ సిటిజన్స్ హెల్ప్ లైన్ నెంబర్ 14567 మరియు.ఆన్లైన్ లో దరఖాస్తు కై సంప్రదించండి. మొదలు అంశాలను వివరించారు. నల్సా (జాగృతి - అట్టడుగు స్థాయి సమాచారం మరియు పారదర్శకత చొరవ కోసం న్యాయం అవగాహన) పథకం 2025: జిల్లా జాగృతి యూనిట్ సభ్యులకు శిక్షణ మరియు ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయ సహాయం పొందడంలో సవాళ్లు, న్యాయ సహాయం కోసం చట్టపరమైన అవగాహన యొక్క ప్రాముఖ్యత, ప్రస్తుత చట్టపరమైన నిబంధనలు మరియు విధానం చట్రం, స్థానిక సంస్థల ద్వారా న్యాయ సహాయం అవగాహనను సంస్థాగతీకరించడానికి ఒక పథకం ఏర్పాటు, పథకం యొక్క లక్ష్యాలు, జిల్లా మరియు తాలూకా యూనిట్ల స్థాపన, చట్టపరమైన అవగాహన వ్యాప్తి విధానం మరియు న్యాయ సేవల ప్రదాతలు మరియు సంస్థల బాధ్యతలు, నివేదిక మరియు పర్యవేక్షణ, ఉచిత న్యాయ సహాయము, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగు అంశాలను వివరించారు.అనంతరం కడప జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ వారు, ఎన్జీవోలు, సీనియర్ సిటిజన్ అధికారులు స్టాళ్లను ఏర్పాటు చేసి సీనియర్ సిటిజన్లకు ఉపయోగపడే పథకాల పట్ల అవగాహన కల్పించి కరపత్రాలను పంచిపెట్టడం జరిగినది.అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం (వయోవృద్ధులు):ఈ సందర్భంగా ఫకృద్దిన్ మాట్లాడుతూ అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ ఒకటో తేదీన నిర్వహించబడుతుంది పెద్దలపట్ల నేటితరం చూపిస్తున్న వ్యవహార శైలిని పరిగణలోని తీసుకొని అంతర్జాతీయ స్థాయిలో జరుపుకోవాలని ఆవశ్యకతను గుర్తించారు. మొట్టమొదటిసారిగా వియన్న లో 1984వ సంవత్సరంలో వయోవృద్ధుల గురించి అంతర్జాతీయ సదస్సు నిర్వహించబడింది సీనియర్ సిటిజెన్ అనే పదం కూడా ఇదే సదస్సులో మొదటిసారిగా వాడడం జరిగినది. మొట్టమొదటిసారిగా 1991 అక్టోబర్ ఒకటవ తేదీన ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. వృద్ధుల సహకారాన్ని గుర్తించడానికి మరియు వారి జీవితాలను ప్రభావితం చేసే సమస్యలను పరిశీలించడానికి ఏటా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటాము. తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 మరియు ఆంధ్రప్రదేశ్ తల్లిదండ్రుల వయోవృద్ధుల పోషణ సంక్షేమ నియమావళి 2011 ను వివరించారు. సెక్షన్ 125 సి ఆర్ పి సి, సంరక్షణ , భద్రత కల్పించవలసిన వృద్ధులను విడిచిపెట్టిన, పరిత్యాగం చేసే విధంగా బుద్ధిపూర్వకంగా వ్యవహరించిన అట్టివారు శిక్షార్హులు. శిక్షాకాలం గరిష్టంగా మూడు నెలలు జైలు శిక్ష లేదా అపరాధ రుసుము గరిష్టంగా ఐదు వేల రూపాయలు లేదా రెండింటినీ కలిపి విధించ వచ్చును. అర్హులు తగిన సమాచారం కొరకు, సూచనలకు మరియు న్యాయ సేవల కై ప్రతి ఆర్డీవో ఆఫీసు నందు సంప్రదించగలరు. కడప జిల్లాలో మూడు ట్రిబ్యునల్స్ కలవు అవి రెవెన్యూ డివిజనల్ అధికారి కడప, రెవెన్యూ డివిజనల్ అధికారి రాజంపేట, రెవెన్యూ డివిజన్ అధికారి జమ్మలమడుగు. అప్పిలేట్ అధికారిగా జిల్లా కలెక్టర్ వ్యవహరిస్తారని వివరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్లీ ఏబుల్ ట్రాంజెండర్ అండ్ సీనియర్ సిటిజన్ కృష్ణ కిషోర్, కడప పెన్షనర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎన్ రామమూర్తి నాయుడు, ఓల్డ్ ఏజ్ హోమ్ ప్రతినిధులు, ఎన్జీవోలు, రిటైర్డ్ పెన్షనర్లు, ఓల్డ్ ఏజ్ హోమ్ సీనియర్ సిటిజల్లు పాల్గొన్నారు.

# రక్తదాన సేవలకు సన్మానం



**ప్రొద్దుటూరు (న్యూస్ -9) అక్టోబర్ 1:** జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం సందర్భంగా ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు భగత్ సింగ్ బ్లడ్ డొనేట్ గ్రూప్ గుర్రం డేవిడ్ రాజ్ కి మెడికల్ సూపర్డెంట్ సుజాత, బ్లడ్ బ్యాంక్ డాక్టర్స్ గోపాల్, రూపనాద్ బుధవారం ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న. రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు. రక్తం ఇవ్వడం వలన ఇతరుల ప్రాణాలను కాపాడిన వారు అవుతారు. రక్తనిది కేంద్రము ప్రొద్దుటూరు పట్టణంలో అందుబాటులో ఉంటుంది. స్వచ్ఛందంగా ఎవరైనా ప్రొద్దుటూరు రక్తనిది కేంద్రము కు వచ్చి రక్తదానం చేయవచ్చు అని అన్నారు. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవ సన్మాన సభ మీటింగ్ కు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్స్ , రక్త నిధి సిబ్బంది, భగత్ సింగ్ బ్లడ్ డొనేట్ గ్రూప్ ఆర్యన్, పుల్లయ్య,రామకృష్ణ, సూరజ్. మహేష్. తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి గారూ!ఉల్లి రైతుల ఉసురు తగలకుండా చూసుకోండి.

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.**



**వేంపల్లి (న్యూస్ -9) అక్టోబర్ 1:** ఉల్లి రైతుల ఉసురు తగలకుండా చూసుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు.బుధవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదని పెద్దలు అంటారు. కానీ ప్రస్తుతం ఉల్లి రైతుల పరిస్థితి కడు దయనీయంగా ఉందని తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. ఎకరాకు లక్ష రూపాయల వరకు ఖర్చు పెట్టారు. పంట చేతికి వచ్చింది. కొన్నిచోట్ల పంట పీకేశారు. మరికొన్ని చోట్ల పంట పీకేటందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ దురదృష్టవశాత్తు కొనే నాధుడే లేడు. ఒకవేళ కొంటామని ముందుకు వచ్చినా కేజీ 50 పైసలు , రెండు రూపాయలు, నాలుగు రూపాయలు ఇలా అడుగుతున్నారు. ఈ రేట్లకు పీకిన కూళ్లు కూడా ఎల్లవ్. అందువల్ల రైతులు పొలాల మీదనే పంటను వదిలేస్తున్నారు. గొర్రెలు బర్రెలు మేస్తున్నాయి. ఇటువంటి కష్టకాలంలో ప్రభుత్వం ముందుకు వచ్చి మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా రైతులను ఆదుకోవాలి . కానీ దురదృష్టవశాత్తు ప్రభుత్వం ఆ పని చేయడం లేదు .నిమ్మకు నీరెత్తినట్లుంది. క్వింటాలు ఉల్లి 1200 రూపాయలకు ప్రభుత్వమే కొంటుందని చెప్పడమే తప్ప కొనింది లేదు .ఒక కర్నూలు మార్కెట్లో అంతో ఇంతో కొన్నారు తప్ప రాష్ట్రంలో మరెక్కడా కొనలేదు. కడప జిల్లాలో కమలాపురం, మైదుకూరు మార్కెట్ యార్డుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పి అవి కూడా ఏర్పాటు చేయలేదు. హెక్టార్కు 50 వేల రూపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామని ముఖ్యమంత్రి , వ్యవసాయ మంత్రి చెప్పారు తప్ప ఇంతవరకు పది రోజులైనా ఆ జీవో విడుదల కాలేదు. అందులో స్పష్టత లేదు. ఈ నష్టపరిహారం ఒక కర్నూలు జిల్లాలో ఉండే ఉల్లి కేనా లేదా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అందరు ఉల్లి రైతులకు వర్తిస్తుందా అన్న విషయంలో స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ డిమాండ్లు 1. వెంటనే రాష్ట్రవ్యాప్తంగా రైతు సేవా కేంద్రాలలో ఉల్లి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం చెప్పిన విధంగా క్వింటాలకు 1200 రూపాయలు చొప్పున ప్రభుత్వమే రైతుల వద్ద నుండి కొనాలి ఇందులో ఆలస్యం చేయవద్దు .ఇది పచ్చి సరుకు. ఎక్కువ రోజులు నిల్వ ఉండదు. కాబట్టి ఏ మాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి .2. . హెక్టారుకు 50 వేల రూపాయలు నష్టపరిహారాన్ని ఒక కర్నూలు జిల్లా ఉల్లి రైతులకు మాత్రమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అందరూ ఉల్లి రైతులకు ఇవ్వాలి. వీలైనంత త్వరలో వాళ్ళ ఖాతాల్లోకి నిధులు విడుదల చేయాలి.పావుకోడికి ముప్పావు మసాలా .పావుకోడికి ముప్పావు మసాలా అన్నట్లుంది జీఎస్టీ విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి అని తులసి రెడ్డి ఎద్దేవా చేశారు.జీఎస్టీ స్లాబులను నాలుగు నుండి రెండు కు తగ్గించిన కారణంగా 345 వస్తువుల ధరలు తగ్గుతాయని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని చంద్రబాబు ప్రభుత్వం ప్రజలను ఊదరగొడుతున్నాయి. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదు . వాహనాలు ,ఎలక్ట్రికల్ వస్తువులు తప్ప మిగతా ఏ వస్తువుల ధరలు కూడా తగ్గలేదు. వ్యాపారస్తులు తగ్గిన ధరలతో బోర్డులు కూడా పెట్టడం లేదు .కానీ ప్రభుత్వం ప్రకటనల పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోంది.జిఎస్టి సంస్కరణలు క్షేత్రస్థాయిలో అమలు అయ్యేటట్లు చూడాలని, తగ్గిన ధరలతో వ్యాపారస్తులు బోర్డులు పెట్టేటట్లు చూడాలని, పెట్రోలు డీజిల్ జీఎస్టీ పరిధిలోకి తేవాలని తులసి రెడ్డి మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వృద్ధాప్యం అనుభవాల గ్రంథాలయం. అక్టోబర్ 1 ప్రపంచ వయోవృద్ధుల దినం జననం , బాల్యం , కౌమారం , యవ్వనం , వార్ధక్యం, మరణం ఇది జీవిత చక్రం ,సృష్టి ధర్మం.నిన్నటి యువతే నేటి వృద్ధులు. నేటి యువతే రేపటి వృద్ధులు. ఈ సత్యాన్ని యువత గ్రహించాలి .వృద్ధాప్యం భారం కాదు .ఇది అనుభవాల గ్రంథాలయం .ఈ అనుభవాన్ని యువత ,ప్రభుత్వం, సమాజం సద్వినియోగం చేసుకోవాలి . వృద్ధుల పట్ల ప్రేమ ,గౌరవం ,భరోసా కల్పించడం ప్రభుత్వాల ,సమాజం ,యువతరం బాధ్యత అని తులసి రెడ్డి అన్నారు.

# బడా కాంట్రాక్టర్లు ఆనందంగా ఉంటే చాలా రేవంత్ రెడ్డి గారు



హైదారబాద్ : కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కన్నెర్ర జేశారు. పలు ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తున్న పార్ట్ టైమ్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమయానికి జీతాలు రాక అవస్థలు పడుతున్నారని ఆర్ఎస్పీ ధ్వజమెత్తారు.గత ఐదు నెలల నుండి సంక్షేమ గురుకులాల్లో పని చేస్తున్న పార్ట్ టైం ఉద్యోగస్తులకు జీతాలు రాలేదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు. చిరు కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా రాలేదని ధ్వజమెత్తారు. ఈ దసరాకు వాళ్ల కుటుంబాల పరిస్థితి ఏంటి?బంధువులు ఇంటికొస్తే ఏం పెట్టాలె వాళ్లకు? అని సర్కార్‌ను ఆర్ఎస్పీ నిలదీశారు.కేవలం మీరు, మీ దగ్గరున్న బడా కాంట్రాక్టర్లు మాత్రమే మొబిలైజేషన్ అడ్వాన్సు తీసుకొని ఆనందంగా ఉంటే చాలా సీఎం రేవంత్ రెడ్డి గారు? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

# కేటీఆర్ ప్రతీదీ రాజకీయం చేస్తున్నారు: ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి




హైదరాబాద్:బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రతిదీ రాజకీయం చేయొద్దని కాంగ్రెస్ పార్టీకి చెందిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అన్నారు. మీ పార్టీలో ఒక్క ఎమ్మెల్యే.. ఏ రోజైనా తనకు సంబంధించిన ఇష్యూ పైన మాట్లాడారా? అని ఆయన కేటీఆర్ ను సూటిగా ప్రశ్నించారు. ప్రజలకు కావాల్సిన అంశంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఏరోజైనా మా(కాంగ్రెస్) పార్టీలో, మా ప్రభుత్వంలో స్వేచ్ఛ ఎక్కువ అని చెప్పిన అనిరుధ్ రెడ్డి.. 'మా ప్రభుత్వానికి ప్రజలపై చిత్తశుద్ధి ఉంది. మీ పాలన.. నిరంకుశత్వ పాలన. మీది రౌడీయిజం పాలన. అది చూడలేకనే ప్రజలు మిమ్మల్ని.. మీ పార్టీని బొంద పెట్టారు. నేను పోరాటం చేసేది రైతుల కోసం, నా జడ్చర్ల నియోజకవర్గం ప్రజల కోసం. మీ ఎమ్మెల్యేలు రౌడీయిజం చేసేది ఫ్యాక్టరీల్లో వసూళ్ల కోసం, కమీషన్లు, భూకబ్జాల కోసం అని మీరు గమనించాలి' అని ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు.తాను చెరువుల్లో చేపలు చనిపోతున్నాయని ముదిరాజుల కోసం ఫైట్ చేస్తున్నానని.. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు ఫ్యాక్టరీల్లో పొల్యూషన్ వచ్చినా వాళ్లకు కమీషన్ వస్తే చాలని, ఎప్పుడు కూడా ఈ సమస్య పై మాట్లాడలేదని మీరు గుర్తించాలని అనిరుధ్ రెడ్డి.. కేటీఆర్ ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు.

# స్థానిక ఎన్నికల్లో సీపీఎం పోటీకి సిద్ధం



అచ్చంపేటరూరల్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి సీపీఎంసిద్ధంగా ఉందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తీగల సాగర్ వెల్లడించారు. అచ్చంపేట పట్టణంలో సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కమిటీ సభ్యుల, మండల కార్యదర్శిల సమావేశం దేశనాయక్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచుల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కార్యకర్తలు సిద్ధం కావాలన్నారు.ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎర్ర జెండాకు ప్రజలు మద్దతుగా నిలవాలని, పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ప్రశ్నించే ఎర్రజెండా నాయకులను గెలిపించుకుంటే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు . నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజులేని పోరాటం నిర్వహిస్తున్న సీపీఎంకు ఎన్నికల్లో మద్దతు తెలిపి అత్యధిక స్థానాలను గెలిపించాలని పిలుపునిచ్చారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి రాజకీయ లబ్ధి పొందినందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని విమరి ్శంచారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని డిమాండ్ చేశారు. అధిక వర్షాలు భారీ వర్షాల వలన రైతాంగాన్ని పంట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

# రెచ్చిపోయిన కానిస్టేబుల్ ఫ్యామిలీ.భవానీ భక్తుడిపై దారుణం



నల్లగొండ, అక్టోబర్ 1: పట్టణంలో జరిగిన చిన్న తప్పిదం కారణంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఓ విషయంపై ఆర్టీసీ బస్ డ్రైవర్‌పై విజిలెన్స్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులు దాడి చేశారు. బస్సు డ్రైవర్‌ను చితగ్గొట్టారు. ఈ క్రమంలో బస్‌లోనే ఉన్న ఓ జర్నలిస్ట్.. తన వృత్తిపరంగా వీడియో తీశారు. పైగా అతడు భవాని మాత మాల దీక్షలో ఉన్నారు. వీడియో తీయడాన్నిచూసిన కానిస్టేబుల్ భార్య.. దీక్షలో ఉన్నారని కూడా చూడకుండా జర్నలిస్టుపై అసభ్యకరంగా బూతులతో చెలరేగిపోయింది. పెద్ద పెద్ద పోలీసు అధికారులకు చెప్పినా ఏం చేయలేరంటూ రెచ్చిపోయింది. తాము పోలీస్ డిపార్ట్మెంట్ వాళ్ళమే అంటూ కానిస్టేబుల్ సుపుత్రుడు కూడా రెచ్చిపోయాడు. ఇంతకీ ఏం జరిగిందో ఇప్పుడు తెలుసుకుందాం.హైదరాబాద్ నుంచి నల్లగొండకు వస్తున్న ఆర్టీసీ బస్సు.. క్లాక్ టవర్ సెంటర్‌లో 0405 కారుకు అనుకోకుండా తగిలింది. ఆ కారు ఓ విజిలెన్స్ కానిస్టేబుల్‌కు చెందింది. దీంతో కానిస్టేబుల్ కుటుంబసభ్యులు మితిమీరి ప్రవర్తించారు. డ్రైవర్‌ను చితకబాదడంతో పాటు భవానీ మాల వేసుకున్న జర్నలిస్టుపై కూడా దుర్భాషలాడారు. దీంతో అక్కడ ఘర్షణ చోటు చేసుకుంది. అయితే భవానీ దీక్షలో ఉన్న వ్యక్తి పట్ల అనుచితంగా ప్రవర్తించడంపై భవానీ భక్తులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సదరు కానిస్టేబుల్‌పై టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో భవానీ భక్తులు ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని భవానీ స్వాములు డిమాండ్ చేస్తున్నారు.

# ఈటల నుంచి ఇలాంటి వ్యాఖ్యలు దారుణం



హైదరాబాద్, అక్టోబర్ 1: బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌పై జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు ఎంపీ ఈటల క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కోర్టుకు వెళ్తానని ఈటల రాజేందర్ అనటం తప్పన్నారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ చిత్తశుద్ధికి ఈటల వ్యాఖ్యలు నిదర్శనమన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం అవసరమైతే సొంత పార్టీ బీజేపీతో ఈటల కొట్లాడాలని అన్నారు. ఈటల ఫైటర్ అయి ఉండి.. గౌరవం తగ్గించుకునే విధంగా మాట్లాడారని విమర్శించారు. ఉద్యమకారుడు, బీసీ బిడ్డ ఈటల నుంచి ఇలాంటి వ్యాఖ్యలు దారుణమన్నారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు స్వాగతిస్తారని.. కానీ ఈటల మాత్రం ఎన్నికల తర్వాత కోర్టుకు వెళ్తానంటున్నారని మండిపడ్డారు.బీసీ రిజర్వేషన్లపై కోర్టుకు వెళ్ళిన వారు సీఎం రేవంత్ రెడ్డికి దగ్గర వ్యక్తులంటూ వ్యాఖ్యలు చేశారు. బీసీలకు రాజకీయంగా అవకాశం వస్తుంటే కోర్టుకు పోతామని ఈటల ఎలా అంటారని ప్రశ్నించారు. గవర్నర్ దగ్గర పెండింగ్‌లో ఉన్న ఆర్డినెన్స్‌ను బీజేపీ పాస్ చేపించాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీజేపీకి చెందిన ఎనిమిది మంది ఎంపీలు మోదీని కలవాలన్నారు. రాష్ట్రపతి దగ్గర పెండింగ్‌లో ఉన్న బీసీ బిల్లును పాస్ చేయించాలని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం వేసిన కుల గణన తప్పుల తడక అని విమర్శలు గుప్పించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ జనాభా లేని గ్రామాలను ఆయా వర్గాలకు రిజర్వ్ చేశారన్నారు. రిజర్వేషన్ల ఖరారులో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేసిందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ చేశామంటోన్న రేవంత్.. రిజర్వేషన్ల కేటాయింపులో వర్గీకరణ పాటించలేదని ఫైర్ అయ్యారు. ఎస్సీల్లో మాదిగలకు ఎన్ని సీట్లు కేటాయించారో ఎందుకు చెప్పలేదని నిలదీశారు. గ్రామ పంచాయతీల వారీగా కులగణనను బయట పెట్టాలని జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు.మాకు అదే ముఖ్యం.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు కవిత. ఉప ఎన్నికల్లో ఎవరూ గెలిచినా పెద్ద తేడా ఏమీ ఉండదని తెలిపారు. జాగృతి టార్గెట్ బీసీ రిజర్వేషన్లు సాధించటమే అని... జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాదని స్పష్టం చేశారు. 8వ తేదీన కోర్టు తీర్పును బట్టి స్థానిక సంస్థల ఎన్నికలపై తమ స్టాండ్ చెప్తామన్నారు. పోటీ చేసే అంశంపై తమ నాయకులతో చర్చించి నిర్ణయిస్తామని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు రిపేర్ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మంచిదే అని అన్నారు. బీఆర్ఎస్.. బీసీ రిజర్వేషన్లపై సీరియస్‌గా ఫైట్ చేయాలని కవిత సూచించారు.

# మాదంతా ఖాకీ బుక్ పింక్ బుక్ తెలీదన్న డీజీపీ



హైదరాబాద్, అక్టోబర్ 1: తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి (బుధవారం) బాధ్యతలు చేపట్టారు. పండితుల వేద మంత్రాల నడుమ డీజీపీగా శివధర్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. డీజీపీగా నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఏ లక్ష్యంతో తనను నియమించారో అందుకు అనుగుణంగా పనిచేస్తామని స్పష్టం చేశారు. తన మొదటి ఛాలెంజ్ లోకల్ బాడీ ఎన్నికలని తెలిపారు. శాంతియుతంగా ఎన్నికలు పూర్తి చేయడానికి సన్నద్ధం అవుతున్నామని చెప్పారు. పోలీస్ శాఖలో 17,000 ఖాళీలు ఉన్నాయని.. ఆ నియామకాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు. బేసిక్ పోలీసింగ్‌తో సాంకేతికతను ఉపయోగించుకుని మరింత సమర్థవంతంగా పని చేస్తామని డీజీపీ తెలిపారు.మావోయిస్టులు. ఆ భయం వద్దు.మావోయిస్టు పొలిట్ బ్యూరో మల్లోజుల వేణు గోపాల్ ఇటీవల ఒక ప్రకటన రిలీజ్ చేశారని.. బయటకు రావడానికి, ఆయుధాలు వదిలి పెట్టడానికి నిర్ణయం తీసుకున్నామంటూ ప్రకటన విడుదల చేశారన్నారు. జనరల్ సెక్రటరీ బసవరాజు ఉన్నప్పుడే ఆ నిర్ణయం జరిగిందని వేణుగోపాల్ ప్రకటనలో పేర్కొన్నారని చెప్పారు. వేణుగోపాల్ ఇచిన స్టేట్‌మెంట్‌ను జగన్ ఖండించారని.. ప్రజా పోరాట పంథా సక్సెస్ అవల్లేదని మావోయిస్టులే అంటున్నారని డీజీపీ వెల్లడించారు. పోలీసులు వేధిస్తారని భయం లేకుండా ఎలాంటి సంశయం లేకుండా మావోయిస్టుల జన జీవన స్రవంతిలోకి రావాలని విజ్ఞప్తి చేశారు. చాలా మంది ఇప్పటికే పార్టీ నుంచి బయటకు వస్తున్నారని.. రీసెంట్ సెంట్రల్ కమిటీ మెంబర్ కవితక్క కూడా లొంగిపోయారన్నారు. మావోయిస్టులతో తమకు ఇక్కడ సమస్య లేనప్పుడు వాళ్ళతో చర్చలు అనవసరమని చెప్పారు.పూర్తి సహకారం.సైబర్ సెక్యూరిటీ, ఈగల్ టీంలకు పూర్తి సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. బేసిక్ పోలీసింగ్ %ం% విజువల్ పోలీసింగ్ మానిటరింగ్ సిస్టమ్ ఇంప్రూవ్ చేస్తామన్నారు. 'మాకు ఉన్నదంతా ఖాకీ బుక్.. మాకు పింక్ బుక్ గురించి తెలియదు. ఇతరుల వ్యక్తిత్వ హననానికి పాల్పడేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే చర్యలు తీసుకుంటాం' అంటూ నూతన డీజీపీ శివధర్ రెడ్డి హెచ్చరించారు.

# కొండాపూర్‌లోని ఆ 57.09 ఎకరాలు ప్రభుత్వానివే - కోట్ల విలువైన ఆస్తిని కాపాడిన హైకోర్టు



హైదరాబాద్: కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాజేయాలన్న ప్రైవేట్ వ్యక్తుల ప్రయత్నాలకు హైకోర్టు గండి కొట్టింది. రంగారెడ్డి జిల్లా శేరిలిం గంపల్లి మండలం కొండాపూర్ సర్వేనెం 50లోని 57.09 ఎకరాలు ప్రభుత్వానివే అని పేర్కొంటూ రెండు దశాబ్దాల వివాదానికి తెరదించుతూ అత్యున్నత న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. రికార్డులన్నింటినీ పరిశీలిస్తే ప్రభుత్వ భూమి కాజేందుకు తీవ్ర ప్రయత్నాలు చేసినట్లు స్పష్టమవుతోందని హైకోర్టు వ్యాఖ్యానించింది.ఒక్కొక్కరికి 3 ఎకరాల చొప్పున : కొండాపూర్ భూములు ప్రైవేట్ వ్యక్తులువని, ఒక్కొక్కరికి 3 ఎకరాల చొప్పున ఉందని, వారి పేరున మ్యుటేషన్ చేయాలంటూ సివిల్ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ 2012లో ప్రభుత్వం పలు అప్పీళ్లు దాఖలు చేసింది. వాటిపై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టి తీర్పు వెలువరించారు. 1961 డిసెంబరు 13న తహసీల్దార్ లావణి నిబంధనల కింద తాత్కాలిక పట్టా మంజూరు చేశారని ప్రైవేట్ వ్యక్తులు చెబుతున్నారని ఆ ప్రకారం వీరికున్న పట్టాకు సొంతనలేదన్నారు.తాత్కాలిక పట్టా మంజూరు చేశారని : నిబంధనల్లో తాత్కాలిక పట్టా అన్న నిబంధనే లేదని పేర్కొన్నారు. 1961 డిసెంబరు 13న తహసీల్దార్ పట్టా ఇచ్చినట్లు చెబుతుండగా డిసెంబరు 21న సంతకం చేశారని అందువల్ల ఆ పట్టాలపై సందేహాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఆ సందేహాలను నివృత్తి చేయడంలో ప్రైవేట్ వ్యక్తులు విఫలమయ్యారని తెలిపారు. ముందు పట్టాలు సిద్ధం చేశారని ఆ తర్వాత తహసిల్దార్ సంతకం చేశారని కింది కోర్టు ఇచ్చిన వివరణ ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు తీర్పుల ప్రకారం భూములపై హక్కులను వారే రుజువు చేసుకోవాల్సి ఉందని న్యాయమూర్తి స్పష్టం చేశారు.లావణి నిబంధన కింద పట్టా జారీ : 1956లో అసైన్డ్ భూముల కేటాయింపునకు ప్రభుత్వం కొత్త విధానం తీసుకొచ్చిందన్న హైకోర్టు, అవి అమల్లో ఉండగా 1961లో అమలులో లేని లావణి నిబంధనల కింద పట్టా జారీ చేసే ప్రశ్నే ఉత్పన్నం కాదని వ్యాఖ్యానించింది. 1991లో హైదరాబాద్‌కి 10 మైళ్ల వరకు ఎసైన్‌మెంట్ నిషేధం ఉందని, కొండాపూర్ 10 మైళ్లలోపే ఉందని, అందువల్ల ఆ నిషేధం ఉండగా పట్టా జాగాగ చేసే అవకాశం లేదన్నారు. కొత్త అసైన్మెంట్ విధానం వచ్చినా లావణి నిబంధనలు అమలు కాలేదని కింది కోర్టు పేర్కొందని, గత ఉత్తర్వులను రద్దు చేస్తూ వచ్చిన నిబంధనలను అర్థం చేసుకోవడంలో విఫలమైందని హైకోర్టు అభిప్రాయపడింది.సరైన ఆధారాలు చూపడంలో విఫలం : భూములన్ని 1991 నుంచి తమ పూర్వీకులు, తమ ఆధీనంలోనే ఉన్నాయన్న ప్రైవేట్ వ్యక్తుల వాదనకు సరైన ఆధారాలు చూపడంలో విఫలమయ్యారని న్యాయమూర్తి జస్టిస్ నగేష్ భీమపాక పేర్కొన్నారు. 1988-89 నుంచి ప్రభుత్వ స్వాధీనంలోనే ఉన్నట్లు అధికారులు ఆధారాలు చూపారని ప్రస్తుతం భూముల్లో చంద్రరాజేశ్వరరావు పౌండేషన్‌కు 6, ఆర్టీఏకి 5, ఆర్టీసీకి 10, మరో ట్రస్ట్?కి 5, బలహీనవర్గాల కాలనీకి 10 ఎకరాలు శ్మశానం కోసం 3 ఎకరాలు కేటాయింపు జరిగిందని తెలిపారు.ఎలాంటి ఆధారాలు లేవని హైకోర్టు స్పష్టం : ప్రస్తుతం మరో 10.19 ఎకరాలు మిగిలి ఉందని అధికారులు చెబుతున్నందున భూములు ప్రైవేట్ వ్యక్తుల స్వాధీనంలో ఉన్నాయనేందుకు ఏ ఆధారం లేవని స్పష్టంచేశారు. భూములన్నీ ప్రభుత్వానికే చెందుతాయంటూ కలెక్టర్ దాఖలు చేసిన పిటిషన్‌ను అనుమతిస్తూ తీర్పులువరించారు. అందులో 36 ఎకరాలకి కొనుగోలు ఒప్పందం చేసుకున్నామంటూ కాసాని జ్ఞానేశ్వర్, కుటుంబసభ్యులు, మరో రెండు ప్రైవేటు సంస్థలు దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటిషన్లను న్యాయమూర్తి కొట్టేశారు. సివిల్ కోర్టులో సూట్ వేసినప్పుడు కనీసం ఒప్పందం చేసుకున్నట్లు ఎక్కడా పిటిషనర్లు పేర్కొనలేదన్నారు.

# నిరాశ మిగుల్చుతున్న ఇందిరమ్మ క్యాంటీన్లు




హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో నివాసం ఉండే పేదలు, రోజు వారి కూలీలకు తక్కువ ధరకే కడుపు నిండా భోజనం అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం జీహెచ్ఎంసీ పరిధిలో ఇందిరమ్మ క్యాంటీన్లు తెరిచింది. మధ్యాహ్నం భోజనం, ఉదయం అల్పాహారం ఏదైనా సరే ఇక్కడ కేవలం 5 రూపాయలకే లభిస్తుంది. ఇప్పటికే మధ్యాహ్నం అందించే భోజనానికి మంచి ఆదరణ అభిస్తోంది. దీన్ని దృష్టిలో పెట్టుకున్న తెలంగాణ సర్కార్.. మధ్యాహ్నం భోజనం మాదిరే ఉదయం టిఫిన్ కూడా రూ.5కే అందించేందుకు ముందుకు వచ్చింది. ఇందుకోసం నగరంలోని పలు ప్రాంతాల్లో ఇందిరమ్మ క్యాంటీన్లను తెరిచారు. రెండు రోజుల క్రితమే వీటిని ప్రారంభించారు. పేదల కడుపు నింపడం కోసం తీసుకువచ్చిన ఈ క్యాంటీన్లు.. వారికి మాత్రం నిరాశనే మిగుల్చుతున్నాయి. పాపం పేదవారు టిఫిన్ కోసం ఇందిరమ్మ క్యాంటీన్ వద్దకు వచ్చి.. అయిపోవడంతో నిరాశగా వెనుదిరుగుతున్నారు. క్యాంటీన్లు ప్రారంభమైన రెండో రోజే ఇలాంటి పరిస్థితి తలెత్తడం గమనార్హం.రెండు రోజుల క్రితం ప్రారంభమైన ఇందిరమ్మ క్యాంటీన్లలో మొదటి రోజు పేదలకు నోరూరించే టిఫిన్లు రుచి చూపించారు. అయితే అది ఒక్క రోజు సంబురంగానే నిలిచింది. తొలి రోజు వచ్చిన వారందరికీ టిఫిన్లు అందించిన ఇందిరమ్మ క్యాంటీన్లలో రెండో రోజు రివర్స్ సీన్ కనిపించింది. మంగళవారం కేవలం ఒక్క టిఫిన్ మాత్రమే వడ్డించగా.. అది కూడా కేవలం 150 మందకి మాత్రమే వడ్డించారు. ఆ తర్వాత మూసేశారు. దీంతో ఉదయం 9 గంటలలోపు వచ్చిన వారికి టిఫిన్ దొరక్కపోవడంతో వారు నిరాశగా వెనుదిరిగారు. నగరంలోనే పలు ప్రాంతాల్లో రెండో రోజు ఇదే పరిస్థితి కనిపించింది. తక్కువ ధరకే టిఫిన్ చేద్దామని వచ్చిన వారు.. ఇందిరమ్మ క్యాంటీన్లు మూసి వేయడంతో నిరాశగా వెనుదిరిగారు. అయితే రోజుకు కనీసం రెండు టిఫిన్లు.. మధ్యాహ్నం భోజనంలో మరో కూర వడ్డిస్తే బాగుటుందని జనాలు అభిప్రాయపడుతున్నారు.

# తెలంగాణ పోలీసులకు ఐబొమ్మ వార్నింగ్




రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు సినిమా పైరసీ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దేశంలోనే అతి పెద్ద సినిమా పైరసీ గ్యాంగ్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు ఈ గ్యాంగ్ సినిమాలను ఎలా కాపీ చేస్తుంది.. డిజిటల్ శాటిలైట్లను కూడా వీరు ఎలా హ్యాక్ చేస్తారో సినీ ప్రముఖులకు వివరించారు. ఈ ముఠాలోని మొత్తం ఆరుగురిని అరెస్ట్ చేశారు. ఈక్రమంలో పోలీసులు పైరేటెడ్ వెబ్‌సైట్ ఐబొమ్మ కు కురీడా వార్నింగ్ ఇచ్చారు. త్వరలోనే ఐబొమ్మ నిర్వాహకులను అరెస్ట్ చేస్తామని తెలిపారు. దీనిపై స్పందిస్తూ ఐబొమ్మ నిర్వాహకులు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచనలంగా మారాయి. ఇన్నాళ్లు సినీ నిర్మాతలను, హీరోలను బెదిరిస్తూ వచ్చిన ఈ సైట్ నిర్వాహకులు.. ఇప్పుడు ఏకంగా హైదరాబాద్ పోలీసులనే బెదిరిస్తూ.. నోట్ విడుదల చేయడం సంచలనంగా మారింది.ఇటీవల తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్.. ఐబొమ్మతో పాటు మరో 65 పైరసీ వెబ్‌సైట్లపై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకుఫిర్యాదు చేసింది. దీని ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. దేశంలోనే అతి పెద్ద పైరసీ ముఠాను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా సీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ..పైరసీ కారణంగా కేవలం 2024 ఒక్క సంవత్సరంలోనే తెలుగు సినిమా పరిశ్రమకు సుమారు రూ.3,700 కోట్ల భారీ నష్టం వాటిల్లిందని తెలిపారు. అలానే ఐబొమ్మ వంటి సైట్లు ఎలాంటి సాంకేతికత వాడినా.. సరే వదిలపెట్టేది లేదని వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ సంస్థల సాయం తీసుకుని మరీ అలాంటి వారిని పట్టుకుంటామని చెప్పుకొచ్చారు.చేస్తే మేము ఎక్కడ ఫోకస్ చేయాలో అక్కడ చేస్తాం. నిర్మాతలు డిస్ట్రిబ్యూటర్స్‌కి మూవీ ప్రింట్స్ అమ్మిన తర్వాత. దేని గురించి పట్టించుకోకుండా.. ఓటీటీల్లో ఎలా సొమ్ము చేసుకోవాలా అని ఆలోచిస్తున్నారని విమర్శించింది. అలానే అసలు హీరోలకు అంత భారీఇస్తున్నారు.. విదేశాల్లో సినిమా షూటింగ్ చేయాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించింది. దీనివల్ల బడ్జెట్ పెరుగుతుంది తప్ప వేరే లాభం లేదన్నది.బడ్జెట్ పెంచి దాన్ని రికవరీ చేయడానికి.. టికెట్ ధరలు పెంచడం వల్ల బాధపడేది మధ్యతరగతి వాళ్ళే అని చెప్పుకొచ్చింది.

# కొత్త టీచర్లకు 3 నుంచి శిక్షణ

- వారానికే కుదింపు.. ఆ తర్వాతే కౌన్సెలింగ్
- హాజరైనోళ్లకే ప్లేస్‌మెంట్ ఆర్డర్లు
- కమిషనర్ ఆదేశాలు
- ఏర్పాట్లలో సమగ్రశిక్ష అధికారులు



**అనంతపురం:** డీఎస్సీ-2025 ద్వారా ఎంపికైన కొత్త టీచర్లకు ఈనెల 3వ తేదీ నుంచి శిక్షణ ఇవ్వనున్నారు. నియామక పత్రాలు అందజేసే సమయంలోనే అక్టోబరు 3నుంచి 13వ తేదీ వరకు శిక్షణ ఉంటుందని విద్యాశాఖ కమిషనర్ షెడ్యూల్ ప్రకటించిన విషయం విదితమే. ముందే కౌన్సెలింగ్ నిర్వహించి, ప్లేస్‌మెంట్స్ ఇచ్చి 4 నుంచి 13 వరకు శిక్షణ ఉంటుందని మళ్లీ చర్చ సాగింది. దీనిపై కమిషనర్ విజయరామరాజు తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఈనెల 3 నుంచి 10వతేదీ వరకు శిక్షణ ఉంటుందనీ, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఈలెక్కన కొత్త టీచర్లకు వారంపాటే శిక్షణ ఉంటుందని స్పష్టమైంది. శిక్షణకు హాజరయ్యే కొత్త టీచర్లు డ్రస్‌కోడ్ తప్పనిసరిగా పాటించి, పాల్గొనాలని ఆదేశాలు జారీ చేశారు. ఈనెల 11, 12 తేదీల్లో పాఠశాలలో ప్లేస్‌మెంట్లు కేటాయించడానికి కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. 13వ తేదీన కొత్త టీచర్లు కేటాయించిన పాఠశాలల్లో జాయిన్ కానున్నారు. శిక్షణకు హాజరైన టీచర్లకే కౌన్సెలింగ్‌లో ప్లేస్‌మెంట్లు ఇస్తామని కమిషనర్ మెలిక పెట్టినట్లు విద్యాశాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. గైర్హాజరైన వారికి రాష్ట్రస్థాయిలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు. అక్కడ హాజరైన తర్వాతే ప్లేస్‌మెంట్ ఆర్డర్లు ఇవ్వాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో కొత్త టీచర్లు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

## ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం
## డిజిటల్ బుక్ పేరుతో వైసీపీ బెదిరింపులు



**రామగిరి(అనంతపురం):** డిజిటల్ బుక్ పేరుతో వైసీపీ బెదిరింపులకు దిగుతోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం నియోజక వర్గంలోని పలువురు లబ్ధిదారులకు వెంకటాపురంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. 23 మంది లబ్ధిదారులకు రూ. 28.06 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... డిజిటల్ బుక్కుల పేరుతో అధికారులను, పోలీసులను బెదిరిస్తున్నారని మండిపడ్డారు. వారు ఇలాగే వ్యవహరిస్తే రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధిచెబుతారని అన్నారు. అధికారంలో ఉన్న ఐదేళ్లూ బెదిరింపులు, దౌర్జన్యాలతో పాలన సాగించిన వైసీపీ ఇంకా ఆ ధోరణి మాన లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు జింకా సూర్యనారాయణ, షేక్షావలి నాయుడు, రాగేమురళీ, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, నారాయణస్వామి, శ్రీనివాసరెడ్డి, నాగేంద్రరెడ్డి, నరసింహులు, బాలరాజు, జగదీష్, గోపాల్, రవి, ఆది, ముత్యాలు, నరేష్, శశాంక చౌదరి, ఓబులపతి, రాజారమేష్, అక్కులన్న ఆనంద్, బాబా, తిక్కస్వామి చిరంజీవి, ఉస్మాన్ ఖాన్ పాల్గొన్నారు.

# శరవేగంగా పెన్షన్ల పంపిణీ



**అమరావతి, అక్టోబర్ 1:** రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటి వరకు 85 శాతం మేర పింఛన్ల పంపిణీ పూర్తి అయ్యింది. అత్యధికంగా అనంతపురం, విజయనగరం జిల్లాలో 90 శాతంపైగా పెన్షన్లను అందజేశారు. 63.50 లక్షల మందికి గాను ఇప్పటి వరకు 54.32 లక్షల మంది లబ్ధదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ల సొమ్మును అందజేస్తున్నారు. మరికాసేపట్లో విజయనగరం జిల్లా గజపతినగరం నియోజకవర్గం దత్తి గ్రామంలో పింఛన్లను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పంపిణీ చేయనున్నారు. అనంతరం ప్రజావేదిక సభలో ప్రసంగించనున్నారు సీఎం. ఉదయం నుంచి సాయంత్రం వరకు దత్తి గ్రామంలో పలు ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ సమావేశాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించనున్నారు. చిలకలూరిపేటలో పెన్షన్ల పంపిణీపల్నాడు జిల్లా చిలకలూరిపేటలో పలు వార్డులలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగన్ రెడ్డి అప్పులు అప్పగించి వెళ్ళిపోయారని విమర్శించారు. చంద్రబాబు తన క్రెడిబుల్టీతో రాష్టాన్ని నడుపుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో 45 వేల కోట్ల పెన్షన్ల పంపిణీ చేస్తున్నామన్నారు. దేశంలో ఎక్కువ మొత్తంలో పెన్షన్ పంపిణీ జరుగుతున్న రాష్ట్రం ఏపీనే అని చెప్పుకొచ్చారు. జీఎస్టీ తగ్గించడం వలన ప్రతి కుటుంబానికి 15000 రూపాయలు ఆదా అవుతుందన్నారు. ట్రూ అప్ చార్జీలు రూ.923 కోట్లు ప్రభుత్వం తగ్గించిందన్నారు. పేద, రైతు, మధ్యతరగతి వారికి భారం పడకూడదని సంకల్పం తోటి చంద్రబాబు పనిచేస్తున్నారని చెప్పారు. దేశంలో ఎన్నికలకు పోయేవారికి ఈ సూపర్ సిక్స్ పథకాలు రోల్ మోడల్ కానుందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. అర్హులకు పెన్షన్ వచ్చేలా చేస్తాం: ఎంపీవిశాఖ జిల్లా వ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ఉత్తర నియోజక వర్గంలో పెన్షన్లను విశాఖ ఎంపీ శ్రీ భరత్, జిల్లా టీడీపీ అధ్యక్షుడు గండి బాబ్జి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ.. జీవీఎంసీ పరిధిలో 44వ వార్డులో పెన్షన్లు పంపిణీ చేశామన్నారు. కొంతమంది తమకు అర్హత ఉన్నా, పెన్షన్లు రావడం లేదని చెబుతున్నారన్నారు. వారి సమస్యలను పరిష్కరించి.. అర్హులందరికీ పెన్షన్లు వచ్చేలా కృషి చేస్తామని ఎంపీ వెల్లడించారు.

## అసెంబ్లీలో ఎమ్మెల్యేల వివాదాస్పద వ్యాఖ్యలపై చర్చించే అవకాశం



**అమరావతి:** చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమవ్వనుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఏపీ పర్యటన, జీఎస్టీ సహా పలు కీలక అంశాలపై మంత్రివర్గం చర్చించనుంది. ఈ నెల 16వ తేదీన ప్రధాని మోదీ ఏపీ పర్యటనకు వస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన శ్రీశైలం మల్లికార్జున స్వామిని దర్శించుకుంటారు. అనంతరం జీఎస్టీపై కర్నూలులో అవగాహన ర్యాలీ నిర్వహిం చను న్నారు. ఈ నేపథ్యంలో ఆయా కార్యక్రమాలకు సంబంధించి మంత్రివర్గంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే ఏపీలో నిర్వహించనున్న జీఎస్టీ కార్యక్రమాలకు సంబంధించి కేబినెట్ సమావేశంలో మంత్రులకు దిశాని ర్దేశం చేయనున్నారు. అమరావతి రాజధాని నిర్మాణం, పలు సంస్థలకు భూ కేటాయింపులకు సంబ ంధించి కేబినెట్ చర్చించనుంది. కొత్త జిల్లాల ఏర్పాటుపై కూడా ఈ సమావేశంలో చర్చిస్తారని సమాచారం. ఇటీవల పలువురు ఎమ్మెల్యేల వ్యాఖ్యలు దుమారం రేపిన నేపథ్యంలో వాటిపై, అలాగే మీడియా ప్రచారంపై సీఎం చంద్రబాబు కీలక సూచనలు చేసే అవకాశం ఉందని సమాచారం.

# దేశం అన్ని విధాలా ఎదగాలనే స్వదేశీ నినాదం



**విజయవాడ, అక్టోబర్ 1:** బీజేపీ ప్రభుత్వంలో భారత దేశ ఖ్యాతి ని విశ్వ వ్యాప్తం చేసిందని బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. స్వజాతి, స్వదేశీపై గౌరవ భావం కలిగేలా మోదీ పాలన, నిర్ణయాలు ఉన్నాయని తెలిపారు. 2047 నాటికి వికసిత భారత్ లక్ష్యంగా ఆత్మ నిర్భర్ భారత్ అమలు చేస్తుందని చెప్పారు. 'అమెరికా.. మన దేశం మీద సుంకాల యుద్ధం, ఆంక్షలు ప్రకటించింది. మన దేశం అన్ని విధాలా ఎదగాలని మోదీ స్వదేశీ నినాదాన్ని తీసుకున్నారు' అని మాధవ్ తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా ఇదే స్వదేశీ ఉద్యమంలో మహనీయులు పాల్గొన్నారని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా ఇతరుల ఆదేశాల మేరకు మన దేశంలో నిర్ణయాలు జరిగాయన్నారు. విదేశీ ఆలోచనలతో, విదేశీ కంపెనీలు ప్రోత్సహించారని. ఖాధీని పక్కన పెట్టడం వల్ల భారతదేశం బలహీన పడిందన్నారు. ప్రతి విషయంలో విదేశాలపై ఆధార పడే పరిస్థితికి తెచ్చారని విమర్శించారు. ఏ చిన్న పరికరం కావాలన్నా కూడా విదేశాల నుంచి దిగుమతి చేసుకునే విధంగా చేశారన్నారు. కార్గిల్ యుద్ధం సమయంలో శవ పేటికలను కూడా విదేశాల నుంచి తెచ్చారని.. అప్పుడు వాజ్ పాయ్ వంటి వారు మన దేశంలోనే తయారు చేయాలని ఆదేశించారని.. ఆ తరువాత మోదీ పాలనలోనే భారత దేశం అన్ని విధాలా వృద్ధి చెందిందని చెప్పుకొచ్చారు. 2014 నుంచి మోదీ స్వాలంబన అడుగులు బలంగా వేశారన్నారు. అంతర్జాతీయ యోగా దేను జూన్ 21న ప్రపంచం మొత్తం జరిపేలా మోదీ చేశారని తెలిపారు. మేక్ ఇన్ ఇండియా, ఈజ్ ఆఫ్ డూయింగ్ ద్వారా అభివృద్ధికి బాటలు వేశారన్నారు. కుటీర పరిశ్రమలకు ప్రత్యేక ప్యాకేజీ లు కూడా ఇచ్చారని.. కోవిడ్ సమయంలో వ్యాక్సిన్ మనమే తయారు చేసి అనేక దేశాలకు ఎగుమతి చేశామని తెలిపారు. ఇతర దేశాలకు కూడా ఇచ్చి కోట్లాది ప్రజల ప్రాణాలను కాపాడామని బీజేపీ ఏపీ అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. షర్మిలపై ఫైర్. అలాగే షర్మిలపై మాధవ్ తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. షర్మిలకు ఆర్ఎస్ఎస్ అర్థమే తెలియదని వ్యాఖ్యలు చేశారు. మత విద్వేషాలు రెచ్చ గొట్టేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఆమె, భర్తతో కలిసి స్వయంగా మత మార్పిడిలు చేశారని.. అటువంటి ఆమెను ఏపీసీసీ అధ్యక్షురాలిగా చేశారంటూ దుయ్యబట్టారు. ఆలయాలు వద్దు మరుగు దొడ్లు కట్టండి అని చెబుతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలు, క్రైస్తవులకు కూడా ఇలాగే చెప్పే సాహసం చేయగలరా అని ప్రశ్నించారు. హిందువులు సౌమ్యులు.. ఏదైనా అనొచ్చు అంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మత రాజకీయాలు చేసేది వారే...నిందలు బీజేపీపై వేస్తారా అంటూ మండిపడ్డారు. బలవంతంగా చేసే మత మార్పిడిలను తప్పకుండా అడ్డుకుంటామని మాధవ్ స్పష్టం చేశారు.

## ఇంద్రకీలాద్రిపై పదవ రోజుకు నవరాత్రి ఉత్సవాలు



**విజయవాడ, అక్టోబర్ 1:** ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో దసర శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి మహోత్సవాలు నేటితో పదవ రోజుకు చేరుకున్నాయి. తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ... పదవ రోజు శ్రీ మహిషాసుర మర్దిని దేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మను దర్శించ ుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివస్తున్నారు. దుర్గమ్మ దర్శనానికి రెండు గంటల సమయం పడుతోంది. జై దుర్గా జై జై దుర్గా అన్న నామస్మరణతో ఇంద్రకీలాద్రి మార్మోగుతోంది. నవరాత్రి మహోత్సవాల్లో వివిధ రూపాల్లో ఉన్న అమ్మవారి దర్శనం కోసం భారీగా భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు. ముఖ్యంగా అమ్మవారి జన్మనక్షత్రం మూలా నక్షత్రం రోజున ఇంద్రకీలాద్రి భక్తులతో కిలకిటలాడింది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. క్యూ లైన్లలో భక్తులకు మంచి నీరు, పండ్లను అందజేశారు. ప్రతీరోజు ఒక్కో అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

# నన్ను టెర్రరిస్టులా చూశారు



**విజయవాడ :** రాజమండ్రి సెంట్రల్ జైలులో తనను ఒక టెర్రరిస్ట్ మాదిరిగా ట్రీట్ చేశారని వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎవరితో మాట్లాడనివ్వలేదని.. సీసీ కెమెరాలతో నిఘా పెట్టి. విజయవాడ నుంచి మానిటరింగ్ చేశారని అన్నారు. అధికారులు కూడా తనతో మాట్లాడాలంటే భయపడే పరిస్థితి ఉండేదని. తనతో ఏ అధికారి కూడా మాట్లాడలేదని పేర్కొన్నా రు.ఏపీ లిక్కర్ స్కాంలో రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మిథున్ రెడ్డి తాజాగా జైలు నుంచి బెయిల్‌పై విడుద లయ్యారు. ఈ సందర్భంగా తిరుపతిలో ఆయన మీడియాతో మాట్లాడారు. తాను అక్రమ కేసులతో అధైర్యపడలేదని అన్నారు. టీడీపీ ప్రభుత్వం తనపై తప్పుడు కేసులు పెట్టి వేధించిందని తెలిపారు. ఇలా అక్రమ కేసులు పెట్టి సాధించిందేంటని ప్రశ్నిం చారు. పైశాచిక ఆనందం తప్ప ఇందులో మరేమీ లేదని విమర్శి ంచారు. నన్ను అరెస్టు చేసి నా తల్లిదండ్రులను మనోవేదనకు గురిచేశారని చెప్పారు. దాదాపు రెండు నెలలకు పైగా జైలులో పెట్టారని.. చివరకు కోర్టు బెయిల్ మంజూరు చేశారని అన్నారు. తనను ఎంత ఇబ్బంది పెట్టినా సరే అధైర్యపడే పరిస్థితి ఉండదని స్పష్టం చేశారు. గతంలో 2014లోనూ తనపై కేసులు పెట్టి జైలులో పెట్టారని గుర్తుచేశారు. టీడీపీ ఎప్పుడు అధికారంలో ఉన్నా మమ ్మల్ని వేధించడం మామూలే అని చెప్పారు. కష్టకాల ంలో తనకు అండగా ఉన్న వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఏమీ చేసినా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. ఇంకా రెట్టింపు ఉత్సాహంతో ముందుకువెళ్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేయాల్సిన పనులను పక్కనపెట్టి.. డైవర్షన్ చేయడంలో అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపిం చారు. ఇక తాను బీజేపీలోకి వస్తున్న ప్రచారాన్ని మిథున్ రెడ్డి ఖండించారు. ఇవన్నీ టీడీపీ చేస్తున్న అసత్య ప్రచారమేనని కొట్టిపారేశారు.

## ఏపీలో సుస్థిర పట్టణాభివృద్ధికి సిటీ నెట్ సహకారం



**అమరావతి, అక్టోబర్ 1:** రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా దక్షిణ కొరియాలో మంత్రి నారాయణ పర్యటన కొనసాగుతోంది. స్మార్ట్ సిటీల నిర్మాణం అధ్యయనం, రాష్ట్రానికి పెట్టుబడుల సాధన కోసం దక్షిణ కొరియాలో మంత్రి పర్యట ిస్తున్నారు. నాలుగవ రోజు పర్యట నలో భాగంగా సియోల్ సమీపం లో జరుగుతున్న స్మార్ట్ లైఫ్ వీక్ ఎక్స్ పో 2025ను మంత్రి నారాయణ, సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు సందర్శించారు. వరల్డ్ స్మార్ట్ సిటీస్ ఆర్గనైజేషన్, సియోల్ మెట్రోపా లిటన్ గవర్నమెంట్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరుగుతున్న ఎక్స్ పోను మంత్రి సందర్శిం చారు. ఫ్యూచర్ సిటీస్‌లో (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) థీమ్‌తో ఎక్స్ పో జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా 200 నగరాల నుంచి 300 ప్రముఖస్మార్ట్ సిటీస్ ఆర్గనైజేషన్, సియోల్ కంపెనీలు, 60000 వేల మంది హాజరయ్యారు. భవిష్యత్ స్మార్ట్ సిటీల నిర్మాణం, సుస్థిర ప్రజా జీవనంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్ టెక్నాలజీని ఎలా ఉపయోగించాలని దానిపై ఎక్స్ పో స్మార్ట్ సిటీస్ ఆర్గనైజేషన్, సియోల్ నిర్వహించారు. ఈ సందర్భం గా సిటీ నెట్ సీఈవో చాంగ్ జే బక్ తో మంత్రి నారాయణ సమావేశమయ్యారు. సుస్థిరమైన పట్టణాభివృద్ధిలో సవాళ్లను అధిగమించేందుకు సిటీ నెట్ పనిచేస్తోంది. ఈ క్రమంలో పర్యావరణహితమైన సంపూర్ణ పట్టణాభివృద్ధి విషయంలో ఏపీకి సహకరించాలని ఈ సందర్భంగా సిటీ నెట్ నిర్ణయించింది.

# సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఉత్సవాలు



**విజయవాడ:** నగరంలో జరుగుతున్న ఉత్సవాల్లో భాగంగా (గురువారం) దసరా పర్వదినాన కార్నివాల్ నిర్వహిస్తున్నామని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. ఈ కార్నివాల్‌కు సీఎం చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. మూడు వేల మంది కళాకారులతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రదర్శనలు ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మైసూరు ఉత్సవాల స్థాయిలో విజయవాడ ఉత్సవాలు నిర్వహించామని స్పష్టం చేశారు. ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందని, ఉత్సవాలకు లక్షలాది మంది తరలివచ్చారని వివరించారు. విమర్శకుల నోర్లు మూయించేలా తక్కువ సమయంలోనే భారీ ఏర్పాట్లు చేశామని కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. పున్నమిఘాట్, గొల్లపూడిలో ఎగ్జిబిషన్, తుమ్మలపల్లిలో సంప్రదాయ నృత్యాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతిచోటా ప్రజల నుంచి విశేష ఆదరణ వచ్చిందని హర్షం వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది ఇంతకంటే రెట్టింపు స్థాయిలో విజయవాడ ఉత్సవాలు ఉంటాయని ధీమా వ్యక్తం చేశారు. మైసూరు ఉత్సవాల తరహాలో అమ్మవారి ఆశీస్సులతో ఉత్సవాలు కొనసాగుతున్నాయని శివనాథ్ వివరించారు. నిర్మాత సుంకర అనిల్అనంతరం విజయవాడ ఉత్సవాలపై నిర్మాత సుంకర అనిల్ మాట్లాడారు. విజయవాడకు ఏదొకటి చేయాలనే ఆలోచన తనకు ఉందని చెప్పుకొచ్చారు. ఉత్సవాలలో తాను భాగస్వామ్యం కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. వర్షాలు పడినా.. ప్రజల ఆదరణ మాత్రం తగ్గలేదని తెలిపారు. సినీ, సాంస్కృతిక రాజధానిగా విజయవాడ ఒక వెలుగు వెలిగిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఆస్థాయిలో మళ్లీ గత వైభవం తెచ్చేలా విజయవాడ ఉత్సవ కార్యక్రమాలు ఉన్నాయని పేర్కొన్నారు. విజయవాడ ఉత్సవ్ కమిటీ సభ్యులు రాత్రింబవళ్లు కష్టపడి పని చేశారని స్పష్టం చేశారు. నాలుగు ప్రదేశాలలో ఉత్సవాలు జరగడం ఎక్కడా లేదని వివరించారు. అన్ని చోట్లా ప్రజలు తరలివచ్చారని హర్షం వ్యక్తం చేశారు. రేపు సాయంత్రం నిర్వహించే కార్నివాల్, ఈ ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణంగా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముత్తవరపు మురళీ కృష్ణ.విజయవాడలో చాలా సంవత్సరాలుగా ఎగ్జిబిషన్లు లేవని ఉత్సవ కమిటీ చైర్మన్ ముత్తవరపు మురళీ కృష్ణ తెలిపారు. సినిమాలు తప్ప ప్రజలకు ఎటువంటి ఎంజాయ్‌మెంట్ లేదని పేర్కొన్నారు. అందుకే విజయవాడ వైబ్రంట్ పేరుతో ప్రజల్లో ఉత్సాహం తీసుకురావాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. ప్రభుత్వం, అధికారుల సహకారంతో విజయవాడ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. ఈ ఉత్సవాలతో ప్రజల్లో కూడా ఒక వైబ్ వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో కార్నివాల్ విజయవాడలో ఘనంగా నిర్వహించేలా ప్లాన్ చేశామని పేర్కొన్నారు. వేలాది మందితో జరిగే ఈ కార్నివాల్ అద్భుతంగా ఉండబోతుందని మురళీ కృష్ణ స్పష్టం చేశారు.

# ఢిల్లీ బాబా వాట్సాప్ చాట్‌లో షాకింగ్ విషయాలు



**ఢిల్లీ :** ఢిల్లీ బాబా చైతన్యానంద సరస్వతి కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఢిల్లీ వసంత్‌కుంజ్‌లో ఉన్న శ్రీ శారదా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ విద్యార్థినులను వేధించిన ఆరోపణలపై చైతన్యానందను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అయితే విచారణలో భాగంగా చైతన్యానంద వాట్సాప్ చాటింగ్‌ను పరిశీలించగా.. దిమ్మతిరిగే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. దుబాయ్ షేక్ శారీరక అవసరాలు తీర్చేందుకు తన ఆధీనంలోని విద్యాసంస్థకు చెందిన విద్యార్థినితో చైతన్యానంద మంతనాలు సాగించినట్లు తెలుస్తోంది.ఢిల్లీ బాబా చైతన్యానంద సరస్వతి కేసులో షాకింగ్ వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. విద్యార్థినులను లైంగికంగా వేధించిన సదరు బాబాను పోలీసులు అరెస్ట్ చేసి విచారణ చేస్తున్నారు. ఈ క్రమంలో అతడి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అందులో పలువురు యువతుల ఫొటోలతో పాటూ సిబ్బంది, విద్యార్థినులతో జరిపిన వాట్సాప్ చాట్ బయటపడింది. ఆ చాటింగ్‌లో చైతన్యానంద సరస్వతి.. దుబాయ్ షేక్‌కు శారీరక అవసరాలు తీర్చేందుకు తన ఆధీనంలోని విద్యాసంస్థకు చెం దిన విద్యార్థినితో మంతనాలు సాగించినట్లు తెలుస్తోంది. అందులో చాటింగ్ ఈ విధంగా ఉంది.

# రన్నింగ్ ఫ్లైట్‌లో బూతు దండకం



**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ నుంచి లక్నో కు బయలుదేరిన విమానం రన్నింగ్‌లో ఉంది. ఓ ప్రయాణికుడు ఫోన్‌లో ఓ మహిళను దూషిస్తూ బూతు దండకం చదువుతున్నాడు. దాంతో ఓ మహిళా ప్రయాణికురాలు అభ్యంతరం తెలిపింది. దాంతో అతడు ఆమెతో వాగ్వాదానికి దిగాడు. ఆ విమానంలోనే ఉన్న ఓ ఎమ్మెల్యే ఇది గమనించి సదరు వ్యక్తిని ప్రశ్నించాడు. దాంతో అతడు ఎమ్మెల్యేను సైతం నెట్టేసి దురుసుగా ప్రవర్తించాడు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు లక్నోలో పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు.వివరాల్లోకి వెళ్తే.. మంగళవారం ఎయిరిండియా విమానం %ూ×%-837 ఢిల్లీ నుంచి లక్నోకు బయలుదేరింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం అమేథీ లోక్‌సభ స్థానంలోని గౌరీగంజ్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే రాకేశ్ ప్రతాప్‌సింగ్ కూడా ఆ విమానంలో ఉన్నారు. విమానం టేకాఫ్ అయిన తర్వాత ఓ ప్రయాణికుడు ఫోన్‌లో గట్టిగా అరుస్తూ బూతులతో ఎవరో మహిళను దూషిస్తున్నాడుయితే అతడి వెనుకే ఉన్న ఓ మహిళా ప్రయాణికురాలు అభ్యంతరం తెలిపింది. చిన్నగా మాట్లాడాలని రిక్వెస్ట్ చేసింది. దాంతో సదరు ప్రయాణికుడు ఆగ్రహంతో ఊగిపోయాడు. మహిళా ప్రయాణికురాలితో వాగ్వాదానికి దిగాడు. ఇది గమనించిన ఎమ్మెల్యే అతడిని మందలించాడు. చిన్నగా మాట్లాడాలని సూచించాడు. ఎందుకు అరుస్తున్నావని ప్రశ్నించాడు.దాంతో అతడు ఎమ్మెల్యేపై కూడా తిరగబడ్డాడు. నీకేం సంబంధం అంటూ నెట్టేశాడు. అసభ్యపదజాలంతో దూషించాడు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు లక్నో పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. నిందితుడు ఫతేపూర్ జిల్లాకు చెందిన సమద్‌గా పోలీసులు గుర్తించారు.

# డిసెంబర్ 5-6 తేదీల్లో భారత్‌కు పుతిన్ ప్రధాని మోదీతో భేటీ



**ఢిల్లీ :** రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ () త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. గతేడాది మాస్కో పర్యటన సందర్భంగా భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ) ఆహ్వానం మేరకు.. పుతిన్ భారత పర్యటనకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన ఇండియా టూర్ తేదీలు ఖరారైనట్లు తెలుస్తోందిజాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ఇటీవలే రష్యాలో పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పుతిన్ భారత పర్యటన తేదీలు ఖరారు చేస్తున్నట్లు అప్పట్లో ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఈ ఏడాది డిసెంబర్ 5-6 తేదీల్లో పుతిన్ న్యూఢిల్లీలో పర్యటించనున్నట్లు తాజా సమాచారం. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై యుద్ధం అనంతరం ఆయన భారత్‌కు రావడం ఇదే తొలిసారి. ఈ పర్యటనలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో పుతిన్ భేటీ కానున్నారు. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా భారీగా టారిఫ్‌లు విధించిన విషయం తెలిసిందే. ఈ టారిఫ్‌లతో అమెరికా-భారత్ మధ్య దూరం పెరుగుతుండగా.. భారత్-రష్యా మధ్య బంధం మరింత బలపడుతోంది. ఈ క్రమంలో పుతిన్ భారత్ పర్యటన ఆసక్తికరంగా మారింది.

# డబ్బు, ఆహారం ఇస్తాం కోర్కెలు తీర్చండి



**గాజా:** గాజాలో ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం రెండేళ్లుగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ యుద్ధంలో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు నిరాశ్రయులయ్యారు. యుద్ధంతో తల్లడిల్లుతున్న గాజా లో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడ ఆకలి కేకలు రోజురోజుకూ మిన్నంటుతున్నాయి. సంపూర్ణంగా గాజా మొత్తం కరవు పరిస్థితి ఏర్పడింది. ఆహారం దొరక్క గాజా వాసులు ఆకలితో అల్లాడిపోతున్నారు. కొన్ని దేశాలు గాజాపై ఆహారం జార విడ ్న అది అందరికీ అంగట్లేదు. చాలా మంది ఆకలికి అలమటిస్తున్నారు. దీంతో కుటుంబం కడుపు నింపేందుకు మహిళలు తమ శరీరాలను తాకట్టుపెట్టాల్సిన దుస్థితి ఏర్పడింది.ఓ వైపు బాంబుల మోత.. మరోవైపు ఆకలి కేలకలు.. గాజాలో మరో చీకటి కోణం తాజాగా వెలుగులోకి వచ్చింది. యుద్ధం మాటున ఎన్నో ఆకృత్యాలు, అఘాయిత్యాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా మహిళలను ఆహారం కోసం ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఒకప్పుడు దర్జాగా బతికిన కుటుంబాలు సైతం ఆహారం కోసం రోడ్డుపై ఆర్తనాదాలు చేస్తున్నాయి. దీంతో ఐక్యరాజ్యసమితితోపాటూ పలు స్వచ్ఛంద సంస్థలు గాజాలో మానవతా సాయం అందిస్తున్నాయి. సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ పౌరులకు ఆహారం, దుస్తులు, మెడిసిన్స్ సరఫరా చేస్తున్నాయి. అయితే, మానవతా సాయం చేసేందుకు వచ్చిన కొందరు వేధింపులకు పాల్పడుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

# మీరే పీఎం అయితే ఒవైసీ ఆసక్తికర సమాధానం



**న్యూఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడి అనంతరం పాక్‌కు గట్టి సమాధానం చెప్పేందుకు వచ్చిన అవకాశాన్ని భారత ప్రభుత్వం జారవిడుచుకుందని ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. పాక్ ఉగ్రచర్యకు గట్టి ప్రతీకారం తీర్చుకోవాలనే సెంటిమెంట్ ప్రజల్లో బలంగా ఉందని, అయితే ఉగ్రదాడి అనంతరం చేపట్టిన మిలటరీ ఆపరేషన్‌ను ముగించడంతో మంచి అవకాశాన్ని కేంద్ర జారవిడుచుకుందని బుధవారంనాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ ఉన్నారు. ఈ క్రమంలో ఊహాజనిత ప్రశ్న ఒకటి ఒవైసీకి ఎదురైంది.మీరే ప్రధాని అయితే..మీరే ప్రధాని అయి ఉంటే పహల్గాం ఉగ్రదాడి అనంతరం ఎలాంటి చర్య తీసుకునేవారని మీడియా అడిగిన ప్రశ్నకు ఒవైసీ సూటిగా స్పందించారు. 'వాస్తవానికి అనుగుణంగానే నేను వ్యవహరిస్తాను. మా లక్ష్యం కేవలం అధికారంలో కూర్చోవడం, మంత్రులు కావడం కాదు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం గట్టి సమాధానం చెప్పే మంచి అవకాశాన్ని మనం జారవిడుచుకున్నామని ఒక భారతీయుడిగా నేను గట్టిగా చెప్పగలను' అని అన్నారు.ఎందుకు ఆపేశారు?ఆపరేషన్ ఎందుకు ఆపేశారని ప్రశ్నించినప్పుడు... 'ఎందుకు ఆపేశారో నిజంగా నాకు తెలియదు. యుద్ధం తరహా పరిస్థితి నెలకొంది. అకస్మాత్తుగా ఆపరేషన్ ఆపేశారు. నేను చాలా ఆశ్చర్యానికి గురయ్యాను. యావద్దేశం నిర్ణయాత్మక స్పందన తెలియజేసేందుకు రెడీగా ఉంది. పాకిస్థాన్‌కు గుణపాఠం నేర్పాలని కోరుకుంది. మళ్లీ అలాంటి అవకాశం రాదు. ప్రభుత్వం మంచి అవకాశాన్ని వదులుకుంది. ఇప్పుడు కేవలం పార్లమెంటులో కూర్చుని, పీఓకేను ఎలా తిరిగి రాబట్టుకోవాలనే దానిపై మాట్లాడుకోవాలి' అని ఒవైసీ అన్నారు.కాగా, పహల్గాం ఉగ్రదాడికి స్పందనగానే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని, తాత్కాలిక విరామం ఇచ్చినప్పటికీ ఆపరేషన్ సింధూర్ ఆగిపోయినట్టు కాదని, ఇది కొనసాగుతూనే ఉంటుందని ప్రభుత్వం ఇటీవల పలుమార్లు ప్రకటించించింది. 2025 ఏప్రిల్ 22న పహల్గాం దాడిలో 26 మంది టూరిస్టులను ఉగ్రవాదులు అమానుషంగా బలి తీసుకున్నారు. ఇందుకు ప్రతిగా 'ఆపరేషన్ సిందూర్'తో పాక్‌లోకి భారత బలగాలు దూసుకెళ్లి 9 ఉగ్రవాద స్థావరాలను నేలమట్టం చేశాయి. 100 మందికి పైగా ఉగ్రవాదులను మట్టుబెట్టాయి. డ్రోన్లు, క్షిపణులతో జమ్మూకశ్మీర్‌లోని జనవాసాలు లక్ష్యంగా పాక్ దాడులకు పాల్పడగా భారత్ దీటుగా స్పందించింది. దీంతో పాక్ చేతులెత్తేసింది. కాల్పుల విరమణ ప్రతిపాదనతో ముందుకు రావడంతో భారత్ అంగీకరించింది.

# హీరో విజయ్ సభకు అడిగిన దానికంటే అదనపు భద్రత

**- విద్యుత్ సరఫరా ఆపలేదు ఫ అనుమతికి మించి భారీగా జనం**
**- మీడియా సమావేశంలో ఉన్నతాధికారులు**




**చెన్నై:** కరూర్‌లో టీవీకే అధినేత విజయ్(ప్రచారం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సరైన భద్రత కల్పించలేదని, విద్యుత్ సరఫరాను నిలిపేశారని, ఉద్దేశపూర్వకంగా ప్రచారమార్గంలో అంబులెన్సులను నడిపారంటూ వస్తున్న విమర్శలకు ప్రభుత్వ ఉన్నతాధికారులు సమాధానం చెప్పారు. సచివాలయంలో మంగళవారం ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి అముద, ఆరోగ్యశాఖ కార్యదర్శి సెంథిల్‌కుమార్‌తో పాటు పోలీసు ఉన్నతాధికారులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సామాజిక మాధ్యమాల్లో రేగుతున్న ప్రతి సందేహానికి వారు వీడియో ఆధారంగా సమాధానాలిచ్చారు.అదనపు భద్రత ఏర్పాటు చేశాంటీవీకే నిర్వాహకులు విజయ్ ప్రచారానికి 10 వేల మంది వస్తారని పోలీసులకు చెప్పి అనుమతి పొందారని, అయితే గతంలో ఆయన సభలకు వచ్చిన జనాన్ని బట్టి తాము 20 వేల మంది వస్తారని ఊహించి పోలీసు భద్రత కల్పించామని పేర్కొన్నారు. సాధారణంగా 50 మందికి ఒక పోలీసు చొప్పున ఏర్పాటు చేస్తామని, కానీ కరూర్‌లో 20 మందికి ఒక పోలీసు చొప్పున నియమించామన్నారు. ఆ సభకు సుమారు 27,000 మంది హాజరయ్యారన్నారు. పోలీసులు లేకపోతే తాను ఇక్కడకు రాలేనని సాక్షాత్తు విజయే ఆ రోజు సభలో ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు.పార్టీ అధ్యక్షుడి వెంట వచ్చిన కార్యకర్తలు, అప్పటికే సభ జరిగే ప్రాంతంలో వున్న అధిక ప్రజల కారణంగా రద్దీ ఏర్పడిందని వివరించారు. విజయ్ వాహనానికి దారిచ్చే సమయంలో రద్దీ మరింత అధికమైందన్నారు. విజయ్ ప్రచార వాహనాన్ని ఆపాలని అక్కడున్న పోలీసు అధికారులు కోరారని, అందుకు అంగీక రించలేదన్నారు. ప్రచారంలో విజయ్ మాట్లాడుతున్న సమ యంలో కరెంటు ఆపలేదన్నారు. జనరేటర్ రూమ్‌లోకి పెద్దసం ఖ్యలో ప్రజలు చొరబడడంతో ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ఆ ప్రాంతంలో మాత్రమే విద్యుత్ సరఫరా నిలిపివేశామన్నారు. ప్రజలు ఉదయం నుంచే అక్కడ వేచి ఉన్నారని, వారికి కనీసం మంచి నీరు కూడా అందలేదని వివరించారు.కరూర్ ప్రభుత్వాసుపత్రి లో 28 మృతదేహాలు ఉంచేందుకే అవకాశం ఉందని ఆరోగ్యశాఖ కార్యదర్శి తెలిపారు. స్థలాభావం కారణంగా, త్వరత్వరగా మృతదేహాలు అప్పగించాలని భావించి రాత్రి సమయంలో పోస్టుమార్టం నిర్వహించామని, బంధువులు కోరిక మేరకే మృతదేహాలను వెంటనే అప్పగించామని వారు స్పష్టం చేశారు.అంబులెన్స్‌లు టీవీకే ఏర్పాటు చేసినవే..కరూర్ ఘటన జరిగిన కొద్ది సేపటికే అన్ని అంబులెన్స్‌లు ఎలా వచ్చాయనే అనుమానాలకు కూడా అధికారులు సమాధానం ఇచ్చారు. "కరూర్ సభకు టీవీకే వారే 5 అంబులెన్స్ లు ఏర్పాటుచేశారు. విజయ్ వచ్చిన తర్వాత మరో రెండు అంబులెన్స్‌లు వచ్చాయి. ప్రభుత్వానికి చెందిన ఆరు అంబులెన్స్‌లు వివిధ ప్రాంతాల్లో ఉంచాం. ప్రమాదం జరిగిందనే సమాచారం అందగానే వాటిని కూడా అక్కడకు పంపించాం. ప్రభుత్వ అంబులెన్స్‌ల కన్నా టీవీకే సిద్ధం చేసిన అంబులెన్స్‌లే ఘటనా స్థలికి ముందుగా వెళ్లా యి. తొలి పిలుపు 7.15 గంటలకు వచ్చిన నేపథ్యంలో, రెండో పిలుపుతో 7.23 గంటలకు అంబులెన్స్‌లు పంపాం. రాత్రి 7.45 నుంచి 9.45 గంటల వరకు వరుసగా అంబులెన్స్‌ల ద్వారా బాధితులను తరలిస్తూనే వున్నాం" అని వివరించారు.

# రగులుతున్న కరూర్ విమర్శలు, ప్రతివిమర్శలు



**కరూర్ :** ఇటీవల 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) అధినేత విజయ్ కరూర్(పర్యటన సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 41 మంది మృతి చెందగా, పలువురు గాయపడిన వ్యవహారం రాష్ట్రంలో ఇంకా నిప్పు రాజేస్తూనే వుంది. ఈ దుర్ఘటన ద్వారా లబ్ధి పొందేందుకు అన్ని పార్టీలు వ్యూహ, ప్రతివ్యూహాలు పన్నుతుండడంతో మరిన్ని కొత్త వివాదాలకు కారణమవుతోంది. ప్రభుత్వ నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణమని టీవీకే ఆరోపిస్తుండగా, ఆ పార్టీ ఉద్దేశపూర్వక ఆలస్యమే అసలు కారణమని అధికార పార్టీ ఆరోపిస్తుంది. దీంతో విమర్శలు, ప్రతివిమర్శలు, ఘటనకు కారణమైన వారుగా భావిస్తున్న వ్యక్తుల అరెస్టులు, దీనిపై ఆగ్రహావేశాలతో యావత్ రాష్ట్రం ఒకరకమైన ఉక్కపోతకు గురవుతోంది. మరోవైపు ఈ ఘటనపై నిజానిజాలు తెలుసుకునేందుకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఏర్పాటు చేసిన ఎనిమిదిమంది ఎంపీల బృందం మంగళవారం కరూర్ వెళ్లి క్షతగాత్రులను పరామర్శించి, మృతుల కుటుంబాలను ఓదార్చింది. ఈ మొత్తం వ్యవహారంలో ఎప్పుడు ఏ కొత్త విషయం వెలుగులోకి వస్తుందోన్న ఉత్కంఠ ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.టీవీకే నాయకులకు 14వ తేది వరకు రిమాండ్‌కరూర్ విషాద ఘటనకు సంబంధించి పోలీసులు అరెస్ట్ చేసిన టీవీకే కరూర్ పశ్చిమ జిల్లా కార్యదర్శి మదియళగన్, పౌన్‌రాజ్‌లకు 15 రోజుల పాటు రిమాండ్ విధిస్తూ కరూరు కోర్టు ఉత్తర్వులు జారీచేసింది. ఈ వ్యవహారంలో ఏ పత్రాలనూ అంగీకరించలేమని, తన మనస్సాక్షి ఆధారంగా ఉత్తర్వులు జారీచేస్తున్నట్లు ఈ సందర్భంగా న్యాయమూర్తి వ్యాఖ్యానించారుముందస్తు బెయిలుకు బుస్సీ ఆనంద్, నిర్మల్ కుమార్‌కరూర్ ఘటనలో ముందస్తు బెయిలు కోరుతూ టీవీకే ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నిర్మల్‌కుమార్ మద్రాసు హైకోర్టులో మంగళవారం పిటిషన్లు దాఖలుచేశారు. కరూర్ సభలో జరిగిన తొక్కిసలాట ఘటనకూ, తమకు ఎలాంటి సంబంధం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. అంతేగాక పోలీసుశాఖ తమ బాధ్యతలను పూర్తిగా విస్మరించిందని, ప్రభుత్వ యంత్రాంగం తప్పులు దాచిపెట్టి, తమపై కేసు నమోదుచేసిందని ఆరోపించారు.కరూర్ దుర్ఘటనకు దారితీసిన పరిస్థితులు తెలుసుకునేందుకు ఎంపీ హేమమాలిని నేతృత్వంలో 8 మంది ఎంపీల బృందం మంగళవారం ఉదయం ఢిల్లీ నుంచి కోయంబత్తూరు చేరుకుని, అక్కడి నుంచి కారులో ఘటనా స్థలికి బయలుదేరింది. మార్గమధ్యంలో ఎంపీల కార్లు ఒకదానివెంట మరొకటి వెళ్తూ ఢీకొన్నాయి. ఈ ఘటనలో హేమమాలిని ప్రయాణిస్తున్న కారు ముందు భాగం దెబ్బతింది. అయితే అదృష్టవశాత్తు ఎవ్వరికీ ఎలాంటి గాయాలు కాలేదని పోలీసులు తెలిపారు.కరూర్ ఘటనపై సామాజిక మాధ్యమాల్లో అసత్య కథనాలు పోస్ట్ చేశారంటూ 25 మందిపై చెన్నై సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదుచేశారు. వారిలో పెరుంబాక్కంకు చెందిన బీజేపీ రాష్ట్ర కార్యదర్శి సహాయం (38), టీవీకే సభ్యుడు మాంగాడుకు చెందిన శివనేశ్వరన్ (36), టీవీకే నాయకుడు ఆవడికి చెందిన శరత్‌కుమార్ (32)లను పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి, మిగిలిన 22 మంది కోసం గాలిస్తున్నారు. అరెస్ట్ చేసిన ముగ్గురిని చెన్నై కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి వారికి 15 రోజుల రిమాండ్ విధించడంతో వారిని చెంగల్పట్టు జైలుకు తరలించారు.విజయ్ పర్యటన కోసం స్థలాలను ఎంపిక చేయాలంటూ పోలీసులకు వినతి పత్రాలను ఇవ్వడాన్ని వాయిదా వేసుకోవాలని టీవీకే నేతలకు విజ్ఞప్తి చేసింది. నిజానికి విజయ్ తదుపరి ప్రచారం ఈ నెల 4న వేలూరు, రాణీపేట జిల్లాల్లో జరగాల్సివుంది. ఇందుకోసం ఆయా జిల్లాల నేతలు పోలీసుల అనుమతి కోరుతూ లేఖలు ఇవ్వాల్సివుంది. అయితే ఆ వ్యవహారాన్ని తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని టీవీకే సూచించింది.'విప్లవం సృష్టించాలంటూ' సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన టీవీకే నిర్వాహకుడు ఆదవ్ అర్జునన్‌పై పోలీసులు కేసు నమోదుచేశారు. కరూరు విషాదం జరిగిన మూడు రోజుల తర్వాత ఆదవ్ అర్జున తన ఎక్స్ పేజీలో.... 'రోడ్డు మీద నడుచుకుంటూ వెళ్తుంటే కొడతారు... సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తేనే అరెస్ట్ చేస్తారు. పోలీసులు పాలక వర్గానికి సేవకులుగా మారితే, వారిని సరిచేసే మార్గం యువత విప్లవం ద్వారానే సాధ్యం. ప్రస్తుత యువత కలిసి అధికారులకు వ్యతిరేకంగా విప్లవం సృష్టించి చూపాలి.

# 20ఏళ్లుగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయని సీఎం నీతీశ




**బిహార్:** బిహార్ సీఎంగా 2005 నుంచి జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ కొనసాగుతున్నారు. 2014-15 మధ్య కొన్ని నెలలు మినహా మిగతా 20 ఏళ్ల బిహార్ ముఖ్యమంత్రి పీఠంపై ఆయనే కూర్చున్నారు. కానీ ఆయన రెండు దశాబ్దాల కాలంలో ఒక్క ఎన్నికలోనూ పోటీ చేయలేదు. ఎమ్మెల్సీగా ఎన్నికై సీఎం పీఠాన్ని అధిరోహిస్తున్నారు. మరికొద్ది నెలల్లో బిహార్?లో శాసనసభ ఎన్నికలు జరగనున్నాయి. ఈ సారి కూడా నీతీశ్ పోటీ చేసే అవకాశం లేదు. దీంతో సీఎం నీతీశ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి భయపడుతున్నారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అలాగే ముఖ్యమంత్రి పదవి చేపట్టబోయే వ్యక్తిని ప్రజలు ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని రాజకీయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ క్రమంలో నీతీశ్ అసెంబ్లీ ఎన్నికల బరిలో ఎందుకు దిగడం లేదుతన రాజకీయ జీవితంలో ఎప్పుడైనా ఎమ్మెల్యేగా గెలిచారా భయపడుతున్నారాతొలిసారే ఎదురుదెబ్బలోక్ నాయక్ జయప్రకాశ్ నారాయణ్ చేపట్టిన ఉద్యమం ద్వారా విద్యార్థి రాజకీయాల్లోకి ప్రవేశించారు నీతీశ్ కుమార్. పట్నా ఇంజనీరింగ్ కళాశాల నుంచి ఇంజినీరింగ్ డిగ్రీని పొందారు. ఆ తర్వాత విద్యుత్ శాఖలో కొంతకాలం పనిచేశారు. ఆపై ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన మొదట 1977లో జనతా పార్టీ టికెట్?పై హర్నాట్ నియోజకవర్గం నుంచి పోటీ చేయగా ఓడిపోయారు. 1980లో అదే స్థానంలో పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 1985లో లోక్?దళ్ టికెట్?పై పోటీ చేసి తొలిసారి జయకేతనం ఎగురవేశారు. 1985 తర్వాత ఆయన ఎప్పుడూ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. అయితే, లోక్?సభ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. ఈ క్రమంలో కేంద్ర మంత్రి కూడా అయ్యారు. లోక్ సభ ఎన్నికల్లో జయకేతనంనీతీశ్ కుమార్ తొలిసారి 1989 సార్వత్రిక ఎన్నికల్లో బార్?లోక్ సభ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. ఆ తరువాత 1991, 1996, 1998, 1999లో అదే స్థానం నుంచి జయకేతనం ఎగురవేశారు. 2004లో ఆయన బార్, నలంద అనే రెండు లోక్ సభ స్థానాల్లో పోటీ చేశారు. బార్?లో ఓడిపోగా, నలందలో గెలిచారు. 2004 తర్వాత నీతీశ్ లోక్?సభ లేదా అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేయలేదు. మొత్తం తొమ్మిది ఎన్నికల్లో పోటీ చేసిన నీతీశ్ ఆరింట్లో గెలిచి, మూడింట్లో ఓటమి చవిచూశారు. మూడుసార్లు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఒకసారి విజయం సాధించారు. ఆరు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతిసారి గెలిచారు. 2004లో రెండు సీట్లలో పోటీ ఒక చోట ఓడిపోయారు. ప్రజాస్వామ్యంలో పార్లమెంటు ఉభయ సభలు ముఖ్యమైనవని రాజకీయ నిపుణుడు అరుణ్ పాండే తెలిపారు. ముఖ్యమంత్రి ప్రజల నుంచి ఎన్నికైతే మంచిదని అభిప్రాయపడ్డారు. కానీ ఇప్పుడు ఒక సంప్రదాయం స్థిరపడిపోయిందన్నారు. బీజేపీ నేత సుశీల్ కుమార్ మోదీ చాలా కాలం బిహార్ ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారని, కానీ ఆయన ఎప్పుడూ శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయలేదన్నారు. శాసనమండలి సభ్యుడిగా ఉండి డిప్యూటీ సీఎంగా కొనసాగారని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ పదేళ్లు ప్రధానమంత్రిగా పనిచేశారని, ఆయన కూడా నేరుగా ఎన్నికల్లో పోటీ చేయకుండా రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారని గుర్తు చేశారు.'ఆయన పేరు మీదే అనేక మంది అభ్యర్థులు గెలుపు, కానీ''ప్రస్తుతం, నీతీశ్ కుమార్?తో పాటు బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి కూడా శాసన మండలి సభ్యుడు. అనేక మంది ప్రముఖ నాయకులు ఎన్నికలలో పోటీకి దూరంగా ఉన్నారు. ఎందుకంటే వారి ఎన్నిక చాలా కష్టమవుతోంది. నీతీశ్ కుమార్ దీనిని అర్థం చేసుకుని ఎమ్మెల్సీగా ఎన్నికై సీఎం అవుతున్నారు. అనేక అసెంబ్లీ నియోజకవర్గాలలో జేడీయూ అభ్యర్థులు నీతీశ్ కుమార్ పేరు మీదనే ఎన్నికలలో గెలుస్తారు." అని రాజకీయ నిపుణుడు అరుణ్ పాండే తెలిపారు.ముఖ్యమంత్రి ప్రజల ప్రతినిధిగా ఉండాలని, కానీ నీతీశ్ కుమార్ శాసన మండలి ద్వారా సీఎం అవుతున్నారని రాజకీయ నిపుణుడు ప్రవీణ్ బాగి తెలిపారు. నీతీశ్ కుమార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోతానని భయపడుతున్నారని ప్రవీణ్ బాగి ఆరోపించారు. 1977లో జనతా పార్టీ వేవ్ ఉన్న సమయంలో కూడా నీతీశ్ తన సొంత జిల్లాలో ఓడిపోయారని గుర్తు చేశారు. 1980 అసెంబ్లీ ఎన్నికల్లో కూడా నీతీశ్ ఓటమిపాలయ్యారని చెప్పారు. 1985లో ఆయన గెలిచినా, మొదటి రెండు ఎన్నికల్లో ఓడిపోవడం వల్ల ఆ భయం ఇంకా నీతీశ్ లో కొనసాగుతోందన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పదిరోజుల వైభవం.. దసరా వైశిష్ట్యం !

హిందువులు జరుపుకునే పండగలలో దసరా పండగకు విశిష్ట స్థానం ఉంది. విజయదశమి రోజున చరిత్ర ప్రకారం రాముడు రావణుని పై గెలిచిన సందర్భమే కాక పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజు. ఈ సందర్భమున రావణవధ, జమ్మి ఆకుల పూజా చేయటం ఆనవాయితీగా వస్తోంది. జగన్మాత అయిన దుర్గాదేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండగ జరుపుకున్నారు. అదే విజయదశమి. అందుకే దసరా హిందువులకు ముఖ్యమైన పండుగ. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు పదవరోజు విజయదశమి కలసి దసరా అంటారు. ఇది ముఖ్యముగా శక్తి ఆరాధనకు ప్రాధాన్యత ఇచ్చే పండుగ. ఈ పండుగను నవరాత్రి, శరన్నవరాత్రి అని అంటారు. శరదృతువు ఆరంభంలో వచ్చే పండుగ కనుక ఈ పేరు వచ్చింది. కొందరు ఈ పండుగకు మొదటి మూడు రోజులు పార్వతిదేవికి, తరువాతి మూడు రోజుల లక్ష్మి దేవికి, తరువాత మూడురోజులు సరస్వతి దేవికి పూజలు నిర్వహిస్తారు. ముఖ్యముగా శాక్తేయులు దీనిని ఆచరిస్తారు. ఆశ్వయుజ మాసం శుక్లపక్షంలో మొదటి తొమ్మిది రోజులను దసరా నవరాత్రులు, దేవీ నవరాత్రులు లేక శరన్నవరాత్రులు అని అంటారు. ఈ దసరా ఉత్సవాన్ని నవరాత్రులుగా తొమ్మిది రోజులు పాటు జరుపు కుని.. 10వ రోజున దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు. ఈ తొమ్మిది రోజులు శక్తిస్వరూపిణి అయిన దుర్గాదేవి అవతారాలను అంటే నవదుర్గలను అత్యంత భక్తీ శ్రద్దలతో పూజిస్తారు. ఈ దేవీ నవరాత్రులలో చివరి మూడు రోజులు, దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమిగా జరుపుకుంటూ విద్యార్థులు పుస్తకాలూ, పెన్నులను పూజిస్తే, శ్రామికులు తమ పనిముట్లను పూజిస్తారు. ఇక క్షత్రియులు ఆయుధ పూజ చేసి.. అమ్మవారి కృపకు




పాత్రులవుతారు. దుర్గాదేవి మహిషాసురమర్దనిగా అవతరించి రాక్షసుని మీదకు దండెత్తి విజయం సాధించింది. అంతేకాదు రాముడు రావణ సంహారం చేసింది దసరనే.. కనుక పూర్వం రాజులు తమ దండయాత్రకు దసరా పండగనే శుభ ముహూర్తంగా ఎంచుకునే వారని తెలుస్తోంది. దేవీ పూజ ప్రాధాన్యత ఈశాన్య భారతదేశం లో హెచ్చుగా ఉంటుంది. దైత్యవంశానికి ఆశాదీపంలా జన్మించిన 'మహిషాసురుడు' తన ఆంతరంగిక మిత్రులతో, సచివులతో సమాలోచన చేసి, మరణంలేని జీవనం కోసం మేరుపర్వతశిఖరం చేరి బ్రహ్మ దేవుని గూర్చి ఘోరతపస్సు ప్రారంభించాడు. కాలం కదలికలో అనేక వేల సంవత్సరాలు కదిలి వెళ్లి పోయాయి. మహిషాసురుని అచంచల తపస్సుకు సంతసించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై, మహిషాసురా ఇంక తపస్సు చాలించి ఏ వరం కావాలో కోరుకో' అన్నాడు.'పితామహా.,నేను అమరుణ్ణి కావాలి. నాకు మరణం లేని జీవితాన్ని ప్రసాదించు' అని కోరాడు మహిషాసురుడు. అప్పుడు బ్రహ్మదేవుడు 'మహిషాసురా.. పుట్టిన ప్రాణి గిట్టక తప్పదు.., గిట్టిన ప్రాణి మరల పుట్టక తప్పదు. జననమరణాలు సకలప్రాణికోటికి సహజ ధర్మాలు. మహాసముద్రాలకూ, మహాపర్వతాలకూ కూడా ఏదో ఒక సమయంలో వినాశం తప్పదు. ప్రకృతివిరుద్ధమైన నీ కోరిక తీర్చుట అసంభవం. కనుక,నీ మరణానికి మృత్యువుకు ఒక మార్గం విడిచిపెట్టి, మరే వరమైనా కోరుకో' అన్నాడు. అప్పుడు మహిషా సురుడు 'విధాతా..అల్పమైన కోరికలకు ఈ మహిషాసురుడు ఆశపడడు. సరే.. ఆడది నా దృష్టిలో అబల..ఆమెవల్ల నాకే ప్రమాదమూ రాదు. కనుక,పురుషుడి చేతిలో నాకు మరణం రాకుండా వరం అనుగ్రహించు' అని కోరాడు. బ్రహ్మదేవుడు ఆ వరాన్ని మహిషాసురునికి అనుగ్రహించి అంతర్ధాన మయ్యాడు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితు డైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధము చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహమును వాహనంగాను ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన పోరు సల్పింది. మహిషా సురుని తరఫున పోరు సల్పుతున్న ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురునితో అమ్మ తలపడినది. ఈ యుద్ధములో ఆదేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడింది. దేవితో తలపడిన అసురుడు మహిషి రూపము, సింహరూపము, మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషిరూపములో దేవిచేతిలో హతుడైనాడు.ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన దినము కాబట్టి మహిషాసుర మర్ధనిని కొలిచే దసరా పర్వదినంగా ప్రజలచే కొనియాడబడింది. ఉత్తర భారతంలో దసరాను రావణ దహనంగా నిర్వహిస్తారు. దక్షిణాన శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపుగా నిర్వహిస్తారు. ఇలా ఒక్కోచోట ఒక్కో విధంగా అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. ఎలా పూజించినా అమ్మవారితో పాటు, ప్రకృతిని ఆరాధించడం శరన్నవరాత్రులు, దసరా విష్టతగా

# వైభవంగా బతుకమ్మ వేడుకల ముగింపు



## జిల్లాలో ఉత్సాహంగా సాగిన పూలపండగ

## ఆడిపాడిన ఆడపడచులు..యువత కేరింతలు

**హైదరాబాద్,అక్టోబర్1:** తొమ్మది రోజుల పాటు సందడి చేసిన బతుకమ్మ సంబరాలు ముగిసాయి. కొన్నిచోట్ల పదిరోజులు ఆడిపాడారు. హైదరాద్ ట్యాంక్‌బండ్‌పై పదిరోజుల నాడు సద్దుల బతుకమ్మ నిర్వహించారు. పెద్ద ఎత్తున నిర్వహించిన వేడుకల్లో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఊపల్లి కృష్ణారావు, కొండాసురేఖ, పలువురు ప్రముఖ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. సరూర్‌నగర్‌లో నిర్వహించిన బతుకమ్మ గిన్నీస్ బుక్‌లో చోటు సాధించింది. వచ్చే యేడాది మళ్లీ రావమ్మా అంటూ ఆడపడచులు బతుకమ్మకు వీడ్కోలు పలికారు. బుధవారం సద్దుల బతుకమ్మతో ఊరూవాడ సందడిగా కొనసాగింది. ఆడపడుచుల వీడ్కోలుతో బతుకమ్మ సాగిపోయింది. తెలంగాణలో ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు పూల జాతరతో జరుపుకున్న బతుకమ్మ పండుగ సద్దుల బతుకమ్మతో ఘనంగా ముగిసింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా పల్లె, పట్నం, ఊరూ, వాడా, తంగేడు, గునుగు పువ్వుల వనాలయ్యాయి. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. మొత్తంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబురంగా ముగిసింది. తెలంగాణ ఇంట ఆడబిడ్డలు తొమ్మిది రోజులపాటు రకరకాలపూలతో ఆనందంగా జరుపుకొన్నారు. చిన్నా, పెద్దా తేడాలేకుండా ఆడబిడ్డలు రామ రామ రామ ఉయ్యాలో.. తొమ్మిది రోజులు ఉయ్యాలో.. అంటూ ఆడిపాడారు. తెలంగాణ బిడ్డలకు దీవెనలు ఇస్తూ బతుకమ్మ.. గంగమ్మ ఒడికి చేరింది. వర్షాలతో చెరువులు, కుంటలు కళకళలాడడంతో బతుకమ్మలకు కలసివచ్చింది. పూల సింగిడి సందడి చేసింది.. సద్దుల సంబురం కనులవిందు చేసింది.. ఆడపడుచుల ఆనందం ఆకాశాన్నంటింది.. తొమ్మిదిరోజుల పాటు సంబురంగా జరుపుకున్న బతుకమ్మ వేడుకలను ఆడపడుచులు సంబురంగా జరుపుకున్నారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలైన బతుకమ్మ సంబురాలు తొమ్మిది రోజుల పాటు అంగరంగవైభవంగా జరిగాయి. ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున బతుకమ్మ వేడుకల్లో పాల్గొని చివరిరోజు ట్యాంక్‌బండ్‌తో సహా, జిల్లాల్లో భారీ బతుకమ్మతో వేడుకలు నిర్వహించుకోగా సద్దుల బతుకమ్మను జిల్లా మహిళా మణులు భారీ బతుకమ్మలతో ఆడిపాడారు. అన్ని గ్రామాల్లో పూలపండగతో మహిళలు సందడి చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆడపడుచులు పెద్ద ఎత్తున బతుకమ్మ కార్యక్రమాల్లో పాల్గొని ఉత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చివరి రోజు ప్రతీ ఇంటా బతుకమ్మను పేర్చి ఇళ్లవాకిళ్ల ఎదుట బతుకమ్మ పాటలతో ఆడిపాడి చివరికి బతుకమ్మ ఘాట్‌ల వద్ద కూడా చిందేశారు. బతుకమ్మ ఉత్సవంలో చివరిరోజు జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు పాల్గొని సందడి చేశారు. ఆడపడుచులతో ఆడిపాడి సంబురంలో పాల్గొన్నారు. గల్లీల నుంచి పట్నం వరకు చిన్నారుల నుంచి పెద్దల వరకు బతుకమ్మ ఉత్సవాలను కనుల పండువగా జరుపుకున్నారు. రోజుకొక శాఖ ఉద్యోగులు కార్యాలయాల్లో బతుకమ్మలు పేర్చి డీజే పాటలతో సందడి చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ విద్యుత్ దీపకాంతుల్లో వెలిగిపోయింది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన బతుకమ్మ ఉత్సవాలు ట్యాంక్‌బండ్ వద్ద సంబరంగా సాగాయి. సాంస్కృతిక కళారూపాలతో, పెద్దఎత్తున దప్పు చప్పుళు ,, కళాకారుల నృత్యాలతో ట్యాంక్‌బండ్‌వరకు ఊరేగింపు కళాత్మకంగా సాగింది. రాత్రి పొద్దుపోయేవరకు ట్యాంక్‌బండ్‌పై ఆడబిడ్డలు బతుకమ్మ ఆడారు. వరంగల్ నగరంలో సద్దుల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. వేల మంది మహిళలు హన్మకొండలోని పద్మాక్షి గుండం, వరంగల్‌లోని రంగసముద్రం వంటి ప్రాంతాల్లో ఆడిపాడారు. కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, కామారెడ్డి, యాదాద్రి భువనగిరి, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నల్లగొండ, ఖమ్మం, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, జనగామ, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో సద్దుల పండుగ ఉత్సాహంగా సాగింది. పలు ప్రాంతాల్లో ఉత్తమ పాట, ఆటలకు బహుమతులు ప్రకటించడంతో ఆడిపాడేందుకు యువతులు పోటీపడ్డారు. సిద్దిపేటలో పెద్ద ఎత్తున కోమటి చెరువు వద్ద ఆడిపాడారు. ప్రభుత్వం బతుకమ్మ ఉత్సవాన్ని అధికారికంగా నిర్వహించడంతో ప్రభుత్వ శాఖల అధికారులు అన్ని కార్యాలయాల్లో బతుకమ్మ

# ఆదిపరాశక్తి రూపమే అమ్మవారు



## నేటితో ముగియనున్న శరన్నవరాత్రులు

**విజయవాడ,అక్టోబర్1:** అణువుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆదిపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మల రూపంలో సమస్త మానవాళిని పులకింప జేయడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శు భవేళయే దసరా శరన్నవరాత్రులు. సృష్టి ఆరంభంలో ఒక్క దేవి మాత్రమే ఉందని, ఆమెయే ఈ బ్రహ్మాండాలన్నింటినీ సృష్టించిందని బహ్వృచోపనిషత్‌లోనూ కనిపిస్తుంది. ఆమె నుండే త్రిమూర్తులు, సర్వమూ ఉద్భవించినట్టు కూడా అందులో ఉంది. ఎప్పుడైతే భూమిమీద దానవత్వం పెరుగుతుందో అప్పుడు తాను అవతరించి దుష్టశిక్షణ జరుపుతానని జగజ్జనని అన్నట్టు దేవీసప్తశక్తి పేర్కొంటున్నది. జగత్తులన్నింటికీ మూలమైన



భగవంతుణ్ని సైతం సృష్టించింది భగవతి అయిన ఈ పరాశక్తియే. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ కోట్లాది మందితో ఆరాధనలు అందుకొనే దైవం ఒక స్త్రీమూర్తి కావడం విశేషం. ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్ఠమని చెప్పాలి. అమ్మవారిని రోజూ నిష్టగా పలు రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరాధించడం ఈ పండగ ప్రత్యేకత. వర్షఋతువు తర్వాత వచ్చే శరదృతువు అంటేనే వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుంది. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆదిపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుంది. ఈ శక్తి కూడా అనేక రూపాలలో కనిపిస్తున్నది. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉంది. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి. త్రిమూర్తులను, త్రిమాతలను, ఇంకా మొత్తంగా దేవతల గణాన్నందరినీ సృష్టించింది ఆదిపరాశక్తియే. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆమెనే యావత్ సృష్టికి కర్త కర్మ క్రియ. కాబట్టి, సర్వశక్తులకూ కేంద్రస్థానం ఈ మహాశక్తి. సృష్టికర్త, సంరక్షకురాలు, దుష్ట వినాశనకారి సర్వం ఆమెనే అని దేవీ భాగవత పురాణం పేర్కొన్నది. ఏడు సింహాలతో కూడిన రత్నాల సింహాసనంపైన ఆదిశక్తి కూర్చుని ఉండడాన్ని త్రిమూర్తులు చూసినట్లు అందులో ఉందని వేదపండితులు చెప్తారు. ఆదిబీజమే (ఆదిపరాశక్తి) తనంతట తాను పురుషుడుగా, ప్రకృతి (స్త్రీ)గా విభజితమైనట్లు అష్టాదశ పురాణాలలో ప్రధానమైన బ్రహ్మ పురాణం తెలిపింది. దేవీ భాగవతం ప్రకారం శక్తిలోని శకు ఐశ్వర్యమని, శక్తికి పరాక్రమమని అర్థం చెప్పారు.

www.news9-india.com
news9.india News9India_ news9telugudaily
న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 02 అక్టోబర్ 2025


# సిర్పూర్ (టి )నుండి ఎన్నికల పోటీలో జడ్పీటీసీగా కే.కిషోర్ యువ న్యాయవాది

**జాతీయ పార్టీ అంబేద్కర్ రైట్ పార్టీ అఫ్ ఇండియా తరుపున**

సిర్పూర్ (టి):అక్టోబర్ 01
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం సిర్పూర్ (టి )లో పత్రిక సమావేశం,కే, కిషోర్ యువ న్యాయవాది నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్థానికసంస్థల ఎన్నికల్లో సిర్పూర్ టి జడ్పీటీసీగా పోటీలో (బరిలో)ఉంటానని యువ న్యాయవాది కే కిషోర్ తెలిపారు. స్థానిక పేద వర్గ ప్రజల సమస్యల పరిస్కారం కొరకు తోడ్పాడు తానని, నియోజకవర్గం లోని సమస్యలు క్షేత్ర స్థాయిలో తెలుసని, సిర్పూర్ టి ప్రజలు అవకాశం ఇస్తే సమస్యల పరిస్కారం కోసం ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. 2018లో సిర్పూర్ నియోజకవర్గం శాసన సభ్యుల ఎన్నికల్లో అంబేద్కర్ రైట్ పార్టీ అఫ్ ఇండియా తరుపున పోటీ చేశానని తెలిపారు. నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పూర్తి



అవగాహన ఉందని, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల మారుమూల ప్రాంతాల సమస్యలు అభివృద్ధి చెందకుండా రోడ్లు, విద్య, వైద్యం, పోడు భూముల సమస్యలు ఉన్నాయని ప్రజా ప్రతినిధులకు, నాయకులకు,ప్రజలు సమస్యలు చెప్పిన పట్టించుకోవడం లేదని సమస్యలవల్ల సతమతమౌ తున్నారని అన్నారు. నియోజకవర్గం ప్రజల సమస్యల పట్ల అభివృద్ధికోసం తన వంతు పూర్తి కృషి చేస్తానని అన్నారు. మోసపూరిత పార్టీల నాయకులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారికి అంబేద్కర్ ఇచ్చిన ఆయుధం ఓటు హక్కు.ఆ ఓటు అనే వజ్రయుధం తో తగిన బుద్ది చెప్పాలని తెలిపారు.ప్రజలు స్థానికంగా ఉండే విద్యావంతులకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల మనిషిగా సేవా చేస్తానని అన్నారు. జాతీయ స్థాయి పార్టీతరుపున సిర్పూర్ టి జడ్పీటీసీ గా పోటీ చేస్తానని తెలిపారు

# దేశానికి సేవ చేయడంలో బక్కమంతులగూడెం గ్రామం ముందంజ

**- యువత సోషల్ మీడియాలో కాకుండా గ్రంథాలయం లో తమ సమయాన్ని కేటాయించాలి**
**- గ్రామంలో యువత ఉద్యోగ సాధనలో ముందంజలో వుండాలి**
**- పడిగపాటి నాగిరెడ్డి, వల్లభుదాసు కొండలు ఆర్మీ రిటైర్డ్ ఉద్యోగులు**

మఠంపల్లి : అక్టోబర్ 01,
సూర్యాపేట జిల్లా, మఠంపల్లి మండలం, బక్కమంతలగూడెం గ్రామంలో ఆర్మీలో పదవీ విరమణ పొందిన పడిగపాటి నాగిరెడ్డి,వల్లభదాసు కొండలను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. పడిగపాటి పిచ్చిరెడ్డి దంపతుల రెండవ కుమారుడు. యుద్ధంలో మరణించిన చిదేళ్ళ గ్రామానికి చెందిన గోపయ్య చారిని ఆదర్శంగా తీసుకొని 1998 – 99 లో ఆర్మీలో చేరినాడు. దేశ సేవలో అనేకమైనటువంటి సమస్యలను ఎదుర్కొని నిలబడినాడు. దేశసేవ చేయటంలో పగిడిపాటి నాగిరెడ్డి పాత్ర మరువలేనిది. ఇదే గ్రామానికి చెందిన వల్లభుదాసు వెంకటయ్య లక్ష్మమ్మల కుమారుడు కొండలు దేశానికి సేవ చేయడానికి ఆర్మీలో చేరి తన దేశభక్తిని చాటుకున్నాడు. గ్రామానికి ఆదర్శప్రాయ వ్యక్తులు గా నిలబడినారు.ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామానికి నాగిరెడ్డి మరియు





కొండలు ఆదర్శంగా నిలబడ్డారని, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ప్రభుత్వం నియమించే ఉద్యోగాలలో దేశానికి సేవ చేయాలని కోరారు. అదేవిధంగా సన్మాన గ్రహీతలైన పడిగపాటి నాగిరెడ్డి మరియు వల్లపు దాసు కొండలు గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మన గ్రామం నుండి పదిమంది యువకులు ఆర్మీలో చేరి దేశానికి సేవ చేస్తున్నారని, చుట్టుపక్కల గ్రామాలకు మన గ్రామం ఆదర్శంగా నిలబడిందని, ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాను కాకుండా తమ విలువైన సమయాన్ని గ్రంథాలయంలో పుస్తకాలు చదవడానికి కేటాయించాలని, తద్వారా జ్ఞానం లభిస్తుందని, ఆ జ్ఞానం ద్వారా ప్రభుత్వంలోని వివిధ రంగాలలో ఉద్యోగ సాధనలో ముందు ఉంటారని, గతంలో మన చుట్టుపక్క గ్రామాలైన బేతవోలు, జెర్రిపోతులగూడెం గ్రామాలతో పోటీపడేవారని, ఈ మధ్యకాలంలో పోటీ పరీక్షలలో వెనకంజలో ఉన్నారని, తల్లిదండ్రులు, తాత ముత్తాతలు సంపాదించిన ఆస్తిని కాకుండా తమ కాళ్ళపై స్వతహాగా నిలబడాలని, ఒక ప్రభుత్వ ఉద్యోగం ఒక తరాన్ని కాపాడుతుందని, ప్రభుత్వంలోని వివిధ రంగాలలో మన గ్రామానికి ఒక మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం ఆర్మీలో దేశానికి సేవ చేసిన సన్మాన గ్రహీతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు శ్రీను,సైదులు వెంకన్న, జై సైదులు, శివకృష్ణ రామకృష్ణ, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దసరా పండుగను శాంతియుతంగా జరుపుకుందాం.

**- ఎస్సై దీకొండ రమేష్ పిలుపు.**

ఓదెల: అక్టోబర్ 01
పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ ప్రజలకు సూచనలు చేశారు. దసరా పండుగను కుల, మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సమైక్యంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. విజయదశమి సందర్భంగా గ్రామాల్లో జరిగే జమ్మి వేడుకలు ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా సాగాలని, అందరూ పరస్పర సహకారంతో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి మాట్లాడుతూ,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తు పాడు చేసుకోకూడదని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం డ్రగ్స్, గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కఠిన చర్యలు తీసుకుంటోందని గుర్తుచేశారు. డ్రగ్స్ వినియోగం, విక్రయం, సరఫరా, గంజాయి




పండించడం వంటి చర్యలు చట్టపరంగా తీవ్ర నేరాలని, వాటిలో ఇరుక్కుంటే తప్పించుకోవడం అసాధ్యమని స్పష్టం చేశారు. అలాగే రాత్రి వేళల్లో రహదారుల వెంట బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని, అలాంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు. ఒక్కసారి పోలీస్ కేసుల్లో ఇరుక్కుంటే యువకుల భవిష్యత్తు అంధకారమవుతుందని, ఇలాంటి పరిస్థితులకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపి చెడు వ్యసనాలకు దూరంగా ఉండేలా క్రమంగా పర్యవేక్షించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామాల్లోని యువజన సంఘాలు పోలీసులకు సహకరించి మత్తు నియంత్రణలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలు కాపాడేందుకు అందరూ సహకరించాలని, పండుగ ఆనందాన్ని సమైక్యంగా పంచుకోవాలని ఎస్సై దీకొండ రమేష్ ప్రజలను కోరారు.

# స్వర్గీయ బిరుదు రాజమల్లు 75 వ జయంతి వేడుకలు

ఓదెల: అక్టోబర్ 01
పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని కొలునూరు గ్రామంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ బిరుదు రాజమల్లు 75 వ జయంతి సందర్భంగా ఓదెల మండలంలోని కొలనూర్ గేట్ దగ్గర స్థానిక నాయకులతో కలిసి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్.ఈ సందర్భంగా మాట్లాడుతూసుదీర్ఘకాలం పాటు ప్రజలకు సేవలు అందించిన బిరుదు రాజమల్లు ఎల్ ఎల్ బి, బ్యాంకు చైర్మన్ ,సర్పంచ్ , ఎంపీపీ, ఎమ్మెల్యేగా , జిల్లా



తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా సేవలందించి ప్రజల హృదయలో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేస్తామన్నారు. బిరుదు రాజమల్లు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఓదెల మల్లికార్జున స్వామి డైరెక్టర్ జంగం కొమురయ్య , కందుల అశోక్ పటేల్ , కారక మోహన్ రెడ్డి , ఆసరి ఎర్రయ్య , కొలిపాక వెంకటయ్య , కన్నపురం రాజు రెడ్డి , మేరా శంకరయ్య , తుమ్మల అరవిందు , కొలిపాక కనకయ్య , కర్ర శ్రీకాంత్ రెడ్డి , వంగరి విజయ్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ ఆర్ ఎస్ యూత్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు

**- ఎస్ ఆర్ ఎస్ యూత్ డబ్బా**

చింతల మానేపల్లి:అక్టోబర్ 01
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవరం చింతలమానేపల్లి మండలం డబ్బా బారేగుడ గ్రామంలో ఎస్ ఆర్ ఎస్ యూ త్ ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలో మహిళలు, యువతియువకులు బతుకమ్మ పండుగ ఎస్ ఆర్ ఎస్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ సంబరాలలో బాగంగా గ్రామస్థులు మహిళలు, యువతియువకులు, తరలివచ్చారు.ఈ సందర్భంగా బతుకమ్మలను తీరొక్క పూలతో అలంకరించి, అందంగా పేర్చుకుని వచ్చిన మహిళలకు బహుమతులుగా చీరలను ఎస్ ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు గుర్లే శ్రీనివాస్ అందజేశారు.డీజే పాటలతో పాటు, బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ,



అలరించిన యువతులకు డ్రెస్సులతో పాటు విద్యార్థినిలకు స్టడీ మెటీరియల్ అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మోర్లే పోచయ్య, బోర్లే సుధాకర్,చౌదరి ఇస్తారు, బోర్లే విలాస్,



సోనబోయిన పోషం, చంద్రు బాపు, బుధాజి శంకర్, యూత్ కార్యదర్శి రవీందర్, యూత్ సభ్యులు, గ్రామస్థులు, మహిళలు, యువతియువకులు తదితరులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్ జడ్పిటిసి బరిలో ఎంఐఎం అభ్యర్థి

నారాయణఖేడ్ : అక్టోబర్ 1
త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నారాయణఖేడ్ నియోజకవర్గం సిర్గాపూర్ మండల జడ్పిటిసి స్థానానికి ఎంఐఎం పార్టీ తరఫున అభ్యర్థి బరిలో నిలిచే అవకాశం ఉన్నట్లు సమాచారం. సిర్గాపూర్ మండల జడ్పిటిసి స్థానం జెనరల్ (మహిళ)కు కేటాయించబ డటంతో, ఎంఐఎం పార్టీ పోటీ చేసే అవకాశముందని స్థానిక నేతలు



అంచనా వేస్తున్నారు.ఈ అంశంపై స్పందించిన ఎంఐఎం నారాయణఖేడ్ అధ్యక్షులు, న్యాయవాది మొహీద్ పటేల్ మాట్లాడుతూ "ఎంఐఎం పార్టీ తరఫున పోటీ చేసి గెలుపునందించే స్థానాలను పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, జిల్లా ఇన్‌ఛార్జ్‌లతో చర్చించి అధికారికంగా ప్రకటిస్తామని తెలిపారు.

## శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా

**- శ్రీ మహిషాసురవర్ధిని మాతగా దర్శనం ఇచ్చిన దుర్గామాత**

వరంగల్ జిల్లా: అక్టోబర్. 01.
వరంగల్ జిల్లాలోని కరీమాబాద్ ఎస్ఆర్ఆర్ తోటలో కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో కనకదుర్గా దేవి శరన్నవరాత్రులు పదవరోజు మహిషాసురవర్ధిని దేవిగా దర్శన మిచ్చిన దుర్గామాత ఆలయానికి వందలాదిమంది భక్తులు దర్శనం చేసుకున్నారు. అమ్మవారి దుర్గా మల్లేశ్వర స్వామి ప్రధాన అర్చకులు పాలకుర్తి ఆంజనేయ శర్మ, సుకుమార్ శర్మ, ఆలయ అర్చ కులు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో పూర్ణావతి కోస్మాండం



వరంగల్ జిల్లా: అక్టోబర్. 01. వరంగల్ జిల్లాలోని కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ తోటలో కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో పూర్ణావతి నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా పూర్ణాభిషేకం జరిపి జరిగింది. ప్రతి సంవత్సరం శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడంలో భాగంగా బలిహారం పోసుమడం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గా మల్లేశ్వర వీరాంజనేయ సాయి బాబా ఆలయ అధ్యక్షులు ఊరుగొండ సతీష్, ఆలయ ప్రధాన అర్చకులు. పూర్తి ఆంజనేయ శర్మ, సుకుమార్ శర్మ, ఆలయ అర్చకులు కమిటీ సభ్యులు కరీమాబాద్ భక్త మండలి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కురుమలంతా ఐకమత్యంగా ఉండాలి

**-బీరప్ప కురుమ కులసంఘం అధ్యక్షుడు బుడిగొండ బిక్షపతి.**



నర్సంపేట: 1 అక్టోబర్ వరంగల్ జిల్లా, నర్సంపేట నియోజకవర్గంలోని కురుమ కులస్తులంతా ఐకమత్యంగా ఉండాలని బీరప్ప కురుమ కులసంఘం అధ్యక్షుడు బుడిగొండ బిక్షపతి పిలుపునిచ్చారు.బీరప్ప కురుమ కుల సంఘం తొలి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డులోని అమర వీరుల స్థూపం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు ఒగ్గు కళాకారుల ప్రదర్శనలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని గ్రీన్ రీసార్ట్ లో బీరప్ప కురుమ కుల సంఘం వార్షికోత్సవ సభ జరిగింది. ఈ సభలో డివిజన్ అధ్యక్షులు బిక్షపతి మాట్లాడుతూ డివిజన్ లో అత్యధిక శాతం వున్న కురుమలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని,అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు గా వాడుకుంటాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటైనా కురుమ లంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని మన హక్కులు సాదించుకోవాలని అన్నారు.ఈసభలో కెంచ కుమారస్వామి, కాట్ల భద్రయ్య, కోరె సుదాకర్, కంకల పృథ్వి, కంచు ప్రభాకర్ , చీర అశోక్, బాల్ రాజ్, కోరె కుమారస్వామి, చీర అశోక్, దయ్యాల బాల రాజ్, దయ్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఎన్.ఐ.టి కాలేజీలో దసరా ఉత్సవాలు

**-ముఖ్య అతిథులుగా డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుదీ, రిజిస్టర్ సునీల్ కుమార్ మెహత.**





వరంగల్ జిల్లా: 1 వరంగల్ ఎన్.ఐ.టి కాలేజీలో ముందస్తుగా బుధవారం దసరా ఉత్సవాలను కాలేజ్ మెటా ఫోర్స్ సెక్యూరిటీ వింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుదీ, రిజిస్టర్ సునీల్ కుమార్ మెహ త పాల్గొన్నారు. అనంతరం కాలేజీలో ముందస్తు దసరా వేడుకల్లో భాగంగా సెక్యూరిటీలతో కలిసి పలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కిరణ్ కుమార్, సెక్యూరిటీ అధికారి సురేష్ బాబు, మెటా ఫోర్స్ సెక్యూరిటీ వింగ్ ఫీల్డ్ ఆఫీసర్ రాజు, ఏఎస్ఓ అధికారి యాదగిరి, రుక్కయ్య, శంకర్, రామ్ నారాయణ, కిరణ్ కుమార్, సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## సింగనమలలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు




**శింగనమల అక్టోబర్ 1...10.. .2025:** శింగనమల నియోజకవర్గం సింగనమల మండలం కేంద్రం లోనీ సింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు సింగనమల గ్రామంలో పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఒకటో తేదీ పెన్షన్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. సచివాలయం ఉద్యోగస్తులతో టిడిపి నాయకులు వెళ్లి నేరుగా ఇంటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో కలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు మాసూల్ సూర్య ప్రకాష్ ,టిడిపి ఎస్సీ సెల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మొండిపోగుల ఎర్రి స్వామి సచివాలయ సిబ్బంది భాస్కర్ మరియు పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో అనారోగ్యముతో బాలుడుకు నాటు పడవే దిక్కు....



**అల్లూరి జిల్లా దేవీపట్నం మండలంప్రతినిధి :2:**అల్లూరి జిల్లా వి ఆర్ పురం మండలం గ్రామాన్ని వరద చుట్టుమట్టడం తో గ్రామస్తులు బయటకు వచ్చే దారి లేకుండా పోయింది. మంగళవారం రాత్రి గ్రామానికి చెందిన నాలుగేళ్ల బాలుడు జ్వరంతో బాధపడుతున్నాడు. వీఆర్వో గంగాభవాని నాటు పడవలో బాలుడిని రేఖపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ముంపు గ్రామాల్లో ప్రజల పరిస్థితి దయానియంగా ఉందంటూ అక్కడ ప్రజలు వాపోతున్నారు

## ఉపాధి హామీ పథకం కింద నాటిన మామిడి మొక్కలను పరిశీలించిన

**ఆకస్మిక తనిఖీ చేసిన**
**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్.**



**రామాపురం, అక్టోబర్ 01ప్రతినిధి):**బుధవారం ఉదయం రామాపురం మండలం కల్పనాయన చెరువు గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నాటిన మామిడి మొక్కలను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిడి డ్వామా వెంకటరత్నం ను మామిడి మొక్కలు ఎప్పుడు, నాటారు నాటడానికి ఎంతమంది పని వాళ్ళను వినియోగించారు, ఎన్ని పని దినాలు పట్టింది వంటి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. అనంతరం రామాపురం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆరోగ్య కేంద్రంలో ఇన్ పేషంట్ గా ఉన్న వ్యక్తితో ఆరోగ్య కేంద్రంలో వైద్య చికిత్సపై పలు ప్రశ్నలు అడిగారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ అధికారి లక్ష్మీనరసయ్యకు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యాధికారికి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.

## ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న

**15 వ బూత్ ఇంచార్జ్ ముక్తార్ మహమ్మద్**



**లక్కిరెడ్డిపల్లి అక్టోబర్ 1** నేడు బుధవారం లక్కిరెడ్డిపల్లి మండలంలో గ్రామపంచాయతీలో అక్టోబర్ 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న లక్కిరెడ్డిపల్లి 15 బూతు ఇంచార్జ్ ముక్తార్ అహ్మద్ మాట్లాడుతూ అవ్వ తాతలకు, వితంతువులకు 4000, వికలాంగులకు 6000, కిడ్నీ కాలేయం తలసేమియా బాధితులకు 10000, పూర్తి అంగవైకల్యం కలిగిన బాధితులకు 15 వేల రూపాయల చొప్పున మన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రవేశపెట్టడం జరిగినది. త్వరలో కూటమి ప్రభుత్వం కొత్త పింఛన్లు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## పేదలకు నిత్యావసర సరుకులు అందజేసిన ఎమ్మెల్యే



**కళ్యాణదుర్గం అక్టోబర్ 1:** కళ్యాణదుర్గం పాతబస్టాండ్ లో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులలో భాగంగా అక్కడ ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్న 30 చిన్న దుకాణాలు తొలిగించబడ్డాయని దాంతో అటు వ్యాపారాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకుని విజయదశమి పండుగ సంతోషంగా జరుపుకోవాలని వారికి నెలకు సరిపోయే నిత్యావసర సరుకులు స్థానిక నాయకులతో కలసి బుధవారం రోజున ప్రజా వేదికలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నిత్యవసర సరుకులు అందజేశారు. అందుకున్న ప్రజలు ఎమ్మెల్యే సురేంద్రబాబు కి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# అంత తోపువైతే.. ఐదేళ్లలో ఇళ్లు ఎందుకు కట్టలేదు

**మీ బెదిరింపులకు, మీ బుక్కులకు భయపడే వారు ఎవరూ లేరు**
**ప్రకాష్ రెడ్డికి ఎమ్మెల్యే పరిటాల సునీత కౌంటర్**
**రామగిరి మండలంలో పింఛన్లు, స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత**
**అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందుతాయన్న ఎమ్మెల్యే**




**రామగిరి ప్రతినిధి అక్టోబర్ 1..10...2025:**పేదలకు ఇళ్లు నిర్మిస్తామని కోట్ల రూపాయలు అవినీతి చేసిందే కాకుండా.. ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాడంటూ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డిపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నువ్వు అంత తోపువే అయితే ఐదేళ్లలో ఎందుకు ఇళ్లు నిర్మించలేదని ప్రశ్నించారు. రామగిరి మండలం పేరూరు పంచాయతీ దుబ్బార్లపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్లు, స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్తూ వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పింఛన్లు అందజేశారు. అలాగే పాత రేషన్ కార్డుల స్థానంలో ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన స్మార్ట్ రేషన్ కార్డులు కూడా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. పింఛన్లు ఇంటింటికి వచ్చి ఇస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 7గంటలకే ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు పంపిణీ చేస్తున్నారని ప్రజలు సంతోషంగా చెబుతున్నారన్నారు. ఎక్కడా అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా ఇది జరుగుతోందన్నారు. ఇంకా అర్హత ఉన్న వారికి పింఛన్లు అందిస్తామన్నారు. భర్త చనిపోయిన వారికి కుటుంబంలో పింఛన్ తీసుకుంటున్న వారు చనిపోతే.. అర్హత ఉండి కూడా ఇంకా కొందరికి అందడం లేదన్నారు. ఇలాంటి వాటిపై త్వరలోనే సర్వే చేసి అర్హులకు ఇస్తామన్నారు. గతంలో రేషన్ కార్డుల మీద జగన్ రెడ్డి ఫోటోలు వేసుకుని పబ్లిసిటీ చేసుకున్నారని.. కానీ అలాంటివి ఏమీ లేకుండా స్మార్ట్ రేషన్ కార్డులు మహిళల పేరుతో ఇస్తున్నట్టు చెప్పారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగా సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నామని.. తల్లికి వందనం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంపై ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యల పై తీవ్రంగా స్పందించారు. రాక్రీట్ సంస్థ పేరుతో గత ప్రభుత్వంలో జరిగిన దోపిడీ వందల కోట్లలో ఉందన్నారు. దీనిపై ఇప్పటికే అధికారులు కూడా నివేదికలు ఇచ్చారన్నారు. త్వరలోనే వీటిపై చర్యలు కూడా ఉంటాయన్నారు. ఐదేళ్ల పాటు పేదల సొమ్మును దోపిడీ చేసిందే కాక.. ఇప్పుడు మళ్లీ తగుదునమ్మా అంటూ ఇళు కడుతానంటున్నారన్నారు. దీనికి తోడు నెలకు ఒకసారి వచ్చి కార్యకర్తల్ని, నాయకుల్ని రెచ్చగొట్టి పోతున్నారన్నారు. మీ డిజిటల్ బుక్కులకు, బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరన్నారు. ఇలాంటి వారి మాటలు నమ్మితే అమాయక కార్యకర్తలు, నాయకులు కూడా కేసుల్లో ఇరుక్కుని ఇబ్బందులు పడుతారని ఎమ్మెల్యే సునీత అన్నారు...

# పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఆయుధ పూజ






**కర్నూలు ప్రతినిధి 01:** కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస, ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపియస్ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు , సిబ్బందికి విజయ దశమి శుభాకాంక్షలు తెల్పిన ... జిల్లా ఎస్పీ. ఎపిఎస్పీ బెటాలియన్ కమాండెంట్.దుర్గా దేవికి , పోలీసులు వినియోగించే అన్ని రకాల తుపాకులకు, వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన ... జిల్లా ఎస్పీ దంపతులు.జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు , సిబ్బందికి కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ , ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపియస్ బుధవారం విజయ దశమి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్భంగా ప్రతీ ఏటా ఆనవాయితీ గా చేపట్టే ఆయుధ పూజ ను జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో జిల్లా ఎస్పీ దంపతులు నిర్వహించారు.పోలీసుఆయుధగారంలో పోలీసులు వినియోగించే ప్రతీ ఆయుధాన్ని అలంకరించారు.దుర్గాదేవి చిత్రపటానికి, జమ్మిచెట్టుకు,పోలీసు వాహనాలకు పూజలు చేశారు.విజయాలకు చిహ్నామైన ఈ విజయదశమి అందరికి విజయం చేకూర్చాలని , సుఖ సంతోషాలతో ఆనందంగా దసరా పండుగను జరుపుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు, ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపియస్ ఈ సందర్భంగా ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్ , కర్నూల్ డిఎస్పీ జె. బాబు ప్రసాద్, సిఐలు , ఆర్ ఐలు , ఆర్ ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# ఉల్లి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి





**ఆలూరు ప్రతినిధి 01:**కర్నూలు జిల్లా ఉల్లి రైతులకు కూటమి ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించలేక పోతుంది, మాటల్లో తప్ప గిట్టుబాటు ధర లేదు ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ఈరోజు ఆస్పరి మండలం యాటకల్లు గ్రామంలో ఉల్లి పండించిన రైతు శేఖర్ ను పరమర్శించిన ఆలూరు ఎమ్మెల్యే బూసినే విరుపాక్షి గారు ఆలూరు MLA బుసినే విరుపాక్షి మీడియాతో మాట్లాడుతూ ఆస్పరి మండలం యాటకల్లు గ్రామంలో రైతు పండించిన ఉల్లికి గిట్టుబాటు ధర లేక శేఖర్ అనే యువ రైతు పండించిన ఉల్లిని వంక లో పారేయడం జరిగింది రైతులు పడుతున్న కష్టాలను కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టుగా రైతు లను పట్టించుకోవడం లేదు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు పండించిన ఉల్లి, పత్తి, మిరప ఎ పంటకు కూడా గిట్టుబాటు ధర లేదు కూటమి ప్రభుత్వం ఉల్లి కి 1200 రూపాయలు గిట్టుబాటు ధర చెప్పిన ఏ రైతుల దగ్గర కూడా ఉల్లిని 1200 రూపాయలకు తీసుకోలేదన్నారు కూటమి ప్రభుత్వం ఉల్లికి ఒక హెక్టర్ కు 50000 వేల రూపాయలు ప్రకటించిన రైతులకు ఏమాత్రం సరిపోదు అన్నారు రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించకపోతే నేను రైతుల తరపున పోరాడుతూనే ఉంటానని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు రైతు శేఖర్ మాట్లాడుతూ రెండు ఎకరాలలో ఉల్లి పంట సాగు చేసి 2 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టినా తమకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశాడు ... ఉల్లికి మద్దత్తు ధరలేక ఏమి చెయ్యాలో అర్ధం కాక నీటిలో పారబోసానని అన్నాడు ప్రభుత్వం ఆదుకుంటామని చెప్పి ఏమి పట్టించుకోవడం లేదూన్నారు ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల కన్వీనర్, జడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు,తాలూకా కార్యవర్గ సభ్యులు, మండల కార్యవర్గ సభ్యులు,వైస్ ఎంపీపీ లు ఎంపీటీసీ లు, కో కన్వీనర్, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలుహాజరు కావడం జరిగింది

# రైల్వేకోడూరులో వైఎస్ఆర్సీపీ డిజిటల్ బుక్ పోస్టర్ల ఆవిష్కరణ - కార్యకర్తలకు న్యాయం చేస్తాం: కోరముట్ల శ్రీనివాసులు





**చిట్వేల్, అక్టోబర్ 1 :**రైల్వే కోడూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు ఉదయం వైఎస్ఆర్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు డిజిటల్ బుక్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థి విభాగం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ "ఎవరెవరైతే వైఎస్ఆర్ కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం చేస్తున్నారు వారందరి పేర్లను డిజిటల్ బుక్‌లో నమోదు చేసి ఉంచాం. 2029లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన మరుసటి రోజు నుంచే వారిపై తగిన చర్యలు తీసుకుంటాం. జగనన్న 2.0 కాలంలో ప్రతి ఒక్క కార్యకర్తకు న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు ఉంటాయి. కాబట్టి ఎవరూ ఆందోళన చెందవద్దు. ఎవరికైనా సమస్య వచ్చినా నేను 24 గంటలు అందుబాటులో ఉంటాను" అని కోరముట్ల శ్రీనివాసులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కడప పార్లమెంటు నియోజకవర్గ పరిసలకులు కొండూరు అజయ్ రెడ్డి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నందా బాల, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, మందల నాగేంద్ర, వెంకట్ రెడ్డి, సర్పంచ్ చెంగల్ రెడ్డి, శ్రీరామ్ వినోద్, బుడిగి శివయ్య, పట్టణ అధ్యక్షుడు సి హెచ్ రమేష్, ఎంపీటీసీ ఆంజనేయులు, పెనగలూరు మండల కన్వీనర్ చక్రపాణి, విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు మౌనింద్ర కుమార్ రెడ్డి, సుదర్శన్ రాజు, మహిళా నాయకురాళ్లు సంగరాజు మల్లిశ్వరి, పుష్పలత నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు. భారీ ఎత్తున కార్యకర్తలు, యువకులు, నాయకులు హాజరై సభను విజయవంతం చేశారు.

# ఐసీసీ వుమెన్స్ వరల్డ్ కప్ భారత్-శ్రీలంక మ్యాచ్‌కు రికార్డు స్థాయిలో ప్రేక్షకులు'



ఐసీసీ వన్డే వుమెన్స్ వరల్డ్ కప్‌కు భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. భారత్-శ్రీలంక మధ్య మంగళవారం తొలి మ్యాచ్ జరిగింది. ఈ ప్రారంభ మ్యాచ్‌ను చూసేందుకు దాదాపు 23వేల మంది ప్రేక్షకులు స్టేడియానికి వచ్చారు. ఇది ఐసీసీ మహిళల టోర్నమెంట్ గ్రూప్ దశ మ్యాచ్‌లో రికార్డు కావడం విశేషం. మంగళవారం జరిగిన మ్యాచ్‌ను 22,843 మంది ప్రేక్షకులు ప్రత్యక్షంగా వీక్షించారు. గతేడాది దుబాయిలో జరిగిన వుమెన్స్ టీ20 ప్రపంచకప్‌లో భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్‌కు 15,935 మంది ప్రేక్షకులు హాజరయ్యారు. తాజాగా ఐసీసీ వుమెన్స్ ప్రపంచ కప్ ప్రారంభ మ్యాచ్ 22,843 మంది హాజరయ్యారని.. ఇది ఐసీసీ వుమెన్స్ టోర్నమెంట్‌లో గ్రూప్ దశ మ్యాచ్‌లో రికార్డని ఐసీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. తొలి మ్యాచ్‌లో భారత జట్టు శ్రీలంకపై 59 పరుగుల తేడాతో గెలిచి ఈ టోర్నీ గ్రాండ్‌గా ప్రారంభించి ంది.దీప్తి శర్మ ఆల్ రౌండ్ ప్రదర్శనతో భారత మహిళా జట్టు వన్డే ప్రపంచ కప్ తొలి మ్యాచ్‌లో డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో శ్రీలంకను 59 పరుగుల తేడాతో ఓడించింది. దీప్తి, అమంజోత్ కౌర్ అర్ధ సెంచరీలతో కదం తొక్కారు. దాంతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత జట్టు 47 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 269 పరుగులు చేసింది. ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన శ్రీలంక 45.4 ఓవర్లలో 211 పరుగులకు ఆలౌట్ అయింది. దీప్తి బ్యాట్‌తో పాటు బంతితో అద్భుతంగా రాణిం చింది. మూడు వికెట్లు పడగొట్టింది. శ్రీలంక తరఫున 43 పరుగులతో చమరి అటపట్టు టాప్ స్కోరర్‌గా నిలిచింది. నీలాక్షి డిసిల్వా 35, హర్షిత సమరవిక్రమ 29, అచ్చిని కులసూర్య 17 పరుగులు చేశారు. దీప్తి మూడు వికెట్ల పడగొట్టగా.. స్నేహ రాణా, శ్రీ చరణి చెరో రెండు వికెట్లు తీశారు. క్రాంతి గౌడ్, అమం జోత్ కౌర్, రావల్‌కు చెరో వికెట్ దక్కింది.

# ఫెస్టివల్ సేల్‌లో ఫేక్ ప్రొడక్ట్స్ హల్‌చల్ ! ఇలా జాగ్రత్త పడండి!




ఈ రోజుల్లో ఏ చిన్న వస్తువు కావాలన్నా ఆన్‌లైన్‌లోనే చూస్తున్నారు. ముఖ్యంగా ఫెస్టివల్స్ సీజన్ లో ఆన్‌లైన్ షాపింగ్ ఎక్కువ గా జరుగుతుంది. అయితే ఆఫర్ల మోజులో పడి కొన్ని సార్లు ప్రొడక్ట్ ఒరిజినలా కాదా అన్నది చూసుకోవడం మర్చిపోతారు. దీంతో ఫేక్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేసి నష్టపోతారు. ఫ్లిప్ కార్ట్, అమెజాన్ వంటి యాప్స్ లో ఇటీవల ఇలాంటి ఫేక్ ప్రొడక్ట్స్ ఎక్కువగా కనిపిస్తున్నా యి. అందుకే ఫెస్టివల్ షాపింగ్ చేసేటప్పుడు ఈ జాగ్రత్తలు తీసుకోవడం మర్చిపోకండి!సెల్లర్ నేమ్‌ఆన్‌లైన్‌లో ఒక ప్రొడక్ట్ కొనేముందు ఆ ప్రొడక్ట్ ను అమ్ముతున్న సెల్లర్ ఎవరనేది చెక్ చేసుకోవాలి. కిందకి స్క్రోల్ చేస్తే.. సెల్లర్ డీటెయిల్స్ కనిపిస్తాయి. ఆయా సెల్లర్ నేమ్ ను గూగుల్‌లో సెర్చ్ చేయొచ్చు లేదా కస్టమర్లు ఇచ్చిన రివ్యూస్ చదివి కూడా ఆ సెల్లర్ ఒరిజినలా కాదా అన్నది కన్ఫర్మ్ చేసుకోవచ్చు. ఫేక్ బ్రాండ్ నేమ్‌ఆన్‌లైన్‌లో ఏదైనా ప్రొడక్ట్ కొనేముందు తొందరలో బ్రాండ్ నేమ్ స్పెల్లింగ్ ను సరిగ్గా చెక్ చేయడం మర్చిపోతాం. దీంతో ఒరిజినల్ ను పోలి ఉండే ఫేక్ ప్రొడక్ట్ ఇంటికి వస్తుంది. ఇలా చాలామంది మోసపోతుంటారు. చూసినప్పుడు ఒరిజినల్ బ్రాండ్ నేమ్ లా కనిపిస్తుంది. కాస్త క్షుణ్ణంగా పరిశీలిస్తే.. ఒక్క అక్షరం తేడా ఉంటుంది. కాబట్టి ఇలాంటి మోసాల బారిన పడకూడదంటే బ్రాండ్ నేమ్ ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలి.రిటర్న్ పాలసీఆన్ లైన్ లో వస్తువులు కొనేటప్పుడు కొన్ని సార్లు పాడైనవి, ఫేక్ వి రావొచ్చు. ఇలా జరిగినప్పుడు వెంటనే వాటిని రిటర్న్ చేసి మన డబ్బులు మనం పొందొచ్చు. అయితే ఒకవేళ ఆ వస్తువుకి నో రిటర్న్ పాలసీ ఉంటే అప్పుడు దాన్ని రిటర్న్ చేయడం కుదరదు. అందుకే ఏ ప్రొడక్ట్ అయినా కొనేముందు కచ్చితంగా రిటర్న్ పాలసీ చెక్ చేయాలి. రిటర్న్ ఆప్షన్ ఉంటేనే కొనాలి. అలాగే గ్యారంటీ, వ్యారంటీ ఆప్షన్స్ కూడా చెక్ చేసుకోవడం మంచిది.అన్‌ప్యాకింగ్ మరొకటి రావడం, బాక్స్ లో మొబైల్‌కు బదులు రాళ్లు ఉండడం వంటివి తరచూ మనం చూస్తూనే ఉంటాం. అందుకే ఇలాంటి మోసాలను నివారించేందుకు అన్ ప్యాకింగ్ వీడియో తీయాలి. అంటే డెలివరీ బాయ్ ముందే వీడియో తీస్తూ బాక్స్ ఓపెన్ చేయాలి. ఇలా చేస్తే నకిలీ ప్రొడక్ట్ వచ్చినప్పుడు వీలుంటుంది.కంజ్యూమర్ కోర్ట్ఆన్ లైన్ ప్రొడక్ట్ విషయంలో ఏవైనా మోసాలు జరిగితే మీరు కంజ్యూమర్ కోర్ట్ లో కంప్లెయింట్ చేయొచ్చు. ఆన్ లైన్ లో తప్పుగా డీటెయిల్స్ పెట్టి అమ్మడం, రిటర్న్ పాలసీ ఉన్నా కూడా రిటర్న్ తీసకోకపోవడం, వ్యారెంటీ క్లెయిమ్ యాక్సెప్ట్ చేయకపోవడం వంటి వాటిపై ఆ కోర్టులో ఫిర్యాదు చేయొచ్చు.

# ఆసియా కప్ ట్రోఫీ వివాదం బీసీసీఐకి క్షమాపణలు చెప్పిన పీసీబీ చైర్మన్ నఖ్వీ



పాక్ క్రికెట్ బోర్డు చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ భారత క్రికెట్ బోర్డుకు క్షమాపణలు చెప్పాడు. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ తర్వాత జరిగిన పరిణామాలకు క్షమాపణలు చెప్పినట్లుగా ఇండి యా టుడే కథనం ప్రచురించింది. మంగ ళవారం జరిగిన ఏసీసీ సమావేశంలో నఖ్వీ క్షమాపణలు చెప్పాడంటూ విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఫైనల్ మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై టీమిండియా విజయం సాధించిన విషయం తెలిసిందే. ఏసీసీ చైర్మన్‌గా ఉన్న పీసీబీ చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ నుంచి ట్రోఫీ, పతకాలు అందుకునేందుకు భారత జట్టు నిరాకరించింది. ఆ తర్వాత టీమిండియా కప్‌ను లేకుండానే సంబురాలు చేసుకుంది. ఆ తర్వాత కప్‌ను నఖ్వీ మైదానం నుంచి బయటకు తీసుకు వెళ్లాలని ఏసీసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశంలో ఆసియా కప్ ట్రోఫీ వివాదంలో మొహ్సిన్ నఖ్వీ వ్యవహరించిన తీరుపై బీసీసీఐ తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేసింది. సమావేశానికి హాజరైన బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ట్రోఫీ ఏసీసీ ఆస్తి, పీసీబీ చీఫ్ ఆస్తి కాదని స్పష్టం చేశారు. ట్రోఫీ, పతకాలు హోటల్ గదికి తీసుకువెళ్లే అధికారం నఖ్వీకి లేదని గుర్తు చేశారు. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా జట్టుకు ట్రోఫీని సరైన పద్ధతిలో అప్పగించాలని, తక్షణమే ఏసీసీ సంరక్షణలో ఉండాలని బీసీసీఐ డిమాండ్ చేస్తోందని శుక్లా స్పష్టం చేశారు. అయితే, బీసీసీఐకి క్షమాపణలు చెప్పినప్పటికీ భారత క్రికెట్ జట్టుకు ట్రోఫీని తిరిగి ఇవ్వడానికి నఖ్వీ నిరాకరించాడు. భారత్‌కు ట్రోఫీ కావాలంటే, సూర్యకుమార్ యాదవ్‌ను ఏసీసీ కార్యాలయంలో వ్యక్తిగతంగా పంపాలని నఖ్వీ సూచించారు. ఫైనల్ రోజున నఖ్వీ నుంచి ట్రోఫీని తీసుకునేందుకు నిరాకరించినప్పుడు.. మళ్లీ భారత జట్టు కెప్టెన్ మళ్లీ ఎందుకు దుబా యికి వస్తాడని బీసీసీఐ బీసీసీఐ బదులిచ్చింది.

# పాస్‌పోర్ట్ హోల్డర్లు ఒకే వీసాపై 29 దేశాలకు ప్రయాణించవచ్చు!




మీరు తరచుగా విదేశాలకు వెళ్లాలని ప్లాన్ చేసుకోవచ్చు. కానీ వీసా లేకుండా మీ ప్రయాణం కేవలం కలగానే మిగిలిపోతుంది. అయితే, వీసాలు విదేశాలకు వెళ్లడానికి మాత్రమే కాకుండా వ్యాపారం, వైద్య చికిత్స, విద్య, శిక్షణ, ఉపాధితో సహా అనేక ఇతర రంగాలకు కూడా ఉపయోగపడతాయి. ఈ రోజుల్లో వీసాలు కూడా వార్తల్లో ఉన్నాయి. ఇటీవల అమెరికా %ఎ-1బీ% వీసా ఫీజులను పెంచడం భారతీయులను ముఖ్యంగా ఆందోళనకు గురిచేసింది. గత వారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పరిపాలన %ఎ-1బీ% వీసాలకు %ఖావి%100,000 వన్-టైమ్ ఫీజును ప్రకటించింది. ఇది భారతీయ పౌరుల ఆందోళనను పెంచింది. ఈ ఆందోళన %ఎ-1బీ% వీసాలకు మాత్రమే ప్రత్యేకమైనది. కానీ యూరోపియన్ దేశాలకు వెళ్లాలని కలలు కనే వారికి కూడా ఇది షాక్ ఇచ్చింది. స్కెంజెన్ వీసాలు కూడా ఖరీదైనవిగా మారాయి. స్కెంజెన్ వీసా అంటే ఏమిటి ? పెరిగిన సర్‌ఛార్జ్ వారి జేబులపై ఎంత ప్రభావం చూపుతుందో తెలుసుకుందాంస్కెంజెన్ వీసాదారులు 29 యూరోపియన్ దేశాలకు ప్రయాణించవచ్చు లేదా ఇతర పని ప్రాంతాలకు ప్రయాణించవచ్చు. ఈ 29 దేశాలకు ప్రయాణించడానికి పర్యాటకులకు కొత్త వీసా అవసరం లేదు. అంటే హోల్డర్లు ఒకే వీసాను ఉపయోగించి సంబంధిత దేశాలకు (కొన్ని షరతులకు లోబడి) ప్రయాణించవచ్చు. ఈ దేశాలలో ఆస్ట్రియా, బెల్జియం, బల్గేరియా, క్రొయేషియా, చెక్ రిపబ్లిక్, డెన్మార్క్, ఎస్టోనియా, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, గ్రీస్, హంగేరీ, ఐస్లాండ్, ఇటలీ, లాట్వియా, లీచ్టెన్‌స్టెయిన్, లిథువేనియా, లక్సెంబర్గ్, మాల్టా, నెదర్లాండ్స్, నార్వే, పోలాండ్, పోర్చుగల్, రొమేనియా, స్లోవేకియా, స్లోవేనియా, స్పెయిన్, స్వీడన్, స్విట్జర్లాండ్ స్కెంజెన్ వీసా భారతీయ విద్యార్థులు, నిపుణులు, పర్యాటకులలో బాగా ప్రాచుర్యం పొందింది. ఎందుకంటే ఇది 29 యూరోపి యన్ దేశాలకు ప్రవేశాన్ని అనుమతిస్తుంది. ఈ వీసా 180 రోజుల వ్యవధిలో గరిష్టంగా 90 రోజులు బస చేయడానికి అనుమతిస్తుంది. అయితే, పత్రాలలో ఇటీవలి మార్పులు మొత్తం దరఖాస్తు ధరను గణనీయంగా పెంచాయి. భారతీయులకు స్కెంజెన్ వీసా దరఖాస్తులు ఖరీదైనవిగా మారాభారతీయులకు స్కెంజెన్ వీసా దరఖాస్తులు మరింత ఖరీదైనవిగా మారాయి. యూరోపియన్ దేశాలకు ప్రయాణ ఖర్చు పెరిగింది. మీడియా నివేదికల ప్రకారం, చాలా యూరోపియన్ దేశాలకు వీసా దరఖాస్తులను ప్రాసెస్ చేసే ప్రైవేట్ ఏజెన్సీ అయిన %ఎఖీూ% గ్లోబల్ తన సేవా రుసుములను పెంచడం వల్ల ఈ పెరుగుదల. అయితే, 2023 తర్వాత ఇది మొదటి సవరణ జరిగింది. స్కెంజెన్ వీసాకు సాధారణ రుసుము ప్రస్తుతం పెద్దలకు రూ.8,000-రూ.10,000 ఉంది. కానీ %ఎఖీూ% అదనపు తప్పనిసరి రుసుమును వసూలు చేస్తుంది. ఇది మొత్తం ఖర్చును పెంచుతుంది. వ్యక్తిగత దేశాలు నిర్ణయించే సేవా రుసుము కూడా తప్పనిసరి. జూలై 2025 నుండి అమలులోకి వచ్చే ఈ కొత్త సవరణ ఏజెంట్లు, దరఖాస్తుదారులలో ఆందోళన కలిగించిందివిమాన ఛార్జీలు, హోటల్ బుకింగ్‌లు, బీమా వంటి ఇతర ఖర్చులు ఇప్పటికే ఎక్కువగా ఉన్నప్పటికీ, వీసా ప్రక్రియ పెరిగిన ఖర్చు భారతీయులపై అదనపు భారాన్ని మోపుతుందని ప్రయాణికులు ఉదహరించాయి. ఈ ఆందోళన ముఖ్యంగా విద్యార్థులు, పరిశోధకులలో తీవ్రంగా ఉంది. వీసా ప్రక్రియకు అవసరమైన డాక్యుమెంటేషన్ కొన్నిసార్లు సవాలుగా ఉంటుందని కూడా వారు అంటున్నారు. దరఖాస్తుదారులు ప్రయాణ ప్రణాళికలు, వైద్య బీమా, బ్యాంక్ స్టేట్‌మెంట్‌ల వంటి పత్రాలను సమర్పించాలి. దరఖాస్తు ప్రక్రియ సుదీర్ఘమైనది. కఠినమైనది కాబట్టి, సేవా ప్రదాతలు తమ అవసరాలను తీర్చాలని ప్రయాణికులు ఆశిస్తున్నారు.ఇక్కడే %ఎఖీూ% గ్లోబల్ పాత్ర కీలకంగా మారుతుంది. చాలా రాయబార కార్యాలయాలు ఇకపై వాక్-ఇన్ దరఖాస్తులను నేరుగా అంగీకరించవు. మొత్తం ప్రక్రియను %ఎఖీూ% గ్లోబల్ ద్వారా పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇటువంటి పరిస్థితులలో ప్రయాణికులకు అదనపు సేవా ఛార్జీలు చెల్లించడం తప్ప వేరే మార్గం లేదు. ఈ రుసుములు సంబంధిత దేశాల ప్రభుత్వ సంస్థల ఆమోదంతో నిర్ణయించబడతాయని కంపెనీ పేర్కొంది. ఈ రుసుములలో భద్రతా చర్యలు, అదనపు వనరులు, దరఖాస్తుల సంఖ్య ఆధారంగా ఖర్చులు ఉన్నాయని %ఎఖీూ% పేర్కొంది. అయితే ఈ పెరిగిన ఛార్జీల విషయంలో మరింత పారదర్శకత ఉండాలని ప్రయాణికులు విశ్వసిస్తున్నారు. తద్వారా వారు ప్రతి వస్తువుపై ఎంత ఖర్చు చేస్తున్నారో వారికి తెలుస్తుంది.స్కెంజెన్ వీసా కోసం ఎలా స్కెంజెన్ వీసా ప్రాసెసింగ్ సమయం వీసా రకం, దరఖాస్తు ప్రక్రియపై ఆధారపడి ఉంటుంది. కొన్ని రోజుల నుండి చాలా వారాల వరకు ఉంటుంది. అయితే, పర్యాటక వీసాలు

# కోహ్లీని అనుసరిస్తా




ఆసియా కప్ ఫైనల్లో కోట్లాది అభిమానుల ఆశలను మోస్తూ బరిలోకి దిగిన తిలక్ వర్మ అద్భుత విజయాన్నందించి భారత్‌ను సమున్నతంగా నిలిపాడు. జట్టును విజయతీరాలకు చేర్చాక అంతులేని ఉద్వేగంతో సింహనాదం చేశాడు. భారత క్రికెట్ నయా చేజ్ మాస్టర్‌గా అభిమానుల నుంచి నీరాజనాలందుకుంటున్న ఆసియా కప్ హీరో, తెలుగు తేజం ఠాకూర్ తిలక్ వర్మ 'తో పంచు కున్న విశేషాలు..అతడి మాటల్లోనే. 2025 సెప్టెంబరు 28.. నా జీవితంలో మర్చిపోలేని రోజు. ఆసియా కప్.. అందులోనూ పాకిస్థా న్ను ఓడించిన ఆనందాన్ని మాటల్లో వర్ణిం చలేను. నా టీ20 కెరీర్‌లోని రెండు సెంచరీల కంటే ఈ ఫైనల్‌లో సాధించిన 69 పరుగులు చాలా ప్రత్యేకమైనవి. జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోయే ఇన్నింగ్స్ ఇది. ఊహకందని ఒత్తిడి, భారీ అంచనాల నడుమ జరిగిన ఫైనల్లో కడవరకు బ్యాటింగ్ చేసి జట్టును గెలిపించడం కంటే మధురానుభూతి ఇంకేముంటుంది. ఆసియా కప్ ప్రారంభానికి ముందే పాకిస్థాన్‌తో మ్యాచ్‌ల్లో ఎదురయ్యే సవాళ్లకు మానసికంగా సిద్ధమై ఉన్నాం. 'ఆపరేషన్ సింధూర్' తర్వాత జరుగుతున్న టోర్నీ కావడంతో పాక్‌తో మ్యాచ్‌ల్లో ఉండే పరిస్థితుల గురించి కోచ్ గౌతం గంభీర్ మమ్మల్ని సన్నద్ధం చేశారు. ఫైనల్లో బ్యాటింగ్‌కి రాగానే స్టేడియంలోని ఆ తీవ్రత చూసి కొంచెం ఒత్తిడికి లోనయ్యా. స్వల్ప స్కోరుకే మూడు వికెట్లు కోల్పోవడంతో ఎడాపెడా షాట్లు కొట్టకుండా బాధ్యతగా ఆడాల్సిన పరిస్థితి. ఒక ఓవర్ పూర్తయిన తర్వాత క్రీజులో ఒకసారి కళ్లు మూసుకోగానే 140 కోట్ల మంది ప్రజలు జట్టుపై పెట్టుకున్న ఆశలు, నమ్మకం మదిలో మెదిలాయి. ఒక్కసారి గట్టిగా ఊపిరి తీసుకొని ఆఖరి పరుగు సాధించే వరకు క్రీజు వదలకూడదని అనుకుని పట్టుదలగా ఆడాకోహ్లీ అడుగుజాడల్లో నడుస్తా..2011 వన్డే వరల్డ్‌కప్‌ను టీమిండియా గెలిచిన తర్వాత ఆ స్ఫూర్తితో నేను క్రికెట్ ఆడడం ప్రారంభించా. అప్పటి నుంచి నేను కోహ్లీ ఆట చూస్తూ అతడిని చాలా విషయాల్లో అనుకరించేవాణ్ని. బ్యాటింగ్‌లోనే కాకుండా మైదానంలోనూ కోహ్లీ చూపించే దూకుడు తాలుకూ ప్రభావం నాపై ఉంది. నా ఆరాధ్యుడైన కోహ్లీతో అభిమానులు నన్ను పోలుస్తుండడం గౌరవంగా భావిస్తున్నా. కానీ కోహ్లీ స్థానాన్ని భర్తీ చేయడం ఆషామాషీ కాదు. వచ్చే ఏడాది జరిగే టీ20 ప్రపంచకప్‌ను దేశాని కి అందించడమే నా లక్ష్యం. ప్రతి రోజూ ఆ ఆలోచనలు నన్ను ప్రేరేపిస్తూనే ఉంటాయి. ఆ ట్రోఫీ సాధించాకే ప్రశాంతంగా నిద్రపోగలను. అప్పటిదాకా నిద్రలో కూడా అవే ఆలోచనలు వస్తుంటాయి. ప్రస్తుతానికి కొద్దిరోజులు కుటుంబంతో గడిపి, తర్వాత ఆస్ట్రేలియా సిరీసకు సన్నద్ధమవుతా.చెప్పలేని భాషలో పాక్ స్లెడ్జింగ్.ఆటతోనే కాకుండా ప్రత్యర్థి జట్టు క్రికెటర్లు మమ్మల్ని చాలా కవ్వించారు. చెప్పలేని భాషలో స్లెడ్జింగ్‌కు దిగారు. నా ఏకాగ్రతను దెబ్బతీయడానికి తీవ్రంగా యత్నించారు. మాటలతో మానసికంగా దెబ్బకొట్టి పైచేయి సాధించాలని చూశారు. నేను మాత్రం ఏకాగ్రత కోల్పోకుండా బంతిపైనే దృష్టి పెట్టి బ్యాటింగ్ చేశా. వారి చేష్టలకు, మాటలకు నేను ఆవేశపడి ఒక్క చెత్త షాట్ ఆడినా మ్యాచ్ ఫలితమే తారుమారయ్యే అవకాశం ఉండడంతో సంయమనంతో ఆడా. ఒత్తిడి సమయాల్లో ఎలా ఆడాలో కోచ్ సలాం బయాషీ సార్ వద్ద బాల్యం నుంచి నేర్చుకున్నదాన్ని ఫైనల్లో ఆచరణలో పెట్టా. మనం మూడో వికెట్ కోల్పోయాక పాక్ ఆటగాళ్లు మైదానంలో బాగా రెచ్చిపోయారు. గెలుపు తమదే అన్నట్టు ప్రవర్తించారు. అయినా నేను నా నోటితో కాకుండా బ్యాట్‌తోనే స్పంది ంచా. కోట్లాది భారతీయుల ముఖాల్లో ఆనందం చూడాలని మాత్రమే లక్ష్యంగా పెట్టుకుని ఆడా.

# ఆర్బీఐ రెపోరేట్ జోష్




గత ఎనిమిది సెషన్లుగా వరుసగా నష్టాలనే చవిచూస్తున్న దేశీయ సూచీలకు ఆర్బీఐ రెపోరేట్ జోష్ అందించింది. ఆర్బీఐ రెపోరే ట్‌ను మరోసారి యథాతథంగా ఉంచుతున్నట్టు ప్రకటించడం మార్కెట్లకు కలిసొచ్చింది. బ్యాంకింగ్ సెక్టార్‌లో కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపిస్తున్నాయి. ఉదయం నష్టాలతో మొదలైన సూచీలు ఆ తర్వాత లాభాల బాట పట్టాయి. ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతన్నాయి. ఝతీఎవ్).మంగళవారం ముగింపు (80, 267)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 100 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత లాభాల్లోకి ఎగబాకింది. ఆర్బీఐ వడ్డీ రేట్ల ప్రకటన తర్వాత కనిష్టం నుంచి ఏకంగా 400 పాయింట్లకు పైగా లాభపడింది. ప్రస్తుతం ఉదయం 10:50 గంటల సమయంలో సెన్సెక్స్ 292 పాయింట్ల లాభంతో 80, 560 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా 76 పాయింట్ల లాభంతో 24, 687 వద్ద కొనసాగుతోందిసెన్సెక్స్‌లో హడ్కో, లూపిన్, టాటా మోటార్స్, వోడాఫోన్ ఐడియా, ఆర్ఈసీ, ట్రెంట్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి (. ఆర్బీఎల్ బ్యాంక్, డెలివరీ, ఎస్బీఐ కార్డ్, ఎల్‌టీఐ మైండ్ ట్రీ మొదలైన షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 27 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 374 పాయింట్ల లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.72గా ఉంది.





తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంముల ప్రజలకు
న్యూస్ 9 తెలుగు దినపత్రిక పాఠకులకు
ప్రకటనకర్తలకు, శ్రేయోబిలాషులకు, అధికారులకు, మిత్రులకు

# విజయదశమి శుభాకాంక్షలు

## రెండు తెలుగు రాష్ట్రాలలో
## 9 ఎడిషన్లతో
త్వరలో మీ ముందుకు



వక్రీకరణకు దూరంగా..
వాస్తవాలకు దర్పణం పడుతూ..
నిజాలను నిర్భయంగా ఎలుగెత్తిచాటుతాం..
ప్రతి అక్షరం ఆయుధంగా మలచి..
ప్రజాపక్షాన పోరాడుతాం..
అవినీతిపై కలాలను కవాతు చేయిస్తాం..
నిస్సిగ్గుగా వ్యవహరించే పాలకులను..
నిగ్గదీసి అడిగేందుకు..
ప్రజల చేతి పాశుపతాస్త్రమై మీ ముందున్నాం..
రెండు రాష్ట్రాల్లో.. 9ఎడిషన్లతో..

న్యూస్ 9 తెలుగు దినపత్రిక | న్యూస్ 9 తెలుగువార పత్రిక | NEWS 9 ENGLISH MONTHLY MAGAZINE

సరికొత్త హంగులతో..
నిత్య నూతనంగా వెలువడుతున్న
న్యూస్ 9 తెలుగు దిన పత్రిక



పడకంటి వెంకటేశ్వర్లు
చీఫ్ ఎడిటర్

News9-India.com
Epaper.News9-India.com

## ఆదరించండి..

న్యూస్ 9 తెలుగు దినపత్రిక, 6-3-4, ప్రేమ్‌నగర్, అశోక్‌మాల్ వెనుక, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్- 34
ఫోన్ : 040 - 2333 3349, 2333 3358, 8331888861 ఫ్యాక్స్ : 040 - 2333 3329.
E-Mail: news9telangana@gmail.com & news9telugudailyap@gmail.com

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861